కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 13, సెప్టెంబర్ 2025 | 16 పేజీలు





2లో

## ఖరీఫ్ సీజన్ ధాన్యం పక్కా ప్రణాళికతో కొనుగోలు సన్నద్ధం కావాలి

కలెక్టర్ కోయ శ్రీ హర్ష.. ధాన్యం కొనుగోలు సన్నద్ధతపై రివ్యూ

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త : జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025 - 26 కు సంబంధించి వరి పంట పక్కా ప్రణాళికతో కొనుగోలు చేసేందుకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత కలెక్టరేట్‌లో ధాన్యం కొనుగోలు సన్నద్ధత పై అదనపు కలెక్టర్ బి.వేణుతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. వానాకాలం ధాన్యం కొనుగోలుకు సంబంధించి రూపొందించుకున్న ప్రణాళిక, అందుబాటులో ఉన్న మోలిక వసతులు, తదితర అంశాలను అధికారులు వివరించారు.



## ప్రైవేటుకు ధీటుగా అంగన్వాడి సేవలు

2లో

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సేవలు వినియోగించుకోవాలి కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త: నిపుణులు తయారుచేసిన సిలబస్ తో, శిక్షణ పొందిన అంగన్వాడీ టీచర్లు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రైవేటుకు ధీటుగా బోధిస్తున్నారని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రామడుగు మండ లం వెలిచాల గ్రామపంచాయతీ భవనంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం సభల ద్వారా గ్రామస్థాయిలో ప్రతి మహిళకు పోషణ, ఆరోగ్యం తదితర విషయాల పట్ల అవగాహన వస్తోందన్నారు.



2లో

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించండి

ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు జెఎసి వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఎసి నాయకులు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌కు కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో వందలాది మంది కాంట్రాక్టు కార్మికులు తరలివెళ్లారు. కాంట్రాక్టు కార్మికులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, గుమ్మడి నరసయ్య ప్రజాభవన్‌కి వచ్చారు. ప్రజావాణి ఇన్‌చార్జి మాజీ మంత్రి చిన్నారెడ్డితో కలిసి కాంటాక్ట్ కార్మికుల ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కను కలిసి సమస్యలపై చర్చించారు.

## ఎమ్మార్వో రవీందర్ నాయక్ పై కేసు నమోదు

పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితురాలు..

మహిళ ఉద్యోగినినీ లైంగికంగా వేధించిన ఎమ్మార్వో రిమాండ్ తరలింపు 2లో



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:ఓ మహిళా ఉద్యోగిని లైంగికంగా వేధించిన ఎమ్మార్వో రవీందర్ నాయక్ పై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించి నట్లు టౌన్ ఎస్హెచ్ఓ వేణుగోపాల్ శుక్రవారం తెలిపారు.

## వృథా.. ప్రజాధనం

2లో

- ఒకే చోట రెండు పల్లె దవాఖాన భవనాలు...?
- ఏండ్లు గడుస్తున్నా పూర్తికాని పాత భవన నిర్మాణం..
- ప్రారంభించిన సంవత్సరానికి పూర్తయిన నూతన భవనం..
- పాత భవన నిర్మాణం దేనికోసం..? ఎందుకు నిర్మిస్తున్నారు..?
- పాత భవన నిర్మాణం మంజూరు అయిన విషయం
- అధికారులకు నాయకులకు తెలియదా..?

బీర్ పూర్ ప్రభాత వార్త : జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలంలోని కోల్వాయి గ్రామంలో చిత్రం చోటు చేసుకుంది. మారుమూల పల్లెల్లో వైద్య సేవలు అందించడానికి ప్రతి గ్రామంలో ప్రభుత్వం పల్లె దావఖానలను ఏర్పాటు చేస్తూ వాటి నిర్మాణం కోసం బిల్డింగులు మంజూరు చేస్తుంది. కానీ కోల్వాయి గ్రామంలో వింత చోటుచేసుకుంది ఒకే గ్రామానికి రెండు భవనాలు ఒకేచోట మంజూరైనయని ప్రజలు చర్చించుకుంటున్నారు. నూతనంగా నిర్మాణం ప్రారంభించిన భవనం నిర్మాణం ప్రారంభమైన సంవత్సరానికి పూర్తి చేసిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ గురువారం రోజున జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రజలకు నూతన భవనంలోనే సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.



# ప్రజాధనం వృథా..

### ఒకే చోట రెండు పల్లె దవాఖాన భవనాలు...?

### ఏండ్లు గడుస్తున్నా పూర్తికాని పాత భవన నిర్మాణం..

### ప్రారంభించిన సంవత్సరానికి పూర్తయిన నూతన భవనం..

### అధికారులు ,వైద్యులకు తెలియదంటున్న పాత భవన నిర్మాణ విషయం...

### పాత భవన నిర్మాణం దేనికోసం..? ఎందుకు నిర్మిస్తున్నారు..?

### పాత భవన నిర్మాణం మంజూరు అయిన విషయం అధికారులకు నాయకులకు తెలియదా..?

**బీర్ పూర్ ప్రభాత వార్త :** జగిత్యాల జిల్లా బీర్ పూర్ మండలం లోని కోల్వాయి గ్రామంలో చిత్రం చోటు చేసుకుంది. మారుమూల పల్లెల్లో వైద్య సేవలు అందించడానికి ప్రతి గ్రామంలో ప్రభుత్వం పల్లె దావఖాన లను ఏర్పాటు చేస్తూ వాటి నిర్మాణం కోసం బిల్డింగులు మంజూరు చేస్తుంది. కానీ కోల్వాయి గ్రామంలో వింత చోటుచేసుకుంది ఒకే గ్రామానికి రెండు భవనాలు ఒకేచోట మంజూరైనయని ప్రజలు చర్చించుకుంటున్నారు. నూతనంగా నిర్మాణం ప్రారంభించిన భవనం నిర్మాణం ప్రారంభమైన సంవత్సరానికి పూర్తి చేసిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ గురువారం రోజున జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ చేతుల మీదుగా ప్రారంభించారు. ప్రజలకు నూతన భవనంలోనే సేవలు అందుబాటులో ఉంటాయని తెలిపారు.

### నూతన భవనం ప్రక్కనే మరో భవనం ..ఒకే చోట రెండు భవనలు..

నూతనంగా ప్రారంభించిన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ ప్రక్కనే పూర్తి గాని భవనం ఉంది. ఆ భవనం కూడా దాదాపుగా 12 సంవత్సరాల ముందుగా పల్లె దవఖాన కోసమే మంజూరు అయిందని అప్పటినుండి నిర్మాణ పనులు సాగుతున్న ఇప్పటివరకు పూర్తి చేయలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. పాత భవనం ఇప్పటివరకు ఎందుకు పూర్తి కావట్లేదు అసలు ఆ భవనాన్ని దేనికోసం ఉపయోగిస్తారని అనవసరంగా పెద్ద మొత్తంలో ప్రజాధనం వృధా చేస్తున్నారని ప్రజలు చర్చించుకుంటున్నారు.

### అధికారులకు వైద్యులకు తెలియదంటున్న పాత భవన నిర్మాణ విషయం..

నూతన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పక్కనే నిర్మాణం కొనసాగుతున్న పాత భవనం గురించి మండల వైద్యాధికారులను, అధికారుల వారితో వివరణ



కోరగా ఉమ్మడి మండల వైద్యులు రాధా రెడ్డి తెలుపుతూ గతంలో తము రాకముందు బస్తీ దావకాన భవనంగా మంజూరు అయినట్టు తెలుసని, ఆ భవనం దేనికోసం కడుతున్నారు పూర్తి వివరాలు ఇంతవరకు తనకు కుడా తెలియదని నూతన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్లు గురించి పూర్తి వివరాలు తెలుసని తెలిపారు. మండల పంచాయతీ రాజ్ ఏఈ విశ్వంధర్ రావు తో వివరణ కోరగా పాత భవనం దేనికోసం కడుతున్నారో తమకు తెలియదని దాదాపు చాలా రోజుల నుండి ఆ భవన నిర్మాణం సాగుతుందని, ఆ భవనం దేనికోసం వినియోగిస్తారు పూర్తి ఇన్ఫర్మేషన్ లేదని తెలిపారు.

### పాత భవనం నిర్మాణం దేనికోసం..?

ఎప్పుడు పూర్తి చేస్తారు..? ఏ విధంగా వినియోగిస్తారు..? ఏది ఏమైనా మొత్తానికి కొల్వాయి గ్రామ ప్రజలకు నూతన ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ భవనం నిర్మాణం పూర్తి చెసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం చాలా సంతోషించదగిన విషయమని, నిర్మాణం ప్రారంభించిన సంవత్సరం లోనే అందుబాటులోకి తీసుకురావడం చాలా గొప్ప విషయమని, అలాగే ప్రక్కన నిర్మిస్తున్న పాత భవనం నిర్మాణం దేనికోసం నిర్మిస్తున్నారో..? పూర్తి నిర్మాణం చేసేది ఎప్పుడు అని..? ఎవరు పూర్తి చేస్తారు అని.? ఆ భవనం సబ్ సెంటర్ కోసం నిర్మిస్తున్నారా మరే దానికైనా నిర్మిస్తున్నారా అసలు ఆ బిల్డింగ్ ఏ విధంగా వినియోగించుకోవడానికి నిర్మిస్తున్నారని ఇన్ని ఏళ్లు గడిచిన అసలు ఆ భవనం ఎందుకు పూర్తి కలేదని అనవసరంగా ప్రజాధనం వృధా అవుతుందని ప్రజలు చర్చించుకుంటు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. నూతన భవనం వాడుకలోకి రావడంతో,పూర్తికాని పాత భవనన్ని ఏం చేస్తారని (అసలు ఆ భవనం దేనికోసం నిర్మిస్తున్నారు ఎప్పుడు పూర్తవుతుందో అని ఏండ్ల గా సాగుతున్న పాత భవన నిర్మాణం పై ప్రజలలో నెలకొన్న సందేహాలను నివృత్తి చేయాల్సిన బాధ్యత జిల్లాస్థాయి ,మండల అధికారులు, నాయకుల పైన ఉంది.వీలైనంత తొందరగా పాత భావనన్ని పూర్తిచేపించి ప్రజలకు ఏదో ఒక విధంగా ఉపయోగపడేలాగా చేయాలని కోల్వాయి గ్రామ ప్రజలు కోరుతున్నారు.


## ఎమ్మార్వో రవీందర్ నాయక్ పై

# కేసు నమోదు

### పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసిన బాధితురాలు

### మహిళ ఉద్యోగినినీ లైంగికంగా వేధించిన ఎమ్మార్వో రిమాండ్ తరలింపు

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:** ఓ మహిళా ఉద్యోగిని లైంగికంగా వేధించిన ఎమ్మార్వో రవీందర్ నాయక్ పై కేసు నమోదు చేసి రిమాండ్ తరలించి నట్లు టౌన్ ఎస్హెచ్ఓ వేణుగోపాల్ శుక్రవారం తెలిపారు.టౌన్ ఎస్హెచ్ఓ వేణుగోపాల్ తెలిపిన వివరాల ప్రకారం పెగడపల్లి మండల తాసిల్దారుగా పనిచేస్తున్న రవీంద్ర నాయక్ ను జగిత్యాలలో ఇందిరమ్మ ఇల్లు విచారణ అధికారిగా నియమించారు. కాగా జగిత్యాలలో పనిచేస్తున్న ఓ మహిళా ఉద్యోగి ఇద్దరు కలిసి ఇందిరమ్మ ఇళ్ల విచారణకై వెళ్లి వస్తుండగా తన కారులో ఆ మహిళా ఉద్యోగినినీ రవీందర్ నాయక్ లైంగికంగా వేధించాడు. అంతేకాకుండా వాట్సాప్ లో అసభ్యకరంగా పోస్టులు పెట్టి వేధించినట్లు పేర్కొన్నారు దీంతో మహిళ ఉద్యోగినీ తాసిల్దార్ రవీందర్ నాయక్ పై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసుకొని తాసిల్దార్ రవీందర్ నాయక్ నుఅరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు పేర్కొన్నారు




# ప్రైవేటుకు ధీటుగా అంగన్వాడి సేవలు

### ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల సేవలు వినియోగించుకోవాలి కలెక్టర్ పమేలా సత్పతి

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:** నిపుణులు తయారుచేసిన సిలబస్ తో, శిక్షణ పొందిన అంగన్వాడీ టీచర్లు అంగన్వాడీ కేంద్రాల్లో ప్రైవేటుకు ధీటుగా బోధిస్తున్నారని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. రామడుగు మండ లం వెలిచాల గ్రామపంచాయతీ భవనంలో మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన కలెక్టర్ మాట్లాడుతూ శుక్రవారం సభల ద్వారా గ్రామస్థాయిలో ప్రతి మహిళకు పోషణ, ఆరోగ్యం తదితర విషయాల పట్ల అవగాహన వస్తోందన్నారు. మహిళ తనతో పాటు తన పిల్లల పోషణ ఎలా ఉందో తెలుసుకోగలు గుతోందని అన్నారు. సృజనాత్మకతతో అంగన్వాడీ టీచర్లు విభిన్నమైన ఆట వస్తువులను తయారు చేసి చిన్నారులకు మంచి అలవాట్లు, క్రమశిక్షణ నేర్పుతారని అన్నారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలల్లో చేపడుతున్న విభిన్న కార్యక్రమాలతో ప్రైవేట్ పాఠశాలల నుంచి సైతం ప్రభుత్వ పాఠశాలలకు అడ్మిషన్లు వచ్చాయని, సుమారు 8 వేల అడ్మిషన్లు పెంచామని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో బీపీ షుగర్ వంటి అన్ని వ్యాధులకు పరీక్షలతో పాటు గోలీలు ఉచితంగా ఇస్తారని తెలిపారు. నెల నెల మందులు వాడేవారు ఆరోగ్య సిబ్బందికి తెలియజేస్తే ఇంటి వద్దకే మాత్రలు అందజేస్తారని అన్నారు. గ్రామంలోని ప్రతి మహిళ ఆరోగ్య మహిళ ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా అంగన్వాడిలో బోధనకు వినియోగించే ఆట వస్తువులు, ప్రీస్కూల్ కిట్లతో నిర్వహించిన ప్రీస్కూల్ మేళా ఆకట్టుకుంది. చిన్నారులకు అన్నప్రాసన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారి సరస్వతి, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి సాజిత, తహసిల్దార్ రాజేశ్వరి, ఎంపీడీవో రాజేశ్వరి, సిడిపిఓ నర్సింగారాణి, మహిళా ప్రాంగణం జిల్లా మేనేజర్ సుధారాణి, ప్రత్యేక అధికారి అనిల్ ప్రకాష్ పాల్గొన్నారు.



## ఖరీఫ్ సీజన్ ధాన్యం పక్కా ప్రణాళికతో

# కొనుగోలు సన్నద్ధం కావాలి

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష .. ధాన్యం కొనుగోలు సన్నద్ధతపై రివ్యూ

**పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త :** జిల్లాలో ఖరీఫ్ మార్కెటింగ్ సీజన్ 2025 – 26 కు సంబంధించి వరి పంట పక్కా ప్రణాళికతో కొనుగోలు చేసేందుకు అధికారులు సన్నద్ధం కావాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సమీకృత జిల్లా కలెక్టరేట్ లో ధాన్యం కొనుగోలు సన్నద్ధత పై అదనపు కలెక్టర్ బి.వేణుతో కలిసి సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. వానాకాలం ధాన్యం కొనుగోలుకు సంబంధించి రూపొందించుకున్న ప్రణాళిక, అందుబాటులో ఉన్న మోలిక వసతులు, తదితర అంశాలను అధికారులు వివరించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఏ మాసం ఎంత ధాన్యం దిగుబడి కొనుగోలు కేంద్రాలకు వస్తుందో మండలాల వారిగా ముందస్తుగానే ప్రణాళిక తయారు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుత సీజన్ లో గ్రేడ్ ఏ రకం ధాన్యానికి 2389, సాధారణ రకం ధాన్యానికి 2369 మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ అన్నారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో తేమ యంత్రాలు, ప్యాడి క్లీనర్లు, వేయింగ్ యంత్రాలు , టార్పాలిన్ మొదలగు వసతులు ఉండేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం దిగుబడి ఆధారంగా అవసరమైన మేర గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండాలని అన్నారు. జిల్లా వ్యాప్తంగా ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో వేయింగ్ యంత్రాలను పరీక్షించాలని కలెక్టర్ తెలిపారు. కొనుగోలు కేంద్రాలకు దాన్యం వచ్చే షెడ్యూల్ ప్రకారం కొనుగోలు కేంద్రాలలో అవసరమైన మోలిక వసతులు ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ధాన్యం కొనుగోలు దగ్గరే ధాన్యం నాణ్యతను కట్టుదిట్టంగా పరిశీలించాలని, రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు ఉండడానికి వీలులేదని కలెక్టర్ తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం సన్న రకాల ధాన్యాలను ధాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి వ్యవసాయ విస్తరణ అధికారితో సమన్వయం చేసుకుంటూ గుర్తించాలని, వీటిని కోనుగోలు చేసిన తర్వాత ప్రత్యేకంగా కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో త్రాగు నీరు, విద్యుత్ సరఫరా, 2లెట్లు మొదలగు సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కొనుగోలు కేంద్రాల నుంచి ధాన్యాన్ని ఎప్పటికప్పుడు రైస్ మిల్లులకు తరలించేందుకు వీలుగా అవసరమైన మేర వాహనాలు సన్నద్ధం చేయాలని కలెక్టర్ తెలిపారు. ప్రతిరోజు ధాన్యం కొనుగోలు కు సంబంధించిన నివేదిక సమర్పించాలని, దాన్యం కొనుగోలు కేంద్రాల ఇంచార్జి అవసరమైన శిక్షణ అందజేయాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని, నాణ్యమైన ధాన్యాన్ని రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకుని రావాలని, ఈ అంశం రైతులలో విస్తృతంగా వెళ్ళాలని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పౌరస రఫరాల అధికారి శ్రీనాథ్, జిల్లా పౌరసరఫరాల సంస్థ మేనేజర్ శ్రీకాంత్ , జిల్లా సహకార అధికారి శ్రీ మాల, జిల్లా మార్కెటింగ్ అధికారి ప్రవీణ్, అడిషనల్ డిఆర్డిఓ రవీందర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించండి

### ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు జెఎసి వినతి

గోదావరిఖని, ప్రభాతవార్త. సింగరేణి కాంట్రాక్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఎసి నాయకులు విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్‌లోని ప్రజా భవన్‌కు కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఎసి ఆధ్వర్యంలో వందలాది మంది కాంట్రాక్టు కార్మికులు తరలివెళ్లారు. కాంట్రాక్టు కార్మికులకు మద్దతుగా మాజీ ఎమ్మెల్యేలు జూలకంటి రంగారెడ్డి, గుమ్మడి నరసయ్య ప్రజాభవన్‌కి వచ్చారు. ప్రజావాణి ఇన్‌చార్జి మాజీ మంత్రి చిన్నారెడ్డితో కలిసి కాంటాక్ట్ కార్మికుల ప్రతినిధులు ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్కను కలిసి సమస్యలపై చర్చించారు. సింగరేణి కాంట్రాక్ట్ కార్మికుల వేతనాలు పెంచాలని, లాభాలవాట 20 వేలు చెల్లించాలని, పెండిరగ్ సమస్యలు పరిష్కరించాలని ఉప ముఖ్యమంత్రికి జెఎసి నాయకులు విజ్ఞప్తి చేశారు. వీటిపై ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క సానుకూలంగా స్పందించారని తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాంతో కలిసి జెఎసి నాయకులు సింగరేణి సిఅండ్ఎండి ఎన్.బలరాం నాయక్, కార్మిక శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామిని కలిసి కాంట్రాక్టు కార్మికుల సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్టు కార్మిక సంఘాల జెఎసి నాయకులు బి.మధు, యాకూబ్ షా వలీ, కరుణాకర్, యాకయ్య, బాబు, మల్లెల రామనాథం, రామ్ సింగ్, భూక్యా రమేష్, వేల్పుల కుమారస్వామి, అరవింద్, మహేందర్, ఓదెలు, రాజశేఖర్, అరవింద్, స్వామి, క్రాంతి, శరత్, రఘు, సాజిద్, అనిల్, విజయ్, మధుసూదన్ రెడ్డి, సమ్మన్న, తిరుపతమ్మ, లక్ష్మి, సారయ్య, సక్రం, రాజేష్, క్రాంతి, రాజేందర్, రవి, రమేష్, నాగేశ్వరరావు, శ్రీను తదితరులున్నారు.



# క్రిప్టో కరెన్సీ కేసులో మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్ అరెస్ట్

కరీంనగర్ క్రైమ్ , ప్రభాతవార్త:

క్రిప్టో కరెన్సీలో పెట్టుబడి పెడితే మూడింతలు లాభాలు వస్తాయని నమ్మబలికి ప్రజలను మోసం చేసిన ప్రధాన నిందితులలో ఒకరైన మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్‌ను కరీంనగర్ రూరల్ పోలీసులు శుక్రవారం అరెస్టు చేశారు. ఈ కేసు వివరాల్లోకి వెళితే, తీగలగుట్టపల్లికి చెందిన నున్సావత్ భాస్కర్ అనే వ్యక్తి సెప్టెంబర్ 11న కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో పేర్కొన్న వివరాల మేరకు కోతిరాంపూర్ కు చెందిన మాజీ కార్పొరేటర్ కట్ల సతీష్ తనకు పరిచయస్తుడని, అతను ఖిమెటా ఫండ్ క్రిప్టోఖి అనే స్కీమ్‌లో పెట్టుబడి పెట్టమని తనను ఆశ చూపించాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ స్కీమ్‌లో 50 లక్షలు పెట్టుబడి పెడితే మూడింతలు లాభాలు వస్తాయని సతీష్ నమ్మబలికాడు. సతీష్ మాటలు నమ్మి, భాస్కర్ గత సంవత్సరం జూన్ నెలలో 15 లక్షలను సతీష్‌కు ఇచ్చారు. అంతేకాకుండా, మరింత మందిని ఈ పథకంలో చేరిస్తే ఎక్కువ లాభాలు వస్తాయని చెప్పడంతో, భాస్కర్ తన పరిచయస్తులైన మరో 17 మందిని కూడా ఈ స్కీమ్‌లో చేర్చారు. ఆ 17 మంది ద్వారా గత సంవత్సరం జూన్ నెలలో సతీష్ మొత్తం 1.20 కోట్లు వసూలు చేశాడు. ఈ మొత్తానికి మూడు నెలల్లో మూడింతలు లాభాలు ఇస్తానని వారికి హామీ ఇచ్చాడు. అయితే, ఇప్పటివరకు ఒక్క రూపాయి కూడా తిరిగి ఇవ్వలేదని



బాధితులు తమ ఫిర్యాదులో పేర్కొన్నారు. సతీష్ ను అడిగినప్పుడు డబ్బులు ఇవ్వకుండా బెదిరించాడని బాధితులు ఆరోపించారు. బాధితుల ఫిర్యాదు పై కేసు నమోదు చేసిన కరీంనగర్ రూరల్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి, సీసీఎస్ సీఐ ప్రకాష్ గౌడ్, రూరల్ ఎస్ఐలు నరేష్, తిరుపతి సిబ్బందితో కలిసి నిందితుడిని అరెస్ట్ చేశారు. సతీష్ వద్ద నుంచి ఒక ఐపాడ్, రెండు మొబైల్ ఫోన్లు, కొన్ని బ్యాంక్ అకౌంట్ వివరాలను స్వాధీనం చేసుకున్నారు. సతీష్‌ను కోర్టులో హాజరు పరిచి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. ఈ కేసులో మరో ఇద్దరు నిందితులు పరారీలో ఉన్నారని, వారిని కూడా త్వరలోనే పట్టుకుంటామని ఇన్‌స్పెక్టర్ నిరంజన్ రెడ్డి తెలిపారు.

# ప్రభుత్వం వైద్య రంగ అభివృద్ధి కృషి

**-వైద్యులు చికిత్సల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలి**
**-ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాతవార్త:

ప్రభుత్వం వైద్య రంగ అభివృద్ధికి ఎంతో కృషి చేస్తుందని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు. జగిత్యాల మాతా శిశు ఆసుపత్రిలో హెల్త్ కేర్ వర్కర్లకు హెపటైటిస్ బి వాక్సినేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమం లో పాల్గొని వాక్సినేషన్ ను శుక్రవారం ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ హెపటైటిస్ బి వాక్సిన్ అవగాహన లేక వేసుకోక పోవడం తో అనేకమంది చనిపోతున్నారు. ప్రజా ప్రతినిధులు, వైద్యులు వాక్సిన్ పట్ల అవగాహన కల్పించాలి..5 ఏండ్ల కు ఒక సారి బుస్టర్ డోస్ కూడా తీసుకోవాలి.. ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పై అత్యధిక నిధులు కేటాయిస్తూ, ప్రత్యేక శ్రద్ధ పెట్టింది. రాష్ట్రంలో విద్య వైద్యానికి అధిక ప్రాధాన్యం. రాష్ట్రంలో అత్యదిక పల్లె దవాఖానాలు జగిత్యాల




కు మంజూరు చేయటం జరిగింది. వైద్యులు సేవా భావం తో ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి ప్రమోద్, జిల్లా ఉపవైద్యాధికారి శ్రీనివాస్, సుమన్ రావు, సూపరిండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి, డిప్యూటీ సూపరిండెంట్ డాక్టర్ సుమన్‌ఆర్ఎంఒ డా. గీతిక, హాస్పిటల్ అడ్వైజరీ కమిటీ సభ్యులు టివి సూర్యం, డాక్టర్ మహేష్, డాక్టర్ శ్రీపతి, డాక్టర్ శ్రీకాంత్, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి అక్రమ రవాణా చేస్తున్న నిందితుడి అరెస్ట్



ఓదెల, ప్రభాతవార్త:

రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలోని పోత్కపల్లి పోలీస్ స్టేషన్ శివారులో గల లక్ష్మీ ప్రసన్న ఫంక్షన్ హాల్ ముందు ఎస్సై దీకొండ రమేష్ వెహికల్స్ చెకింగ్ చేస్తుండగా ఒక కార్లో ఒక వ్యక్తి అనుమానాస్పదంగా కనబడగా మమ్మల్ని చూసి ఆ కార్లో ఉన్న వ్యక్తి పారిపోవడానికి ప్రయత్నించగా అతని అదుపులోకి తీసుకొని విచారించగా వారు గంజాయి అమ్మటానికి వచ్చినట్లు తెలిపారు గంజాయి అక్రమ రవాణా చేస్తున్న కంసాని అరుణ్ (20), దొమ్మర కులం, హుస్నాబాద్, సిద్దిపేట జిల్లాను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అతని వద్ద నుంచి 4.098 కిలోల ఎండు గంజాయి (విలువ రూ.2.04 లక్షలు), ఒక ఎర్టిగా కారు (టిఎస్ 36 క్యూ3071), మొబైల్ ఫోన్ స్వాధీనం చేసుకున్నారు. ఈ కేసులో పరారీలో ఉన్న నిందితులు – బొల్లెద్దు మహేందర్ (24) ఇల్లందు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చీమల ఆకాష్ (19), ఇల్లందు అని ఏసీపీ పెద్దపల్లి జి. కృష్ణ విలేకరుల సమావేశంలో వెల్లడించారు. నిందితుడు గంజాయి వ్యసనంతో పాటు సులభంగా డబ్బు సంపాదించాలనే ఉద్దేశంతో గంజాయి వ్యాపారం చేస్తున్నట్టు విచారణలో ఒప్పుకున్నాడు. పోలీసుల చెక్‌పోస్టులో వాహనం ఆపి పట్టుకున్న ఈ ఆపరేషన్‌ను డీసీపీ పెద్దపల్లి పి. కరుణాకర్ ఆధ్వర్యంలో, ఏసీపీ జి. కృష్ణ పర్యవేక్షణలో, సీఐ సుల్తానాబాద్ జి. సుబ్బారెడ్డి, ఎస్ఐ దీకొండ రమేష్ సిబ్బందితో నిర్వహించారు. గంజాయి పండించినా, తరలించినా, అమ్మినా, సేవించినా కఠిన చర్యలు తప్పవు అని ఏసీపీ జి. కృష్ణ హెచ్చరించారు.

# మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ

**- టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ శ్రీకాంత్**
**- పాన్ షాపులు, కిరాణ షాపుల్లో నార్కోటిక్ జాగిలాలతో ఆకస్మిక తనిఖీలు**

వేములవాడ, ప్రభాతవార్త.



మత్తు పదార్థాల నిర్మూలనే లక్ష్యంగా జిల్లా పోలీసు శాఖ పని చేస్తోందని టాస్క్‌ఫోర్స్ ఎస్ఐ శ్రీకాంత్ అన్నారు. వేములవాడలోని పాన్ షాపులు, కిరాణ షాపుల్లో పోలీసులు నార్కోటిక్ జాగిలాలతో ఆకస్మిక శుక్రవారం తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ జిల్లాలో విన్నూత కార్యక్రమాల ద్వారా ప్రజలకు మత్తు పదార్థాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన కల్పించడం జరుగుతుందని అన్నారు. గంజాయి, మరేతర మత్తు పర్థాలు కలిగి ఉన్న, ఇతరులకు విక్రయించినట్లు తెలిసిన చట్ట ప్రకారం కేసులు నమోదు చేసి, కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. పోలీస్ స్టేషన్ పరిధిలో ఎవరైనా వ్యక్తుల వద్ద, పాన్ షాపుల్లో, కిరాణ షాపుల్లోనైనా ప్రభుత్వం నిషేధించిన గంజాయి, మత్తు పదార్థాలు కలిగి ఉన్న లేక విక్రయిస్తున్నట్లు సమాచారం ఉంటే ప్రజలు వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.




# డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన 130 మందికి జరిమానా

**-వేములవాడ టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ హెచ్చరిక**



వేములవాడ టౌన్ ప్రభాతవార్త:

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గత 14 రోజులుగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టగా 130 మంది మందు బాబులు పట్టుబడ్డారు. వారిని శుక్రవారం కోర్టులో ప్రవేశపెట్టగా, మేజిస్ట్రేట్ ప్రవీణ్ కఠినంగా జరిమానాలు విధించారు. 70 మంది ద్విచక్ర వాహన దారులకు ఒక్కొక్కరికి ..2,000 జరిమానా30 మందికి ..5,000 జరిమానా30 మంది టూ వీలర్, ఫోర్ వీలర్ డ్రైవర్లకు ..10,000 జరిమానామొత్తం 130 మందికి భారీగా జరిమానాలు విధించబడ్డాయి. ఈ సందర్భంగా టౌన్ ఇన్స్పెక్టర్ వీరప్రసాద్ మాట్లాడుతూ.. మద్యం సేవించి వాహనం నడిపితే జైలు శిక్ష, జరిమానా తప్పదని హెచ్చరించారు. వాహనదారులపై చట్టపరమైన చర్యలు తప్పవని, భవిష్యత్తులో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా ప్రభావితం అవుతాయని తెలిపారు. ప్రతి రోజు పట్టణ పరిధిలో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు కొనసాగుతాయని అన్నారు. అదే సమయంలో పట్టుబడిన వారికి ట్రాఫిక్ ఎస్ఐ రాజు ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ ఇచ్చి, ఇకపై మద్యం సేవించి వాహనాలు నడపబోమని వారితో ప్రతిజ్ఞ చేయించారు.

# దుర్గమ్మ ఆలయంలో గుడి గంట చోరి



ప్రభాతవార్త కోనరావుపేట:

కోనరావుపేట మండలం పల్లి మక్త గ్రామంలో గురువారం రాత్రి గుర్తు తెలియని దుండగులు దుర్గ మాత ఆలయంలో ధర్మ గంటను దొంగిలించారు. ఈ విషయమై గ్రామస్తులు కోనరావుపేట పోలీ సులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

# అనారోగ్య కారణంతో యువకుడు ఆత్మహత్య

ప్రభాతవార్త,వెల్గటూర్:



12వెల్గటూర్ మండలం ముత్తునూర్ గ్రామానికి చెందిన సంగ శరత్ కుమార్(23) అనే వ్యక్తి డిగ్రీ మధ్యలో మానేసి గత సంవత్సరం క్రితం హార్వెస్టార్ కొనుగోలు చేసి నడుపుకుంటు జీవించేవాడు..అతడు గత సంవత్సరం నుండి ఛాతి నొప్పితో బాధపడుతూ ఉన్నాడు, పలుమార్లు హాస్పిటల్ వెళ్లి మందులు కూడ వాడుతున్నా ఆరోగ్యం కుదుట పడలేదు. దీంతో జీవితం పై విరక్తి చెంది శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు ఇంట్లో ఎవరూ లేని సమయంలో రేకుల పైపు కి చీరతో ఉరి వేసుకొని ఆత్మ హత్యకు పాల్పడి మృతి చెందాడు. మృతుడీ తల్లి సంగరాజేశ్వరి పిర్యాదు మేరకు కేస్ నమోదు చేసుకొని పంచనామా నిర్వహించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఉమాసాగ ర్ తెలిపారు.

# హరీష్ రావు కలిసిన మాజీ మంత్రి రాజేశం గౌడ్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మాజీ మంత్రివర్యులు తెలంగాణ తొలి ఆర్థిక సంఘం చైర్మన్ జి. రాజేశం గౌడ్ మాజీ మంత్రివర్యులు సిద్ధిపేట శాసనసభ్యులు హరీష్ రావు ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సమావేశంలో రాజేశం గౌడ్ , తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఆరోగ్య పరిస్థితిపై హరీష్ రావు ని అడిగి తెలుసుకున్నారు. అలాగే, తొలి ముఖ్యమంత్రి ని ఒకసారి కలసి వారి ఆరోగ్యం గురించి విచారించేందుకు అపాయింట్మెంట్ అందించేలా సహకరించమని విజ్ఞప్తి చేశారు.

# కోరుట్ల వార్త

## అభివృద్ధి పనులకు భూమి పూజ

**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** కోరుట్ల పట్టణంలోని 17వ వార్డు గంగంపేట (కాగజ్ పుర) ఉర్దూ మీడియం పాఠశాలకు అదనపు తరగతి గదుల నిర్మాణం బాత్రూం టాయిలెట్స్ ఇతర అభివృద్ధి పనుల కోసం స్పెషల్ డెవలప్మెంట్ నిధుల నుండి రూ.49 లక్షల మంజూరు చేయించారు. ఇట్టి అభివృద్ధి పనులను కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ విద్యా, వైద్యం, క్రీడల పట్ల కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తోందని, అందులో భాగంగానే విద్యార్థులకు సౌకర్యంగా ఉండేందుకు అదనపు తరగతి గదుల నిర్మాణానికి భూమి పూజ చేపట్టడం జరిగింద న్నారు. కోరుట్ల నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందిం దంటే అది కేవలం స్వర్గీయ రత్నాకర్ రావు కృషి ఫలితమేనని అన్నారు. గడిచిన పది సంవత్సరాలు బిఆర్ఎస్ పాలనలో కోరుట్ల నియోజకవర్గానికి చేసిన అభివృద్ధి శూన్యమన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో కోరుట్ల పట్టణానికి కేవలం 70 ఇండ్లు మాత్రమే మంజూరు చేయడం జరిగిందని, అది కూడా కేవలం బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకే కట్టబెట్టారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వ ఏర్పడిన తర్వాత కోరుట్ల పట్టణానికి 502 ఇండ్లను మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మంజూరు అయిన లబ్ధిదారులు ఇంటి నిర్మాణాలు ఎవరు త్వరగా చేపడితే వారికి పదివేల రూపాయలు బహుమతిగా అందజేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అంటేనే



గరీబోళ్ల పార్టీ అని, గడచిన 20 నెలల వ్యవధిలో కోరుట్ల నియోజకవర్గానికి ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఇప్పటివరకు నాలుగు కోట్ల రూపాయలు అనారోగ్య సమస్యల వల్ల బాధపడుతూ ఆసుపత్రిలో చికిత్స పొంది వైద్యానికి అయిన వైద్య ఖర్చులను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందజేయడం జరిగిందన్నారు. విద్యార్థులకు ఏ సమస్య ఉన్నా తన దృష్టికి తీసుకువస్తే సమస్య పరిష్కారానికి తప్పకుండా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అన్నం లావణ్య అనిల్, 17 వ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఏఆర్ అక్బర్, సోగ్రాబి, కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు, కార్యకర్తలు, ఉర్దూ మీడియం పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు, మహిళలు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## దత్తాత్రేయ ఆలయ నిర్మాణానికి కృషి జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల, ప్రభాతవార్త :**




కోరుట్ల పట్టణంలోని శ్రీ సాయిరామ దేవాలయంలో దత్తాత్రేయ స్వామి ఆలయ నిర్మాణానికి తన వంతు కృషి చేస్తానని కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ జువ్వాడి నర్సింగరావు అన్నారు. పట్టణంలోని సాయిరాం ఆలయంలో దత్తాత్రేయ స్వామి ఆలయ నిర్మాణ నమూనాను పరిశీలించి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాయిబాబా ఆలయంలో దత్తాత్రేయ స్వామి ఆలయ నిర్మాణం చేపట్టాలని ఆలయ కమిటీ సభ్యులు సంకల్పించుకొని ముందుకు రావడం అభినంద నీయమన్నారు. ఆలయ నిర్మాణానికి నిధులు సమకూర్చి ఆలయ నిర్మాణాన్ని చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం నుంచి ఆలయ నిర్మాణానికి నిధుల మంజూరు కి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, సీనియర్ నాయకులు అన్నం అనిల్, ఆలయ ఈవో కాంతారెడ్డి, ఆలయ చైర్మన్ బాలే నరసయ్య, అర్చకులు రమేష్ శర్మ, వినయ్ శర్మ, ఆలయ డైరెక్టర్లు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మేడిపల్లి పోలీస్ స్టేషన్ ను ఆకస్మిక తనిఖీ

### చేసిన జిల్లా ఎస్పీవిజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలి

### సైబర్ నేరాల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలి



**మేడిపల్లి, ప్రభాతవార్త :** మేడిపల్లి పోలీస్ స్టేషన్ ను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి సారించాలని, సైబర్ నేరాల నివారణ పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. ముందుగా పోలీస్ స్టేషన్ ను సందర్శించి స్టేషన్ లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసు డైరీలను, రిజిష్టర్ లను పరిశీలించి, రికార్డులన్నీ సక్రమంగా నిర్వహిస్తున్నారా లేదా అని చెక్ చేసి పోలీస్ స్టేషన్లో సిబ్బంది యొక్క పనితీరును అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్ లో ఉన్న పెండింగ్ కేసులు అన్ని పూర్తి చెయ్యాలి అని సూచించారు. జాతీయ మెగా లోక్ అదాలత్ ఉన్న దృష్ట్యా సాధ్యం అయ్యేంత వరకు ఎక్కువ కేసులు పరిష్కారమయ్యే దిశగా చర్యలు చేపట్టాలని సూచించారు. బాధితులతో మర్యాదగా ప్రవర్తించాలి అని నిష్పక్షపాతంగా విచారణ చేసి న్యాయం జరిగే విధంగా చూడాలన్నారు. పోలీస్ స్టేషన్ పరిసర ప్రాంతాల్లో 5ఎస్ విధానాన్ని పాటిస్తూ పరిశుభ్రంగా ఉండేటట్లు అదేవిధంగా ఫైల్స్, క్రమపద్ధతిలో నిర్దేశిత ప్రదేశాల్లో ఉండేటట్లు చూసుకోవాలని సూచించారు. విజిబుల్ పోలీసింగ్ పై ప్రత్యేక దృష్టి చూపుతూ, స్టేషన్ పరిధిలోని గ్రామాలను తరుచూ సందర్శించాలన్నారు. పాత నేరస్థుల పై నిఘా ఉంచాలని, ప్రజలతో సత్సంబంధాలను మెరుగుపరచుకుంటూ ప్రజలకు, యువతకు ప్రత్యేకంగా సైబర్ నేరాల నివారణ, వారు ప్రస్తుతం వినియోగిస్తున్న నూతన పద్ధతులపై వివరించి వారిలో చైతన్యాన్ని తీసుకురావాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరిగే ప్రాంతాలను ఆక్సిడెంట్ జోన్ లుగా, బ్లాక్ స్పాట్స్ గా గుర్తించి, రోడ్డు ప్రమాదాల నివారణకై చర్యలు చేపట్టాలన్నారు. డయల్ 100 కాల్ రాగానే వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని సమస్య పరిష్కరించాలని, బ్లూకోల్ట్స్, పెట్రోల్ కార్ నిరంతరం 24/7 గస్తీ నిర్వహించాలని సూచించారు. ఎస్పీ వెంట మేడిపల్లి ఎస్.ఐ శ్రీధర్ రెడ్డి, సిబ్బంది ఉన్నారు.

## శ్రీ దుర్గాదేవి శరన్నవరాత్రోత్సవాల ఆహ్వాన కరపత్రిక ఆవిష్కరణ



**కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :** భారతీయ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించబడుచున్న దుర్గ నవరాత్రుల కరపత్రిక ఆవిష్కరణ ఆలయ సంఘ ఆవరణలో శుక్రవారం ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో విగ్రహ దాత సాగ మోహన్, ఉపాధ్యక్షుడు సంకు అంబరీష్, ప్రధాన కార్యదర్శి ఎంబెరి సత్యనారాయణ, సహాయ కార్యదర్శి ఎంబేరి ఆనంద్, సహాయ కోశాధికారి నడిమట్ల రాజేశం,మామిడాల మహదేవ్, సిరిపురం ప్రదీప్, ఆలయ పూజారి శ్యామ్ సుందర్ శర్మ, సలహాదారులు ఎంబేరి రవికుమార్, ఏడేల్లి ఈశ్వర్, సంకు మనోహర్,ఏంబేరి ఆకాష్, ఎంబేరి సుశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం - పేదల కల సాకారం

### కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :** కోరుట్ల మండలంలోని సర్పరాజ్పూర్ గ్రామంలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి ఇందిరమ్మ ఇల్లు పథకంలో భాగంగా కోరుట్ల మండలానికి సంబంధించి సర్పరాజ్ పూర్ గ్రామాన్ని పైలెట్ ప్రాజెక్టు గా ఎంపిక చేశారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణాన్ని లబ్ధిదారులు భూమి విజయ, పెంట లక్ష్మి,పెద్ది గంగు లు పూర్తిచేసుకుని శుక్రవారం రోజున గృహప్రవేశం చేశారు.. ఈ గృహప్రవేశంలో కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు నూతన గృహ ప్రవేశాన్ని రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం పేదలకు అండగా నిలుస్తూ అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని, ఆ పథకాలలో ముఖ్యమైనదని, ఇందిరమ్మ ఇల్లు పేదలకు సొంత ఇంటి కల నిజం చేసేందుకు ప్రభుత్వం ఇళ్లకు 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం అందజేస్తుందన్నారు. కొత్తగా మంజూరైన ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం ఇంత ఘనంగా నిర్వహించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు.. ఇల్లు లేని వారికి ఇది ఒక గొప్ప పండుగ వాతావరణంలా మారిందనీ గ్రామాల్లో, పట్టణాల్లో పేదలకు అందజేస్తున్న ఈ ఇళ్ల వారిలో నూతన ఉత్సాహం కలిగిస్తుందని, ఇల్లు లేని నిరుపేద కుటుంబాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని తెలిపారు. ఇల్లు కలిగిన ప్రతి పేదవాడి ముఖంలో కనబడుతున్న ఆ ఆనందం ఇదే ఇందిరమ్మ ఇల్లు పథకం విజయానికి నిదర్శనమన్నారు. నూతన గృహ ప్రవేశం అనంతరం లబ్ధిదారులకు కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు నూతన వస్త్రాలను



అందజేశారు.ఈ సందర్భంగా లబ్ధిదారులు తమ ఆనందాన్ని వ్యక్తం చేస్తూ, ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసినటువంటి తెలంగాణ ప్రభుత్వానికి , కోరుట్ల నియోజకవర్గ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు, జువ్వాడి కృష్ణారావు కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మండల అధ్యక్షుడు కొంతం రాజం, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, కోరుట్ల నియోజవర్గ యూత్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి,బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు గడ్డం వెంకటేష్ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పుల్లూరు వెంకటేష్ గౌడ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు ముక్కెర లింబాద్రి, కోరుట్ల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఇంద్రాల హరీష్, మాజీ జడ్పీటీసీ తోట గంగాధర్,గ్రామ శాఖ అధ్యక్షులు తోట నర్సయ్య,గంగారెడ్డి, గంగ మల్లయ్య,వివిధ హోదాల ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముగిసిన క్రీడా పోటీలు

**కోరుట్ల, ప్రభాతవార్త :** మండల స్థాయి అండర్ 14, అండర్ స్థాయి 17 బాల బాలికల ఖో ఖో కబడ్డీ, వాలీబాల్ పోటీలు శుక్రవారంతో ముగియగా గెలుపొందిన వారికి బహుమతులు ప్రధానం చేశారు. పట్టణంలోని జూనియర్ కాలేజ్ గ్రౌండ్ లో కోరుట్ల మండల స్థాయి అండర్ 14, అండర్ 17 బాల బాలికల ఖోఖో, వాలీబాల్, కబడ్డీ పోటీల ముగింపు జరిగింది. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గంగుల నరేశం మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల్లో పోరాట స్ఫూర్తిని,మానసిక వికాసాన్ని పెంచుతామన్నారు. విజేతలైన విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ప్రధానో పాధ్యాయులు నల్ల భూమయ్య, ఎస్.జి.ఎఫ్ కార్యదర్శి అశోక్, ట్రాస్మా కోరుట్ల అధ్యక్షులు యం.ఎ భారి, పి.ఈ.టి లు విజయ్, మహిపాల్, గీత, శ్రీకాంత్, శ్రీలత, శ్రీనివాస్ లు పాల్గొన్నారు.

# ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పాఠశాలల మౌలిక వసతులకు కృషి



ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంపై ప్రత్యేక దృష్టి పెట్టి దాన్ని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారుజగిత్యాల పట్టణ 12వ వార్డు లో ప్రభుత్వ ఉన్నత పాఠశాల లో 20 లక్షల నిధులతో అదనపు తరగతి గదుల నిర్మాణానికి శంకుస్థాపన చేసి,11వ వార్డులో నూతనంగా ఏర్పాటు చేసిన లైబ్రరీ నీ ప్రారంభించిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ ఎమ్మెల్యే మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రాన్ని ఎఫ్ ఆర్ ఎం బి నిధులు 30వేల కోట్ల నిధులు మంజూరు చేయాలని కోరారు..రాష్ట్రంలో విద్య అభివృద్ధికి నిరంతర కృషి చేస్తున్నారు..గత ప్రభుత్వంలో మంజూరైన మెడికల్ కళాశాలలో లేడీస్ హాస్టల్ పనులు జరుగుతున్నాయి.గొల్లపెల్లి సోషల్ వెల్ ఫేర్ డిగ్రీ కళాశాల ను పునః ప్రారంభం చేయటం జరిగింది.బీద మధ్యతరగతి పిల్లలకు చాలా ఉపయోగం.టి ఆర్ నగర్ వద్ద ఏ టి సికేంద్రం కూడా పూర్తి అయింది..వృత్తి విద్య విద్యార్థులకు చాలా ఉపయోగం.లైబ్రరీకి పుస్తకాలు,పేపర్ ఇతర సామాగ్రికి ఇవ్వడానికి దాతలు ముందుకు రావాలి...రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా జగిత్యాల పట్టణానికి అత్యధిక నిధులు మంజూరు చేయటం జరిగింది అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ స్పందన్న, ఆనంద్, అనిల్,ధనుంజయ్,మాజీ మున్సిపల్ ఛైర్మన్ గిరి నాగభూషణం, మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,సీనియర్ నాయకులు బాలే శంకర్,మాజీ కౌన్సిలర్లు,నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

నాణ్యత ప్రమాణాలతో అభివృద్ధి పనులు పూర్తి చేయాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలో రోడ్డు మరమ్మత్తుల పనులను పరిశీలించారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి జగిత్యాల పట్టణంలోని 25 , 26 వార్డులలో రోడ్డు పరిశీలించారురోడ్డు మధ్యలో ఉన్న 2 గుడిసెలు అడ్డుగా ఉన్నాయిఆ భూమి వారికి 2 డబల్ బెడ్ రూమ్ ఇండ్లు మంజూరు ఇస్తే ఆ యజమానులు ఆ భూమి రోడ్ కి ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నారు అని అధికారులకు తెలిపారుఆ ప్రాంతంలో రోడ్ వేసినట్టు అయితే ఆప్రాంత ప్రజలు మరియు పరిసర ప్రాంతాలకు నిజామాబాద్ వెళ్లే దారికి అనుకూలంగా ఉంటుంది అని అధికారులకు సూచించారువెంటనే వారికి డబల్ బెడ్ రూమ్ మంజూరు చేయించి రోడ్ పనులను ప్రారంభించాలని ఈ విషయం కలెక్టర్ తో మాట్లాడుతాను అని అధికారులకు సూచించారురోడ్ పనులతో పాటు కరెంట్ పోల్స్ మరియు డ్రైనేజి పనులు ప్రధానాంగా టి యు ఎఫ్ ఐ డి సి నిధులతో పనులను



చేయించాలని అధికారులకు సూచించారురోడ్ 60 ఫీట్లకు ఉంది 30 ఫిట్లు రోడ్ వేస్తున్నారు కానీ 60 ఫీట్ల లోపాలకు ఎంక్రోచ్ అయి నిర్మాణం చేస్తున్నారు మీరు ఒక్కసారి పరిశీలించి 60 ఫీట్లకు మార్క్ అవుట్ ఇవ్వాలని అధికారులకు సూచించారుఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ , కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు వివిధ హోదాల్లో ఉన్న నాయకులు స్థానిక ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు...

## బండపల్లిలో సాయుధ రైతాంగ పోరాట వారోత్సవాలు

చందుర్తి,సెప్టెంబర్ 12: ప్రభాతవార్త:


సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట



వారోత్సవాలు నిర్వహించారు. శుక్రవారం మండలంలోని బండపల్లి గ్రామంలో ప్రముఖ స్వతంత్ర సమరయోధుడు కామ్రేడ్ గడ్డం తిరుపతిరెడ్డి స్మారక స్తూపం వద్ద నివాళులర్పించారు. అనంతరం సాయుధ రైతాంగ పోరాటంలో వారి సేవలను గుర్తు చేశారు. ఈ సందర్భంగా సిపిఐ నియోజకవర్గ ఇన్చార్జ్ కదారి రాములు మాట్లాడుతూ సిపిఐ రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నిజాం నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన అమరవీరుల త్యాగాలను గుర్తుకు తెచ్చుకుంటూ, భావితరాలకు వారి స్ఫూర్తిని తెలిపేందుకు వారోత్సవాలు నిర్వహించామన్నారు. 1947 ఆగస్టు 15 దేశానికి స్వాతంత్రం వచ్చిన తెలంగాణకు మాత్రం నిజాం నవాబు వల్ల రాలేదని 3000 గ్రామాలు విముక్తం చేసి 4500 మంది ప్రాణాలు అర్పించారని అన్నారు. వారి పోరాట స్ఫూర్తిగా నేటి తెలంగాణ రాష్ట్రం అన్నారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఆపరేషన్ కగార్ పేరుతో ఆదివాసులపై దమనకాండ చేస్తుందని పేర్కొన్నారు.కేంద్ర ప్రభుత్వం రైతులకు యూరియా సరఫరా చేయడంలో పూర్తిగా విఫలమైందని, కరీంనగర్ ఎంపీ. కేంద్ర హోం సహాయ శాఖ మంత్రి బండి సంజయ్ తెలంగాణకు నిధులు తేలేదని ఎద్దేవా చేశారు. ప్రజా పోరాటాల్లో సిపిఐ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మహిళా సమాఖ్య జిల్లా నాయకురాలు అనసూర్య, కూరేపు క్రాంతి, పెంట రాజేశం, నారాయణ,రమేష్, శంకర్, శ్రీరాములు, నర్సయ్య,ఎడవెల్లి శీను తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేటర్ తప్పిదం.. రైతుకు శాపం

ప్రభాతవార్త కొనరావుపేట:



...lorsement: Stamp Duty,Transfer Duty, Registration Fee and Us...
...ected as below in respect of the instruments.

| ...cription of ...Duty | Stamp Paper | Challan u/S 41 of Is Act | E-challan | Cash | T-App | Stamp duty u/S 16 of Is Act |
|---|---|---|---|---|---|---|
| ...mp ...y | 0.00 | 0 | 13008 | 0 | 0 | 0.00 |
| ...nsfer ...y | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| ... Fee | 0 | 0 | 4731 | 0 | 0 | 0 |
| ...r ...arges | 0 | 0 | 0 | 0 | 0 | 0 |
| ...B ...arges | 0 | 0 | 300 | 0 | 0 | 0 |
| ...tation ...arges | 0 | 0 | 1312 | 0 | 0 | 0 |
| ...itha ...hi | 0 | 0 | 50 | 0 | 0 | 0 |
| ...al | 0.00 | 0 | 19401 | 0 | 0 | 0.00 |

...l Deficit amount for document is Rs. 0/-.

...Stamp Duty including T.D Under Section 41 of I.S...





కొనరావుపేట తహసీల్దార్ కార్యాలయంలో రిజిస్ట్రేషన్ ఆపరేటర్ చేసిన ఒక నిరక్ష ్యం కారణంగా మండలంలోని ఓ మహిళా రైతు ప్రభుత్వ పథకాల నుండి అనర్హురాలు అవుతుందికొనరావుపేట మండలం కొండాపూర్ గ్రామా నికి చెందిన గడ్డం భారతి జూన్ నెలలో తన భూమి పట్టా కోసం తహసీల్దార్ కార్యాలయాన్ని సందర్శించారు. అప్పట్లో డాక్యుమెంట్లు తానే తయారు చేస్తానని రిజిస్ట్రేషన్ ఆపరేటర్ చెప్పి రిజిస్ట్రేషన్ పూర్తి చేశాడు. అయితే ఆ ప్రక్రియలో తీవ్రమైన తప్పిదం చోటుచేసుకుంది.రిజిస్ట్రేషన్ సమయంలో రైతు భారతి భర్త పేరు స్థానంలో కూడా"గడ్డం భారతి" అనే పేరే నమోదు కావడంతో కొత్తగా జారీ చేసిన పాస్‌బుక్‌లో భర్త పేరు స్థానంలో భార్య పేరు రావడం జరిగింది. దీంతో దంపతులిద్దరికీ ఒకే పేరు నమోదై పాస్‌బుక్ తప్పుగా వచ్చింది.ఈ లోపాన్ని గుర్తించిన భారతి వెంటనే ఆపరేటర్ వద్దకు వెళ్లి సరిచేయాలని కోరారు. ఆపరేటర్ తక్షణమే సరిచేస్తానని హామీ ఇచ్చినప్పటికీ, మూడు నెలలు గడిచినా ఇప్పటికీసరిచేయకపోవడంతో రైతు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ పొరపాటు కారణంగా గడ్డం భారతి పేరు రైతు బీమా, పీఎం కిసాన్ యోజన, రైతుబంధు వంటి కీలకమైన ప్రభుత్వ పథకాల అర్హుల జాబితాలో చేరకపోయిందని వ్యవసాయ శాఖ అధికారులు తెలిపారు. దీంతో ఇప్పటివరకు లభించాల్సిన ఆర్థిక సహాయం, బీమా ప్రయోజనాలు అన్నీ రైతుకు అందకుండా పోయాయి.నా తప్పు ఏమీ లేకపోయినా, ఆపరేటర్ చేసిన పొరపాటు వల్ల నేను ప్రభుత్వ పథకాల నుండివంచితురాలయ్యాను. వెంటనే నా పాస్‌బుక్‌ను సరిచేసి నన్ను పథకాల అర్హురాలిగా గుర్తించాలని అధికారులను వేడుకుంటున్నాను" అని బాధితురాలు ఆవేదన వ్యక్తం చేశారు.

ఉపాధ్యాయుడి కుటుంబానికి

## పిఆర్‌టియు టి ఎస్ సంఘం చేయూత

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



పిఆర్‌టియు టి ఎస్ సంఘ రాష్ట్ర కార్యదర్శి, జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెప్యాల లో పనిచేయుచున్న శ్రీ చింతపండు రాము స్కూల్ అసిస్టెంట్ మ్యాథ్స్ గత నెల 23న దురదృష్టవశాత్తు అనారోగ్యంతో మరణించగా, పి ఆర్ టి యు టి ఎస్ సంఘ సంక్షేమ నిధి నుండి, వారి కుటుంబానికి ఈరోజు కరీంనగర్ లోని వారి స్వగృహంలో ఒక లక్ష రూపాయల చెక్కును అందజేసిన పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయినపల్లి ఆనందరావు, యాల్ల అమర్నాథ్ రెడ్డి. ఈ కార్యక్రమంలో కొడిమ్యాల మండల శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు శ్రీనివాస్ అంజయ్య ప్రభుదాస్ పాల్గొన్నారు.

## పాఠశాలల జిల్లా స్థాయి క్రీడా పోటీలకు ఎంపికైన అంతర్గాం పాఠశాల విద్యార్థులు





జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాలలో జరిగే జిల్లాస్థాయి పాఠశాలల క్రీడలకు అంతర్గాం పాఠశాలకు చెందిన విద్యార్థులు బాలికల విభాగంలో కుంచపు వైశాలి సిరికొండ స్పందన బోదాసు ఇందు అల్లెపు శరణ్య కుంచపు దీపిక ఆదరవేణి రవళి సువంకి పాల్ బోదాసు రాధిక బోదాసు అవంతి బాలుర విభాగంలో మహంకాళి నిశాంత్, మ్యాకల అబి, బోదాసు సాత్విక్,పటం రాంచరణ్ ,అల్లెపు స్వామిలు ఎంపిక అయినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీ సింగు సత్తయ్య తెలిపారు. భవిష్యత్తులో వీరందరూ జిల్లాస్థాయిలో నుండి రాష్ట్ర స్థాయి రాష్ట్రస్థాయి నుండి జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు వీరి ఎంపిక పట్ల పాఠశాల సీనియర్ ఉపాధ్యాయుడు డీటీ భూపతిరావు హర్షం వ్యక్తం చేశారు పాఠశాల ఉపాధ్యాయులు బాలె సరోజ, ఎర్రోజు అనిత, మాడ రజినీకర్ రెడ్డి భోగ రాజేందర్,ఫక్రుద్దీన్,శీలం శరత్ ,లలితలు విద్యార్థులను అభినందించారు వీరి ఎంపిక పట్ల ప్రత్యేక శ్రద్ధ కృషి చేసినటువంటి పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు కొండ పలుకుల కోటేశ్వర్‌రావుకు అభినందనలు తెలియజేశారు ఈ క్రీడా పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ చూపించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఉపాధ్యాయ బృందం ఆకాంక్షి ంచారు.

## పాఠశాలలో మౌలిక వసతులకు కృషి

- మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

రాష్ట్రంలో ప్రతి పాఠశాలలో అదనపు గదులతో పాటు మౌలిక వసతులు ఏర్పాటుకు ప్రభుత్వం కృషి చేస్తుందని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారుజగిత్యాల జిల్లా కేంద్రంలోని గాంధీనగర్ లో శుక్రవారం ప్రభుత్వ హై స్కూల్ అధికారులతో సందర్శించారు. మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి గాంధీ నగర్ ప్రభుత్వ హై స్కూల్ మొదట 20 లక్షలు తదుపరి 20 లక్షలు మొత్తం 40 లక్షలు రూపాయలు నిధులు మంజూరు ఇచ్చానని తెలిపారుమరో రెండు రూములకు కూడా కూడా నిధులు మంజూరు చేయిస్తానని అన్నారుమరుగుదొడ్లకు మరో 5 లక్షల రూపాయలు నిధులు మంజూరు అయ్యేవిధంగా కృషి చేస్తానని తెలిపారుజీవన్ రెడ్డి మాట్లాడుతూ ఆర్థిక స్తోమత ఉన్నవారు ప్రైవేట్ స్కూల్స్ కి వెళ్తున్నారుప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేయాలంటే ఆంగ్ల మాధ్యమంలోకి మార్చాలి అందుకోసమే అప్పుడు వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి ఉండగా సక్సెస్ స్కూల్స్ విధానాన్ని ప్రవేశపెట్టి ప్రభుత్వ పాఠశాలలో ఆంగ్ల మాధ్యమ బోధనను ప్రారంభించడం జరిగిందన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్స్ దుర్గయ్య , సరిత రమేష్ రావు , నక్క జీవన్ , కార్మిక శాఖ విభాగం జిల్లా అధ్యక్షులు బొల్లి శేఖర్ , కాంగ్రెస్ నాయకులు గిరిధర్ , అనిల్ , మధు , మల్లేష్ తదితర నాయకులు పాల్గొన్నారు

# బిజెపి,బిఆర్ఎస్ రెండు తోడు దొంగలే

**-షుగర్ ఫ్యాక్టరీలు తెరవడానికి ప్రణాళిక సిద్ధం చేసింది కాంగ్రెస్ పార్టీ**

**-రాష్ట్ర కిసాన్ సెల్ జాయిన్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి**

మెట్‌పల్లి అర్బన్,ప్రభాతవార్త :



బిజెపి,బిఆర్ఎస్ రెండు తోడుదొంగలే పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో పీసీసీ డెలిగెట్ కల్వకుంట్ల సుజిత్ రావు ఆదేశాలతో మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్ అధ్యక్షతన రాష్ట్ర కిసాన్ సెల్ జాయింట్ కోఆర్డినేటర్ సత్యం రెడ్డి తన కాంగ్రెస్ శ్రేణులతో కలిసి శుక్రవారం విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... గురువారం జరిగిన బీజేపీ విలేకరుల సమావేశంలో యాదగిరి బాబు మాట్లాడిన మాటలన్నీ వట్టి మాటలేనని,మొదటిసారి ఎంపీగా గెలిస్తే షుగర్ ఫ్యాక్టరీ కట్టిస్తా అని అన్నా ధర్మపురి అరవింద్ ఎక్కడ అని ప్రశ్నించారు.తిరిగి మరో మారు ఎన్నికల స్టంట్ గా షుగర్ ఫ్యాక్టరీ తెరపైకి తెచ్చి రైతులను మోసం చేసి ఎంపీగా గెలిచిన అరవింద్ షుగర్ ఫ్యాక్టరీ పట్టించుకోలేదని అన్నారు. అప్పటి పాదయాత్రలో భాగంగా రేవంత్ రెడ్డి షుగర్ ఫ్యాక్టరీ వద్ద బస చేసి ఇచ్చిన మాట నిలబెట్టుకోవడానికి ప్రభుత్వం ఏర్పడగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి షుగర్ ఫ్యాక్టరీలు తెరవడానికి ప్రణాళిక సిద్ధం చేసి దానికి ఒక కమిటీని నియమించి ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీ తెరిపించడానికి పది సంవత్సరాలుగా ఉన్న బకాయిలలో 175 కోట్ల బకాయిలు చెల్లించిన ఏకైక ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని ఉద్ఘాటించారు. అసలు షుగర్ ఫ్యాక్టరీ గురించి ఎటువంటి అవగాహన లేకుండా మాట్లాడిన యాదగిరి బాబును రైతులు, ప్రజల ముందు నవ్వుల పాలు కావద్దని వాకిటి సత్యం రెడ్డి హితవు పలికారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం షుగర్ ఫ్యాక్టరీని తెరిపించే విషయంలో మాట ఇచ్చి ప్రజలను మోసం చేసిందని బిఆర్ఎస్ ప్రభుత్వం మోసం చేసిన విషయం రైతులు మర్చిపోలేదని,రైతులపై బిఆర్ఎస్ ప్రభుత్వం మోపిన కేసులను సైతం రైతులు మర్చిపోలేదన్నారు. అంతేకాకుండా నన్ను భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ నియోజకవర్గ ఎంపీగా నన్ను గెలిపిస్తే నేను షుగర్ ఫ్యాక్టరీని తెరిపిస్తానని ప్రభుత్వాన్ని ఒప్పించి తెరిపించకపోతే నా సొంత డబ్బులతో షుగర్ ఫ్యాక్టరీని నేనే కట్టిస్తానని ఎంపి అరవింద్ చేసిన వాగ్దానం చేసిన మాట నిజం కాదా అని ఎద్దేవా చేశారు.బిఆర్ఎస్ పార్టీ,బిజెపి పార్టీ రెండు పార్టీలు ప్రజల్ని మోసం చేస్తేనే గుణపాఠంగా రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వాన్ని అధికారంలోకి తీసుకొచ్చారని,ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం మాటమీద నిలబడ్డదని దానిని ఓరువలేని తనంతో కాంగ్రెస్ ప్రభుత్వం పై బురదల్లే కార్యక్రమాల్ని మానుకోవాలని హితువు పలుకారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎప్పుడూ ప్రజల పక్షాన,ప్రజల కొరకు పని చేస్తుందని త్వరలోనే షుగర్ ఫ్యాక్టరీని తెరిపించుకొని రైతుల కళ్ళల్లో ఆనందం చూసే దిశగా ప్రభుత్వం అడుగులేస్తుందని మీరెన్ని అబద్ధపు మోసపూరిత మాటలు చెప్పిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని రైతులెప్పుడూ కాంగ్రెస్ పార్టీ వైపే ఉన్నారని అన్నారు.ఈ సమావేశంలో మెట్ పల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు ఖుతుబోదీన్ పాషా,రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందే మారుతి, మల్లాపూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొమ్ముల చిన్నారెడ్డి,కాంగ్రెస్ నాయకులు కల్లెడ గంగాధర్,సింగరపు అశోక్,శంకర్,గణేష్,కోరే రాజ్ కుమార్, శ్రీలోక్,రంజిత్, అన్వర్ సమీర్ తదితరులు పాల్గొన్నారు.

# మెట్‌పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంగా బోర్డు ఏర్పాటు చేయండి

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త :

మెట్పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంగా బోర్డు ఏర్పాటు చేయండి అంటూ మెట్పల్లి నియోజకవర్గ సాధన కమిటీ సభ్యులు రెవిన్యూ డివిజన్ అధికారికి శుక్రవారం వినతిపత్రం అందజేశారు. మెట్పల్లి నియోజకవర్గ సాధన కమిటీ సభ్యులు తెలంగాణ రాష్ట్ర ఏర్పడిన తర్వాత తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు పరిపాలన సౌలభ్యం కోసం జిల్లాలు రెవెన్యూ డివిజన్ మండల ఏర్పాటు చేశారు. ఈ సందర్భంలో మెట్పల్లి గత చరిత్ర ఆధారంగా చుసుకుని సాధన కమిటీ సభ్యులు చేసిన ఉద్యమాలను పరిగణములోకి తీసుకొని ప్రభుత్వం 2017 సంవత్సరంలో మెట్పల్లిని రెవెన్యూ డివిజన్ గా ఏర్పాటు చేయడం జరిగింది మరింత పరిపాలన అందించడానికి ఆగస్టు 2019 సబ్ కలెక్టర్ కార్యాలయం గా అభివృద్ధి చేశారు కానీ ప్రస్తుతం మెట్పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయం బోర్డును తొలగించి రెవెన్యూ డివిజన్ కార్యాలయంగా బోర్డును ఏర్పాటు చేశారు ఇట్టి విషయమై మెట్పల్లి సబ్ కలెక్టర్ కార్యాలయంగా బోర్డును పునర్ధించి మెట్పల్లిలో ఐఏఎస్ అధికారులను నియమించాలని ప్రభుత్వాన్ని సాధన కమిటీ సభ్యులు కోరారు



మెట్పల్లి డివిజన్ ప్రజల మనో భావాలను కాపాడాలని కోరుతూ శుక్రవారం మెట్పల్లి రెవిన్యూ డివిజన్ ఏవో అధికారి విజయ లలితా వినతి పత్రం అందించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మెట్పల్లి నియోజకవర్గ సాధన కమిటీ అధ్యక్షులు తోకల సత్యనారాయణ, గౌరవ అధ్యక్షులు గట్టయ్య, గోరుమంతుల సురేందర్, ఫోట్ట ప్రేమ్, దేశరాజ్ దేవలింగం, పుల్ల రాజా గౌడ్, గుంజేటి రాజరత్నాకర్, నీరటి రాజేందర్, అచ్చ లింగం, గంప శ్రీనివాస్, గుర్రాల విక్రమ్, సజ్జన పవన్ కుమార్, అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి మల్లాపూర్ ఇన్చార్జి కళావతికి సన్మానం

మల్లాపూర్ ప్రభాత వార్త:

మల్లాపూర్ మండల కేంద్రం జగిత్యాల్ జిల్లా కార్యదర్శి సంబరి కళావతి మల్లాపూర్ మండల ఇంచార్జిగా బాధ్యతలు తీసుకున్న సందర్భంగా శాలువాతో చిరు సన్మానం చేసి అలాగే మల్లాపూర్ మండల బిజెపి అధ్యక్షుడు గోపిడి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం రోజున ఆధ్వర్యంలో మండల కేంద్రంలో మల్లాపూర్ శ్రీ కనక దుర్గ అమ్మవారినీ దర్శించుకొని, రచ్చబండ కార్యక్రమంలో పాల్గొన్నారు అలాగే మండల కేంద్రంలోమహిళా సంఘలతో పలు చర్చలు జరిపినారు. అలాగే యువత తో కలిసి రానున్న స్థానిక ఎలక్షన్లో చురుగా పాల్గొని గెలుపే లక్ష్యంగా పనిచేయాలి అని కోరడం జరిగింది. అలాగే భారతీయ జనత పార్టీ సీనియర్ కార్యకర్తలు కలవడం జరిగింది .ఇట్టి కార్యక్రమంలో జగిత్యాల్ జిల్లా ఉప అధ్యక్షురాలు ఎర్ర లక్ష్మి, మండలం ప్రధాన కార్యదర్శి కాంతయ్య చారి, అలాగే బూత్ అధ్యక్షులు ఎర్ర రాజు, మొరపు జలపతి, కుంట రాజేందర్, మొరపు జలపతి మామిడాల గంగాధర్, వెంకటేష్,పనాల శ్రీనివాస్,గంగరాజాం,తదితరులు పాల్గొన్నారు.



## ముగిసిన మండల స్థాయి క్రీడలు

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

మండలంలోని వెల్లుల్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో విద్యా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడలు శుక్రవారం ఘనంగా ముగిశాయి.ఈసందర్భంగా మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన అండర్ 14,17 బాల బాలికలకు అథ్లెటిక్స్ పోటీలతో పాటు,కబడ్డీ,ఖోఖో,వాలీబాల్ పోటీలను నిర్వహించారు.ఇట్టి పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు మండల విద్యాధికారి మేకల చంద్రశేఖర్ మెడల్స్,కప్స్ బహుకరించారు.మండల స్థాయిలో గెలిచిన విద్యార్థిని విద్యార్థులు జిల్లా కేంద్రంలో,జిల్లా స్థాయి పోటీల్లో పాల్గొంటారని వారు తెలిపారు.ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గడ్డం శ్రీనివాస్ రెడ్డి,వ్యాయామ ఉపాధ్యాయులు కొమురయ్య, జ్ఞానేశ్వర్, హరీష్,ఆల్రౌండర్ గంగాధర్,లింబగిరి స్వామి,మాధవిలత,శివ,సంపత్, తదితరులు పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త

## రుపేదలకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం

**-కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి నర్సింగరావు**



మెట్‌పల్లి,ప్రభాతవార్త:

రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు అండగా ఉంటూ,సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ కోరుట్ల నియోజకవర్గ ఇంచార్జి జువ్వాడి నర్సింగరావు అన్నారు.పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం ముగ్గురు లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ రూ.1,60,000/ల చెక్కులు పంపిణీ చేశారు.ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ పేదల పార్టీ అని,పేదలకు లబ్ధి చేకూర్చే అభివృద్ధి పనులు చేస్తుందన్నారు.అలాగే అత్యవసర వైద్య సేవల కోసం ప్రైవేటు హాస్పిటల్లో చికిత్స పొందిన వారికి కాంగ్రెస్ ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా డబ్బులు ఇవ్వడం జరుగుతుందని,ప్రభుత్వం పేదలకు ఎంతో సహకరిస్తుందని అన్నారు.ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు తిప్పిరెడ్డి అంజిరెడ్డి మాజీ జెడ్పిటిసి ఆకుల లింగారెడ్డి,పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు జెట్టి లక్ష్మణ్,మాజీ ఎంపీపీ నేరెళ్ల దేవేందర్,యామ రాజయ్య, బత్తుల భరత్,నాయిని సురేష్,తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలి

**-మున్సిపల్ కమిషనర్ మోహన్**



మెట్ పల్లి,ప్రభాతవార్త:

మున్సిపల్ పరిధిలో ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని మున్సిపల్ కమిషనర్ మోహన్ అన్నారు. పట్టణంలోని 20వ వార్డులో ఫ్రైడే డ్రై డే సందర్భంగా మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రతి ఇంటికి వెళ్లి వార్డులలో వాడని కుండీలలో నీరు నిల్వ ఉన్న వాటిని గమనించి,అట్టి కుండీలను బోర్ల పెట్టించడం జరిగిందన్నారు.ఈసందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ.. వార్డు లలో ఇంటి ఆవరణలో,ఇంటి బయట నీరు నిల్వ ఉన్న కుండీల నుండి నీరు తొలగించాలని,అందులో నుండి లార్వా తయారై దోమలు వ్యాప్తి చెందుతా యన్నారు.అలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని,రోడ్లపై చెత్త వేయరాదని,వర్షాలు కురుస్తున్న దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉందన్నారు.ఈకార్యక్రమంలో ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ విష్ణు, ముజీబ్, పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్‌ను కలిసిన మున్సిపల్ సిబ్బంది

మెట్ పల్లి,ప్రభాతవార్త:



జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) గా పదవీ బాధ్యతలు స్వీకరిం చిన రాజా గౌడ్ ను మెటుపల్లి మున్సిపల్ కమిషనర్ మోహన్ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందచేశారు.ఈకార్యక్రమంలో టిపివో రాజేంద్ర ప్రసాద్,ఆర్ వో మీర్జా అజ్మతుల్లా బెగ్, గారు,ఆర్ ఐ అక్షయ్,టిపిఎస్ అశోక్,తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను వేదిస్తే కఠిన చర్యలు తప్పవు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మహిళలను వేదిస్తే చట్ట రీత్యా కఠిన చర్యలు తప్పవని షీ టీమ్ సిబ్బంది పేర్కొన్నారు. మండలములోని వల్లంపట్ల, పెద్దలింగాపూర్,కంది కట్కూరు,అనంతారం పాఠశాలల్లో శుక్రవారం విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు.మహిళలు,యువతులు,బాలికలు ఆకతాయిల వల్ల,ఏ విధమైన వేధింపుల వలన ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లయితే నిర్భయంగా షీటీమ్స్ ని సంప్రదించవచ్చన్నారు.జిల్లాలో విద్యార్థినులు,మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడకుండా ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై ఖచ్చితంగా చర్యలు తీసుకుంటామన్నారు.కళాశాల,పాఠశాలల విద్యార్థినులు ర్యాగింగ్,ఈవ్ టీజింగ్ లకు గురైనా,మహిళలు పని చేసే ప్రదేశాల వద్ద వేధింపులకు గురైనా,బాలికలపై లైంగిక వేధింపులకు పాల్పడినా వెంటనే నిర్భయంగా షీ టీమ్ పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. మహిళలు



సామాజిక మాధ్యమాలైన ఫేస్బుక్,వాట్సాప్,ఇన్స్టాగ్రామ్ వినియోగంలో జాగ్రత్తలు వహించాలని,వాటిలో ఫొటోలు,వీడియోలు పోస్టుచేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించి అన్ని రకాల జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఎలాంటి ఇబ్బందులున్న 8712656425 ఫోన్ నంబరుకు లేదా డయల్ 100కు ఫోన్ చేసి సమాచారం అందించాలని,వారి వివరాలను గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమములో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు,షీ టీమ్ సిబ్బంది ప్రమీల,వీరయ్య,శ్రీనివాస్, శ్రీలత, ప్రియాంక, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఉపాధ్యాయునికి సన్మానం

ఇల్లంతకుంటప్రభాతవార్త



మండలములోని కంది కట్కూరు ప్రాథమిక పాఠశాలలో పని చేస్తున్న ప్రధానోపాధ్యాయులు బద్దం రవీందర్ రెడ్డికి శుక్రవారం ఘన సన్మానం లభించింది. ఉపాధ్యాయ దినోత్సవం సందర్భంగా జిల్లా ఉత్తమ ఉపాధ్యాయులు గా ఎంపికైన రవీందర్ రెడ్డికి తల్లిదండ్రులు, కాలనీవాసులు పౌర సన్మానం చేసినారు.మండల విద్యాధికారి శ్రీనివాస్ గౌడ్ హాజరై మాట్లాడుతూ విద్యార్థుల సర్వతోముఖాభివృద్ధితో పాటు పాఠశాలను ఉన్నతంగా తీర్చిదిద్దడంలో ప్రధానోపాధ్యాయుల వారి కృషిని కొనియాడారు.ఈ సమావేశంలోమల్లికార్జున్, అశోక్,విజయ్,మల్లేష్, స్వామి,చంద్రశేఖర్,వర్శరాములు,శంకర్,తిరుపతి,గంగరావ్, హరిత,లాస్య,అర్చన, అంగన్వాడి టీచర్ లక్ష్మీ ,ఉపాధ్యాయులు రాజు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

జూలపల్లి,ప్రభాతవార్త:

నేటి ఉదయం 10:00 గం"ల నుండి 12:00గం"ల వరకు జూలపల్లి,కాచాపూర్,తేలుకుంట విద్యుత్ ఉప కేంద్రములో విద్యుత్ సరఫరా నిలిపి వేయబడును.విద్యుత్ ఉపకేంద్రంల మారమ్మత్తుల దృష్టా విద్యుత్ ఉప కేంద్రము పరిదిలో విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ శాఖ ఏఈ పి.హరీష్ తెలిపారు.

## జిఎం కార్యాలయం ముందు ధర్నా

గోదావరిఖని, ప్రభాతవార్త.



సింగరేణి ఆర్జీ 1 జిఎం కార్యాలయం ముందు బిఎంఎస్ అనుబంధ సింగరేణి కోల్‌మైన్స్ కార్మిక సంఘ్ ఆధ్వర్యంలో శుక్రవారం ధర్నా చేపట్టారు. ఎబికెఎంఎస్ పిలుపు మేరకు దేశ వ్యాప్తంగా అన్ని జిఎం కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా ధర్నా నిర్వహించారు. సింగరేణి కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని, డిమాండ్లను నెరవేర్చాలన్నారు. బిఎంఎస్ నాయకులు సాయవేన సతీష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ ధర్నాలో నాయకులు యతిపతి సారంగపాణి, మేడా రామ్మూర్తి, గంగిసెట్టి నరసింహులు, సంగని సాంబయ్య, జంగం తిరుపతి, రాజశేఖర్, పల్లె శ్రీనివాస్, థాట్ల లక్ష్మయ్య , పెంచల వెంకటస్వామి, తుమ్మ గట్టయ్య, పోతవేని భాస్కర్, పుప్పల నాగేంద్రప్రసాద్, చెన్నా సతీష్, పోరండ్ల వెంకటేష్, నవీన్, వంశీ, నరసింహులు, వీరేశం, నరెడ్ల వెంకటేష్, భాస్కర్ నాయక్, దినేష్ నాయక్, రవి నాయక్, తిరుపతి నాయక్, రమేష్, గాంధీ నాయక్, ఎల్లయ్య, రాజ్ కుమార్, సాయి మనీష్, చీక్ట మల్లేష్, రాజేష్, శ్రావణ్ కుమార్, రాకేష్ తదితరులున్నారు.

## యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు చర్యలు



పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

యువతకు ఉపాధి అవకాశాలు పెంపొందించేందుకు ప్రణాళికాబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష పరిశ్రమ శాఖ పనితీరుపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి టీజీ ఐపాస్ కింద నూతన పరిశ్రమల ఏర్పాటుకు చేసుకున్న ప్రతి దరఖాస్తును పరిశీలించి నిర్దిష్ట గడువులోగా అనుమతులు జారీ చేయాలని, ప్రతి శాఖ వద్ద ఫైల్ మూమెంట్ ఎక్కడ ఆగడానికి వీలు లేదని, అనుమతుల జారీ అధికారులు నిబంధనలు పాటిస్తూ 2టైం బౌండ్ విధానంలో పని చేయాలని అన్నారు. లీడ్ బ్యాంక్ మేనేజర్, పరిశ్రమ శాఖ అధికారులు, టాస్క్ అధికారులు సమన్వయంతో పని చేస్తూ పరిశ్రమలకు అవసరమైన 2నైపుణ్యాలను తెలుసుకొని మన విద్యార్థులకు ఆ 2నైపుణ్యం ఉండేలా శిక్షణ కార్యక్రమాల అమలుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. టామ్ కామ్ ద్వారా విదేశాలలో ఉన్న ఉద్యోగ అవకాశాలను మన యువత వినియోగించుకునేలా చర్యలు తీసుకోవాలని, ఈ అంశాన్ని జిల్లా ఉపాధి అధికారి ప్రత్యేకంగా పరిరక్షి ంచాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల అధికారి కీర్తి కాంత్, లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, రోడ్డు రవాణా అధికారి రంగా రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## పకడ్బందీగా స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ అమలు

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త.

స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ అరుణ శ్రీ తో కలిసి స్వస్త్ నారీ, సశక్తి అభియాన్ కార్యక్రమంపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా లిజిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ,లి వైద్య ,కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ ఆదేశాల మేరకు సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 2 వరకు స్వస్త్ నారీ, సశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం మన జిల్లాలో కట్టుదిట్టంగా అమలు చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. మహిళల ఆరోగ్యం పై అవగాహన కల్పించేందుకు ప్రతి రోజూ ప్రత్యేక క్యాంపులు ఏర్పాటు చేయాలని, విద్యాశాఖ అధికారి, సంక్షేమ శాఖ అధికారి, ఇంటర్మీడియట్ అధికారుల సహకారంతో ఎస్సి ఎస్టి, బీసీ, మైనారిటీ గురుకుల లోని బాలికలందరికీ స్పెషల్ క్యాంప్ ఏర్పాటు చేసి వైద్యుల ద్వారా అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. హైపర్ టెన్షన్,డయాబెటిస్, బ్రెస్ట్ క్యాన్సర్, సర్వికల్ క్యాన్సర్, ఓరల్ క్యాన్సర్, అనేమియా, టీబీ వంటి వ్యాధి నిర్ధారణ పరీక్షలు జరుగుతాయని అన్నారు. గైనకాలజిస్ట్, ఐ స్పెషలిస్ట్ ,ఇయర్స్ స్పెషలిస్ట్, డేర్మటాలజిస్ట్, డెంటల్ సర్జన్ వంటి ప్రత్యేక వైద్యుల సేవలను వినియోగించుకోవాలని అన్నారు. జిల్లాలోని ప్రతి గర్భిణీ మహిళ 100 శాతం ఏ.ఎన్.సి చెకప్ చేయించుకునేలా చూడాలని, పిల్లలకు అవసరమైన ఇమ్యునైజేషన్ డోసులు సకాలంలో అందించాలని అన్నారు. మహిళలకు వ్యక్తిగత పరిశుభ్రత, పౌష్టికాహారం పై అవగాహన కల్పించాలని అన్నారు. డాక్టర్ వాణిశ్రీ, జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి, జిల్లా సంక్షేమ అధికారి వేణు గోపాల్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.




## ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి వర్ధంతి

సిరిసిల్ల టౌన్ ప్రభాతవార్త

రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో సీతారాం ఏచూరి ప్రథమ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏచూరి చిత్రపటానికి పూలమాలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ సీతారాం ఆశయ సాధన కోసం నేటి విద్యార్థులు ముందుకు సాగాలని అన్నారు .రాష్ట్రంలో ఉపాధి అవకాశాలు కోసం విద్యలో అసమానతలు కోసం ఏచూరి స్ఫూర్తితో ఉద్యమాలు కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కదారి శివ నాయకులు ముబారక్, సాయి, రషీద్, జశ్వంత్, నవీన్, నయీం, సాయి భరత్ తదితరులు పాల్గొన్నారు

## రైతుల యూరియా కష్టాలు తీరేదెన్నడు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



మండలములోని రైతులకు యూరియా కష్టాలు తొలగడం ఎప్పుడో అర్థం కావడం లేదు. రైతులకు సరిపడా యూరియా అందిస్తున్నామని అధికారులు చెబుతుంటే,ప్రతి రోజు ఏదో ఒక గ్రామములో బస్తాల కోసం రైతులు పడిగాపులు కాస్తున్నారు.ఉదయం నాలుగు గంటలకే రైతులు యూరియా కోసం క్యూ లైన్ లో నిరీక్షి స్తున్నారు.అంత ఇబ్బంది పడ్డ చివరకు ఒకటి రెండు బస్తాలు మాత్రమే నిర్వాహకులు ఇవ్వడముతో నిరాశతో తీసుకెళ్ళుతున్న కర్శకునికి నిరాశ తప్పడం లేదు.మండల కేంద్రములో శుక్రవారం మహిళా సంఘాల ద్వారా యూరియా పంపిణి జరుగుతుందని సమాచారం తెలుసుకొని ఉదయాన్నే పంపిణి ప్రదేశానికి చేరుకొని క్యూ లైన్ లో గంటల తరబడి రైతులు నిరీక్షి ంచారు. చివరకు పోలీస్ బందో బస్తు మధ్య బస్తాలు పంపిణి చేయడం జరిగిందని రైతులు వాపోయారు.ఇప్పటికైనా మండలానికి సరిపడా యూరియా అందించాలని రైతులు కోరుతున్నారు.

## యూరియా కోసం రైతుల పడిగాపులు

..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్లపల్లి మండలంలో రైతులు యూరియా కోసం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఉదయం కాగానే రైతు వేదికల వద్ద,ఫర్టిలైజర్ షాప్ ల వద్ద రైతులు పెద్ద క్యూలు కడుతున్నారు.కొంతమంది రైతులు రాత్రి నుంచే క్యూలలో నిలబడి ఎదురు చూడడం గమనార్హం.సరఫరా తక్కువగా ఉండటంతో అందరికీ ఎరువు అందకపోవడం పైరైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.పంటకు ఇప్పుడు యూరియా అత్యవసరం,వెంటనే సరఫరా పెంచకపోతే దిగుబడులు దెబ్బతింటాయి అని బాధను వ్యక్తం చేస్తున్నారు.అధికారులు వెంటనే చర్యలు తీసుకొని యూరియా సరఫరా సజావుగా జరిగేలా చూడాలని రైతులు కోరుతున్నారు.

# అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

జగిత్యాల మండలం రూరల్ చలిగల్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 14 లక్షలతో నిర్మించనున్న సైన్స్ ల్యాబ్ నిర్మాణానికి శంకుస్థాపన చేసి ఎస్సీ సబ్ ప్లాన్ నిధులు 19 లక్షలతో ఎస్సీ కాలనీలో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చలిగల్‌లో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయటం జరిగిందని గ్రామంలో 10 ఎకరాలలో ఇండోర్ స్టేడియం మంజూరుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారని ఇండోర్ స్టేడియం ఏర్పాటుకు తన వంతుగా కృషిచేస్తానన్నారుప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని సైన్స్ ల్యాబ్ తో పిల్లల్లో సృజనాత్మకత పెంపొందుతుందని ప్రైవేట్ కు దీటుగా ప్రభుత్వ విద్యా అమలు ప్రభుత్వ లక్ష్యమని చదువుతో పాటు సంస్కృతి సంప్రదాయాలు బోధన తో పాటు ఆటలు కూడా ఉండాలన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రమాదేవి ఎమ్మార్ వరంధన్ ఎంపీఓ రవి బాబు ఎంఈఓ గంగాధర్ మాజీ జడ్పీటీసీ ఎల్లారెడ్డి మాజీ ఏఎంసి ఛైర్మెన్ లు దామోదర్ రావు నక్కల రవీందర్ రెడ్డి మాజీ జడ్పీటీసీ పెండెం రాములు బాల ముకుందం అబ్బూరి మల్లేశం,శ్రీనివాస్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఆసిఫ్ పెరుమండ్ల తిరుపతి వెంకటేష్ గంగారెడ్డి గంగాధర్ దుమాల రాజ్ కుమార్ ప్రిన్సిపాల్ లత దేవి ఏఈలు రాజమల్లయ్య ధనుంజయ్ నాయకులు ప్రజలు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# వరదరాయ చెరువు పనులు త్వరితగతిన పూర్తి చేస్తాం







-లబ్ధిదారులకు సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ

-ఎస్‌జిఎఫ్ క్రీడల ప్రారంభం

-దమ్మయ్యపేటలో పలు పనులకు శంకుస్థాపన

కార్యక్రమంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**కొడిమ్యాల, ప్రభాతవార్త:**

చొప్పదండి నియోజకవర్గ ఎమ్మెల్యే డా. మేడిపల్లి సత్యం శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలో పర్యటించారు. ముందుగా స్థానిక మండల అభివృద్ధి కార్యాలయంలో సీఎం సహాయనిధి కింద 46మందికి మంజూరైన 12,16,500 రూపాయల విలువైన చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. తరువాత కొడిమ్యాల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఎస్జీఎఫ్ అండర్14, అండర్17 క్రీడలను ప్రారంభించి క్రీడాకారులను ఉద్దేశించి ప్రసంగించారు. క్రీడలు విద్యార్థుల్లో శారీరక దృఢత్వాన్ని పెంచడానికి తోడ్పడుతాయని భవిష్యత్‌లో రాష్ట్రానికి ప్రతిభావంతులైన క్రీడాకారులను అందిస్తాయని ఎమ్మెల్యే అన్నారు. అనంతరం మండల పరిధిలోని దమ్మయ్యపేట గ్రామంలోని వరదరాయ చెరువును పరిశీలించి త్వరితగతిన పనులు పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. అంగన్వాడీ కొత్త భవనానికి భూమిపూజ చేసి, ఒడ్డెర కుల సంఘ భవనాన్ని ప్రారంభించారు. గ్రామ మహిళలు బతుకమ్మ ఘాట్ నిర్మాణం, హైమస్ లైట్లు ఏర్పాటు చేయాలని కోరగా ఎమ్మెల్యే వెంటనే కలెక్టర్‌తో ఫోన్‌లో మాట్లాడి పండుగలోపు పనులు పూర్తి చేస్తామన్నారు. దమ్మయ్యపేట గ్రామ అభివృద్ధికి రాబోయే రోజుల్లో ప్రత్యేక నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు. గ్రామ ప్రజలు ఎమ్మెల్యే పర్యటనపై ఆనందం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమాలలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలువేరి నారాయణ గౌడ్, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రెటరీ గోగూరి మహిపాల్ రెడ్డి, చొప్పదండి వ్యవసాయ మార్కెట్ చైర్మన్ కొత్తూరు మహేష్, మల్యాల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గడ్డం జీవన్ రెడ్డి, కొడిమ్యాల ప్యాక్స్ చైర్మన్ రాజనర్సింగారావు, కరీంనగర్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ముత్యం శంకర్ గౌడ్, మాజీ కేడీసీసీబీ డైరెక్టర్ మల్లికార్జున్ రెడ్డి, కొడిమ్యాల మాజీ సర్పంచ్ పిడుగు ప్రభాకర్ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి, మల్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్ పాపిరెడ్డి, తిర్మలాపూర్ మాజీ ఎంపిటిసి శంకర్, నాయకులు చంద్రమోహన్ రెడ్డి, వినోద్ రెడ్డి, మండల అభివృద్ధి అధికారి స్వరూప, తహసిల్దార్ కిరణ్ కుమార్, సీఐ నీలం రవి, స్థానిక నాయకులు, అధికారులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ముగిసిన మండల స్థాయి ఏస్.జి.ఎఫ్ క్రీడలు

**బీర్‌పూర్ ప్రభాతవార్త:**

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో నిర్వహిస్తున్న మండల స్థాయి ఏస్.జి.ఎఫ్ క్రీడలు శుక్రవారం రోజుతో ముగిసాయి.చివరి రోజున బాలుర గేమ్స్ నిర్వహించగా అండర్ 14 బాయ్స్ కబడ్డీ ఫస్ట్ ప్లేస్‌లో జెడ్.పి. హెచ్.ఎస్ బీర్పూర్, 2వ ప్లేస్ లో ఏస్. ఆర్.ఏం కొల్వాయి ,వాలీబాల్ అండర్ 14 1ప్లేస్ ఆశ్రమ చిత్రవేణి, 2 వ ప్లేస్ లో కొల్వాయి , కోకో అండర్ 14 ఫస్ట్ ప్లేస్ లో అక్షర,2 వ ప్లేస్ నర్సింహులపల్లి,అండర్ 14 గర్ల్స్ కబడ్డీ 1ప్లేస్ జెడ్.పి.హెచ్.ఎస్ బీర్పూర్, 2 వ ప్లేస్ ఆశ్రమ పాఠశాల మంగెల, వాలీబాల్ 1ప్లేస్ ఏస్.ఆర్.ఏం కొల్వాయి, 2 వ ప్లేస్ జెడ్.పి.హెచ్. ఎస్ తుంగూర్ ... కోకో 1 ప్లేస్, ఎస్ . ఆర్.ఏం కొల్వాయి, 2 వ ప్లేస్ అక్షర కొల్వాయి,అండర్ 17 గర్ల్స్ కబడ్డీ, 1వ ప్లేస్ ,ఎస్.ఆర్.ఎం కొల్వాయి, ,2 వ ప్లేస్ అక్షర కొల్వాయి, వాలీబాల్ 1ప్లేస్ అక్షర, 2వ ప్లేస్ ఎస్.ఆర్.ఏం కొల్వాయి, కోకో 1 ప్లేస్ ఏస్.ఆర్.ఏం కొల్వాయి, 2 వ ప్లేస్ లో జెడ్.పి. హెచ్.ఎస్ బీర్పూర్,అండర్ 17 బాయ్స్ కబడ్డీ 1 వ ప్లేస్ జెడ.పి. హెచ్.



ఎస్ 2 వ ఎస్.ఆర్.ఏం కొల్వాయి,వాలీబాల్ 1 వ ప్లేస్ ఎస్.ఆర్.ఏం కొల్వాయి,2 వ ప్లేస్ జెడ్.పి. హెచ్.ఎస్ తుంగూర్, కోకో 1వ ప్లేస్ , జెడ్. పి.హెచ్. ఎస్ బీర్పూర్ ,2 వ ప్లేస్ అక్షర పాఠశాల లు విజేతలుగా నిలిచినారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి శిరప నాగభూషణం, బీర్పూర్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరెడ్డి,పాఠశాలల ప్రధానోపాధ్యాయులు భాస్కర్ రెడ్డి,, సత్య రాజ్ , వేణు, ప్రైవేట్ పాఠశాలల కరస్పాండేట్స్ రమణ,నరేందర్, మారుతీ, హరీష్ , కిరణ్ , పీడీలు లక్ష్మణ్, మంజుల ధరణి, వివిధ పాఠశాలల పి.ఈ.టీలు, ఉపాధ్యాయులు, సి.ఆర్.పిలు పాల్గొన్నారు.

## శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయంలో కుంకుమ పూజలు

**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**

జగిత్యాల పట్టణ చింతకుంట లోని శ్రీ సూర్య ధన్వంతరి దేవాలయం లో శ్రీ ధనలక్ష్మి సేవాసమితి అధ్వర్యంలో శుక్రవారం, భాద్రపద మాసం, శుక్ల పక్షం, శుక్రవారం పంచమి పర్వదినం పురస్కరించుకొని, మాతలు పాల్గొని అమ్మవారికి ప్రత్యేక కుంకుమార్చన, లలితా సహస్ర నామాల స్తోత్ర పారాయణం చేసారు. పారాయణం అనంతరం మాతలు అమ్మ వారికి ఒడి బియ్యం సమర్పించారు.కుంకుమ పూజ అనంతరం లక్కీ డిప్ ద్వార ఒక్కరిని ఎంపిక చేసి వారికి అమ్మ వారి శేష వస్త్రం ఆలయ పూజారి ఆశీర్వచనములతో సత్కరించి బహుకరించడం జరిగినది. ఈ కార్యక్రమము నందు దేవాలయ ట్రస్ట్ ఫౌండర్, చైర్మన్ డాక్టర్ వడ్లగట్ట రాజన్న, వోడ్నాల శ్రీనివాస్, మహిళా సమితి సభ్యులు లత, మానస, సుజాత, గంగమ్మ, అర్చకులు ప్రణయ్, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త

## అంగరంగ వైభవంగా అష్టాదశ పురాణం



**జగిత్యాల అర్బన్ ప్రభాత వార్త:**

జిల్లా కేంద్రంలోని ప్రముఖ ఆధ్యాత్మిక కేంద్రం గీతభవన్ లో అంగరంగ వైభవంగా జరుగుతున్న అష్టాదశ పురాణ మహా యజ్ఞం ఈరోజు 14వ రోజుకు చేరింది. ఈరోజు వామన పురాణంలోని వివిధ కట్టాలను ఆచార్యులు కండ్లకు కట్టినట్టుగా వివరించారు వామన పురాణం జరుగుతున్న సందర్భంగా చిన్నారికి వామన వేషం ధరించి గీతా భవన్ కు తీసుకురావడం జరిగింది. భక్తులు చిన్నారిని పూజించి పాదుక పూజ చేసి ఆ నీటిని తలపై చల్లుకున్నారు ఆచార్యులు బ్రాహ్మణ వేషధారణతో వచ్చిన చిన్నారిని సన్మానించి పంపారు. సబి కులను వామనవేషధారి ఆకట్టుకున్నారు. ఈనాటి కార్యక్రమంలో నిర్వాహకులు గంప రజిని, నార్ల రజిని, పాత రాధ,కార్యక్రమం సమన్వయకర్త గీత భవన్ కార్యదర్శి పాంపట్టి రవీందర్, సామాజిక కార్యకర్త తగుటు రామచంద్రం భక్తులు పాల్గొన్నారు.

## అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా నూతన బాధ్యతలు స్వీకరించిన రాజగౌడ్

మర్యాదపూర్వకంగా కలెక్టర్ ను కలిసిన అదనపు కలెక్టర్ రాజగౌడ్



**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

జగిత్యాల జిల్లా సమీకృత భవన సముదాయంలో శుక్రవారం నూతన భాధ్యతలు చేపట్టిన అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) రాజగౌడ్ మర్యాద పూర్వకంగా జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్‌ను కలిసి పుష్పగుచ్ఛం అందించారు. అనంతరం వారు మాట్లాడుతూ విధి నిర్వహణలో జిల్లా అధికారులను సమన్వయం చేసు కుంటూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాధ్యతగా విధులు నిర్వహిస్తానని తెలిపారు.

## మోతే ప్రభుత్వ పాఠశాలలో బాల బాలికలకు పోక్సో చట్టంపై అవగాహన సదస్సు

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**

మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మిషన్ శక్తిలో భాగంగా మహిళా సాధికారత కేంద్రం 10 రోజుల స్పెషల్ అవగాహన బాల సభా కార్యక్రమాన్ని మోతే ప్రభుత్వ పాఠశాలలో నిర్వ హించారు. పాఠశాలలో బాల బాలికలకు పోక్సో యాక్ట్ 2012 చట్టం యొక్క ఉద్దేశం శిక్షలు చట్టాల గురించి వివరించారు ఇందులో భాగంగా 18 సవంత్సరాల లోపు బాలికల పైన లైంగిక వేధింపులకు గురిచేస్తే నేరము రుజువైతే నిందితుడు పై ఐపిసి సెక్షన్స్ 354, 375, 377 క్రింద మరణ శిక్ష లేదా జీవిత ఖైది లేదా 10 నుండి 20 సవంత్సరాల జైలు శిక్ష అమలు అవుతుందని బాల బాలికలకు అవగాహన కల్పించారు క్రమశిక్షణ తో విద్యను నేర్చుకోవాలని మంచి వ్యక్తిత్వాన్ని నైతిక విలువలు పెంపొందించుకోవాలని తెలియజేశారు కార్యక్రమంలో మహిళా సాధికారత కేంద్రం సిబ్బంది స్వప్న గౌతమి హేమశ్రీ షి టీమ్ మెంబర్ పూజిత చైల్డ్ హెల్ప్ లైన్ టీమ్ అన్నపూర్ణ పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభారాణి విద్యార్థుని విద్యార్థులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు : కలెక్టర్ పమేలా సత్పతి

కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:




మాదకద్రవ్యాల నిర్మూలనకు కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.జిల్లాస్థాయి నార్కో కోఆర్డినేషన్ సెంటర్ కమిటీ సమావేశం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో శుక్రవారం జరిగింది. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్, ఎక్సైజ్, మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ అధికారులు సమన్వయంతో మాదకద్రవ్యాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు జిల్లాలో సత్ఫలితాలను ఇస్తున్నాయని అన్నారు. పోలీస్, ఎక్సైజ్ అధికారులు సమన్వయంతో డ్రగ్స్ మూలాలను పెకిలించి వేయాలని తెలిపారు. ప్రైవేట్ మెడికల్ స్టోర్స్ లోనూ ముమ్మరంగా తనిఖీలు చేపట్టి డ్రగ్స్ అమ్మకాలను పరిశీలించాలని ఆదేశించారు. అన్ని ప్రభుత్వ,ప్రైవేటు పాఠశాలలు, హాస్టళ్లు, కళాశాలలను సందర్శించి కేవలం డ్రగ్స్ పైనే కాకుండా మద్యపానం, ధూమపానం అనర్థాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ కమిషనర్ గౌస్ ఆలం మాట్లాడుతూ పోలీసు శాఖ తరపున విద్యార్థులకు మత్తు పదార్థాల అనర్థాలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు.డాగ్ స్క్వాడ్ ద్వారా ముమ్మరంగా తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికే డ్రగ్స్ డిటక్షన్ కిట్లు తెప్పించామని, అవసరానికి అనుగుణంగా మరిన్ని కొనుగోలు చేస్తామని అన్నారు. జిల్లాలో డ్రగ్స్ వినియోగంపై ఉక్కు పాదం మోపుతామని అన్నారు. ఈ సమావేశంలో అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే, ఆర్డీవో మహేశ్వర్,వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## విద్యార్థి దశలోనే సేవాగుణాన్ని అలవర్చుకోవాలి

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



విద్యార్థి దశలోనే కళాశాల యువత,పాఠశాల విద్యార్థుల్లో సేవాభావాన్ని పెంపొందించే లక్ష్యంతో లయన్స్ ఇంటర్నేషనల్ లియో క్లబ్ లను ఏర్పాటు చేయడం హర్షదాయకమని సింహరాజు కోదండరామ్ అన్నారు. శుక్రవారం కరీంనగర్ అల్ఫోర్స్ మహిళా డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన లియో క్లబ్ ఆఫ్ అల్ఫోర్స్ ఉమెన్స్ డిగ్రీ కాలేజీ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారోత్సవానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడారు..గత కొన్ని సంవత్సరాలుగా అల్ఫోర్స్ లియో క్లబ్ అద్భుతమైన సమాజహిత కార్యక్రమాలను చేసి పౌర సమాజ ప్రశంసలను,పలు అవార్డులను పొందడం గర్వకారణమని తెలిపారు.లియో క్లబ్ నూతన కార్యవర్గంలో ప్రెసిడెంట్ గా సహశ్రీ, సెక్రటరీ కె తపస్విభ,కోశాధికారి ఎస్ శ్రీవిద్య లతో కూడిన 20 మంది లియో సభ్యులతో ఇన్స్టలేషన్లో భాగంగా ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఫస్ట్ వైస్ గవర్నర్ లయన్ మోరె భద్రేశం నిర్వహించి, సభ్యుల బాధ్యతలను వివరించారు.కళాశాల చైర్మన్ రవీందర్ రెడ్డి మాట్లాడుతూ యువత పరిపూర్ణ వ్యక్తిత్వ వికాసానికి లియో సేవలు ఎంతగానో ఉపకరిస్తున్నాయని అన్నారు. నూతన కార్యవర్గ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## అల్ఫోర్స్ విద్యార్థి రాష్ట్రస్థాయి యోగా పోటీలకు ఎంపిక

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:




విద్యార్థులకు క్రీడల పట్ల ఆసక్తి కల్పించడమే కాకుండా వాటిలో పాల్గొనడానికి వనరులను కల్పించి ప్రోత్సాహాన్ని అందించాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో ఏర్పాటు చేసినట్టు విద్యార్థిని అభినందన సభకు ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు.క్రీడల ద్వారా విద్యార్థులకు మానసిక ఉల్లాసంతో పాటు ఒత్తిడి నుండి ఉపశమనం కలిగిస్తుందని చెప్పడంలో ఎటువంటి సంశయం లేదన్నారు.ప్రతి విద్యార్థి క్రీడల్లో పాల్గొనటకై ఆసక్తి ప్రదర్శించడమే కాకుండా వివిధ స్థాయిలలో నిర్వహింపబడినటువంటి వివిధ పోటీలలో పాల్గొని పోరాటపటిమను ప్రదర్శించాలని సూచించారు.ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఇండోర్ స్టేడియంలో కరీంనగర్ జిల్లా యోగా అసోసియేషన్ వారు నిర్వహించి నటువంటి జిల్లా స్థాయి అండర్ 12 బాలికల విభాగం లో పాఠశాల చెందినటువంటి ఎం. ఈశానా, 6వ తరగతి అత్యుత్తమ ప్రతిభ కనబరచడమే కాకుండా మూడో స్థానాన్ని కైవసం చేసుకుందన్నారు. హైదరాబాద్ నిర్వహించబోయే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికవ్వడం చాలా హర్షదాయకమని అన్నారు. రాష్ట్ర స్థాయిలోనూ ఘన విజయాలను నమోదు చేసి జాతీయస్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, వ్యాయామ ఉపాధ్యాయులు,విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామీణులకు అందుబాటులో సర్కార్ వైద్యం

### పర్లపల్లి లో పల్లె దవాఖాన ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

తిమ్మాపూర్, ప్రభాతవార్త:



గ్రామీణ ప్రజలకు వైద్యాన్ని అందుబాటులో ఉంచాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.శుక్రవారం తిమ్మాపూర్ మండలం పర్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన పల్లెదవాఖాన ను ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా కవ్వంపల్లి మాట్లాడుతూ ప్రజలకు వైద్యాన్ని అందుబాటులో తేవాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల్లో ఆరోగ్య ఉప కేంద్రాలను నెలకొల్పుతోందన్నారు.ప్రభుత్వ ప్రధాన వైద్యశాలలతోపాటు ఆరోగ్య ఉపకేంద్రాల్లోనూ పూర్తిస్థాయిలో మందులు, వైద్య పరికరాలను అందుబాటులో ఉంచుతున్నామని ఆయన చెప్పారు.ఫలితంగా ప్రజలు ఉచితంగా వైద్య సేవలు పొందుతున్నారన్నారు.ప్రైవేటు ఆస్పత్రులను ఆశ్రయించకుండా సర్కారు దవాఖానాల్లో వైద్య సేవలను పొందాలని ఆయన కోరారు.

## మానేరు పరవళ్లు

తిమ్మాపూర్, ప్రభాతవార్త:

ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ఎల్ యం డీ జలాశయం లోకి భారీగా వరదనీరు వచ్చి చేరుతుంది. దీంతో అధికారులు 10 గేట్లను ఎత్తి 35000 క్యూసెక్కుల నీటిని దిగువకు విడుదల చేశారు, గత మూడు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో ఇన్ ఫ్లో 30445 క్యూసెక్కు చేరింది.మోయా తుమ్మెద వాగు నుంచి 23745, క్యూసెక్కులు, మిడ్ మానేరు నుంచి 6000 క్యూసెక్కులు, కాకతీయ కాల్వ నుంచి 800 క్యూసెక్కుల ఇన్ఫ్లో వస్తుంది. ప్రస్తుతం, 23,558/24.034టీఎంసీ ల నీరు నిల్వ ఉంది. రిజర్వాయర్ నుండి 10 గేట్లు ఎత్తి 36000 క్యూసెక్కులు దిగువకు వదులుతున్నారు.కాకతీయ కాలువ ద్వారా 2500 క్యూసెక్కులు, తాగునీటి అవసరాలకు 309క్యూసెక్కులు ఔట్ ఫ్లో ఉన్నది.ఎగువ నుంచి ఇన్ ఫ్లో పెరిగితే మరిన్ని గేట్లు ఎత్తానున్నారు.


## మండలం లో వర్ష భీభత్సం

### గ్రామాలు అతలాకుతలం

చిగురుమామిడి, ప్రభాతవార్త:



చిగురుమామిడి మండలం లో గురువారం రోజున కురిసిన భారీ వర్షం తో గ్రామాలు అతలాకుతలం అయ్యాయి. పలు గ్రామాల్లోని ఇళ్లలోకి వర్షపు నీరు చేరడం తో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పలు పాఠశాల ల్లోకి నీరు చేరడం తో విద్యార్థులు ఇక్కట్లు పడ్డారు. రహదారులు కొట్టుకు పోయాయి. చెరువులు, కుంటలు నిండి మత్తళ్లు పడ్డాయి. చెరువులు నిండడం తో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. ఇక సుందరగిరి గ్రామ వెంకన్న ఆలయం మరోసారి నీట మునిగింది. వర్షపు నీరు ఆలయం ఆవరణంతో బాటు గర్భ గుడి కడప వరకు చేరుకోవడం జరిగింది. అర్చకులు ఆందోళన చెందారు. ప్రతి సారి ఇదే విధంగా ఆలయం మునగడం పట్ల వారు అసహనం వ్యక్తం చేస్తున్నారు.కొన్ని గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులు స్పందించి సకాలంలో గ్రామస్థులకు అందుబాటులో ఉండి సహకరించి, రేకొండ లో తెగిపోయిన కాలువ గండ్లను సైతం పూడ్చి వేయించారు.



అధికారులు మండల వ్యాప్తంగా వర్షం కురిసిన ప్రాంతాన్ని సందర్శించి, పర్యవేక్షించారు. సత్వర సహాయం అందించేలా కృషి చేశారు. సీఐ సదన్ కుమార్, తహసీల్దార్ రమేష్, మండల అభివృద్ధి అధికారి మధుసూదన్, ఎస్సై సాయికృష్ణ, వివిధ గ్రామాల స్పెషల్ ఆఫీసర్లు, ఆయా గ్రామాల తాజా, మాజీ ప్రజా ప్రతినిధులు, పార్టీల నాయకులు తదితరులు గ్రామాల్లో పర్యటించారు. నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వనున్నట్లు తెలిపారు. ఈ సీజన్ లో అత్యంత భారీ వర్షపాతం నమోదు అవడం ఇదే తొలిసారి అని మండల ప్రజలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బ్యాగుల పంపిణీ

కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:



కొత్తపల్లి మండలం ఎలగందల్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు దాత సహకారంతో బ్యాగులను కలెక్టర్ పంపిణీ చేశారు.జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు అందుతున్న సౌకర్యాలను, సహాయ సహకారాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. భవిష్యత్తులో రాణించి సొంత కాళ్లపై నిలబడాలని తెలిపారు.పదిమందికి సాయం చేసే స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల కోసం ఎలాంటి సహకారమైనా అందిస్తామని, పట్టుదలతో చదువుకుని మంచి ఫలితాలను సాధించాలన్నారు.ఈ సందర్భంగా విద్యార్థులకు బ్యాగులు అందజేసిన దాత మేడి నరేష్ ను అభినందించారు. పాఠశాలలకు పంపిణీ చేసిన గోడ గడియారాల్లో సూచించిన 12 అంశాలను తెలిపే విద్యార్థుల ప్రదర్శన ఆకట్టుకుంది.ఈ కార్యక్రమంలో ప్లానింగ్ కోఆర్డినేటర్ మిల్కూరి శ్రీనివాస్, ఎంఈఓ ఆనందం,ఎంపీడీవో శ్రీనివాస్,ఎంపీఓనరసింహారెడ్డిలు పాల్గొన్నారు.

# మృతి చెందిన నక్సల్స్ మృతదేహాల గుర్తింపు

గంగులూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో మరో ఎన్‌కౌంటర్‌లో
ఇద్దరు నక్సల్స్ మృతి..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని గరియాబాద్ జిల్లా దండకారణ్యంలో పోలీసులకు నక్సలైట్లకు గురువారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన కేంద్ర కమిటీ నాయకునితో పాటు మిగతా నక్సలైట్లను గరియాబాద్ జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు మృతదేహాలను గుర్తించారు. దండకారణ్యంలో ఒరిస్సా రాష్ట్ర మావోయిస్టు నేతగా, కేంద్ర కమిటీ నాయకునిగా గత 30 సంవత్సరాలుగా ఉద్యమంలో పనిచేస్తున్న తెలంగాణ రాష్ట్ర హన్మకొండ జిల్లా ఖాజీపేట మండలం మడికొండ గ్రామానికి చెందిన మోడెం బాలకృష్ణ అలియాస్ మనోజ్‌గా గుర్తించారు. అతనిపై చత్తీస్‌ఘడ్‌లో కోటి రూపాయలు, ఒరిస్సాలో 25లక్షల రివార్డ ఉండగా, మరో నక్సలైట్ ఎవోబి రాష్ట్ర కమిటీ సభ్యుడు పాండుగా గుర్తించారు. ఇతనిపై చత్తీస్‌ఘడ్‌లో 25లక్షల రూపాయలు, ఒరిస్సాలో 20లక్షల రూపాయలు ఉన్నట్లు శుక్రవారం 11.00 గంటల ప్రాంతంలో రాయపూర్ ఐజిపి అమెష్ మిశ్రా విలేకరుల సమావేశంలో వెల్లడించారు. మూడో వ్యక్తి తెలంగాణకు చెందిన ఆదిలాబాద్ జిల్లాకు చెందిన విమల్‌గా గుర్తించగా, ఇతనిపై చత్తీస్‌ఘడ్‌లో 13లక్షల రూపాయలు రివార్డుండగా, నాల్గోవ వ్యక్తి సుక్మా జిల్లా విక్రమ్ పతి నందెగా గుర్తించగా ఇతనిపై 9లక్షల రూపాయలు రివార్డుగా ఉంది. ఐదోవ వ్యక్తి చత్తీస్‌ఘడ్ నారాయణపూర్ జిల్లా ఉమేష్ పిత సుక్మగా గుర్తించగా ఇతనిపై 9లక్షల రూపాయలు రివార్డుగా ఉంది., ఆరోవ వ్యక్తి కాంకేర్ జిల్లాకు చెందిన రజిత పతి దమ్మగా గుర్తించారు. ఇతనిపై 9లక్షల రూపాయలు రివార్డుగా ఉంది. ఏడోవ వ్యక్తి అంజలి పతి కృష్ణగా గుర్తించగా, ఇతనిపై 9లక్షల రూపాయలు రివార్డుగా ఉంది. సింధుపై 9లక్షల రూపాయలు రివార్డుగా ఉంది. ఆర్తిపై 2లక్షల రూపాయలు రివార్డుగా ఉంది., సమీర్‌గా గుర్తించారు. 2లక్షల రూపాయలు రివార్డుగా ఉన్నట్లు పోలీస్ ఉన్నతాధికారులు విలేకరుల సమావేశంలో వెల్లడించారు. దండకారణ్యంలో నక్సల్స్‌తో విరోచితంగా పోరాడిన పోలీస్ భద్రత బలగాలకు అప్పటికప్పుడే పోలీస్ ఉన్నతాధికారుల చేతుల మీదుగా రివార్డులు అందజేసారు.

**మరో ఎన్‌కౌంటర్‌లో నక్సల్స్ మృతి..**

చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని దండకారణ్యాలలో నక్సల్స్ ప్రభావిత ప్రాంతాలను గుర్తించి, వారి కదలికలను పసిగడుతూ, పగలు, రాత్రి తేడా లేకుండా పోలీస్ భద్రత బలగాలు ఆపరేషన్ కగార్‌లో భాగంగా చేస్తున్న కుంబింగ్‌లో శుక్రవారం గంగులూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని దండకారణ్యంలో ఒక్కసారిగా పోలీసులకు, మావోయిస్టులకు ఎదురుకాల్పులు జరిగినట్లు పోలీస్ ఉన్నతాధికారులు వెల్లడించారు. ఈ కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి చెందగా, మరికొంత మంది నక్సల్స్ తీవ్రగాయాలతో తప్పించుకున్న మావోయిస్టుల కోసం భద్రత బలగాలు తీవ్రంగా గాలింపు చర్యలు చేపట్టారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రదేశాలు ఆయుధాలు, వస్తు సామాగ్రి లభించినట్లు పోలీసులు తెలిపారు. మృతి చెందిన నక్సల్స్‌ను గుర్తించవల్సి ఉంది.

హుజూరాబాద్ వార్త

## ఫోటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్ ను ఆవిష్కరించిన ప్రణవ్ బాబు



**హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:** ఈనెల సెప్టెంబర్ 19 నుంచి 21 వరకు హైదరాబాద్ లో జరిగే ఫోటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్ ను హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శుక్రవారం హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రణవ్ బాబు మాట్లాడుతూ ఫోటోగ్రాఫర్లు తమ ఫోటోల ద్వారా జీవితంలోని మర్చిపోలేని ఘట్టాలను మనకు గుర్తుచే విధంగా చేయడమే కాకుండా ప్రకృతిలోని అనేక సుందర దృశ్యాలను కళ్ళకు కట్టినట్లు ఫోటోల ద్వారా చూపుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోటో, వీడియో గ్రాఫర్ల సంఘ నాయకులు మాచర్ల రాజు, తలకొక్కుల హరి ప్రసాద్, రవీందర్ రెడ్డి, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ డివిజన్‌లో దంచికొట్టిన వాన..

నీట మునిగిన లోతట్టు ప్రాంతాలు..
పోటాపోటిగా సందర్శించిన ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి..
కాంగ్రెస్ నేత ప్రణవ్‌లు





**జమ్మికుంట/హుజురాబాద్,ప్రభాతవార్త:** కరీంనగర్ జిల్లా హుజురాబాద్ డివిజన్‌లో గురువారం రాత్రి ఈ సంవత్సరం గడిచిన మూడు మాసాలలో ఎన్నడు లేని విధంగా ఒక్కసారిగా ఆకాశానికి రంధ్రం పడినట్లు రెండున్నర గంటల పాటు హుజురాబాద్, జమ్మికుంట ప్రాంతాలతో పాటు అనేక చోట్ల వాన దంచికొట్టడంతో 20సెంటీ మటర్ల వర్షపాతం నమోదైనట్లు అధికారులు వెల్లడించారు. హుజురాబాద్ పట్టణంలోని లోతట్టు ప్రాంతాలు మామిండ్లవాడ, బుడగ జంగాల కాలనీ, కిందివాడ, పోచమ్మ వాడ, గాంధీనగర్, మారుతి నగర్, గ్యాస్‌గోదాం ప్రాంతాలలో వరద నీరు పోటెత్తగా జమ్మికుంట ప్రాంతంలో హౌసింగ్‌బోర్డు కాలనీ, అంబేద్కర్ కాలనీ, కృష్ణకాలనీలలో డ్రైనేజీలు పొంగిపోర్లాయి. బుడిగ జంగాల కాలనీలలో పలువురి ఇండ్లలోకి వరద నీరు రాగా, పలు కుటుంబాలు ఇబ్బందులకు గురెయ్యాయి. ఒకటి, రెండు గుడిసెలు నేలమట్టం అయ్యాయి. అనేక చోట్ల లోతట్టు ప్రాంతాలలో పంట పొలాలు నీటి మునిగిపోవడంతో శుక్రవారం ఉదయం హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి, నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఒడితల ప్రణవ్, ఆర్డీవో రమేష్‌బాబు, తహసిల్దార్ కనకయ్య, మున్సిపల్ కమీషనర్ కెంసారపు సమ్మయ్యలు పలు శాఖల అధికారులు నీట మునిగిన లోతట్టు ప్రాంతాలలో సుడిగాలిలా పర్యటించారు. గుడిసెలు కూలిపోయిన కుటుంబా లను ఆదుకుంటామని, ఆ ప్రాంతాలలో ఒకరి తర్వాత ఒకరు పర్యాటించిన ఎవరికి వారు ఆదుకుంటామని నష్టపోయిన కుటుంబాలకు అభయం ఇచ్చారు. గ్యాస్ గోదాం ఏరియాలో దళితబంధు పథకం కింద ఏర్పాటు చేసుకున్న జ్యూట్ బ్యాగ్ తయారీ కేంద్రంలోకి వరదనీరు రావడంతో వేల్సుల శారదకు చెందిన బ్యాగులు నీట మునగడంతో ఆమె తీవ్ర ఆందోళన వ్యక్తం చేసారు. హుజురాబాద్‌లో కురిసిన కుంభవృష్టిగా చిలకవాగు పొంగిపోర్లుతుండడంతో జూపాక, చెల్పూర్ చెరువులలోకి వాగులు ఎకదాటిగా పొంగిపొర్లడంతో చెల్పూర్ చిన్న చెరువు, పెద్ద చెరువు మత్తళ్ళు పడుతున్నాయి. భారీగా కురుస్తున్న వర్షానికి జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలో లోతట్టు ప్రాంతాలలో ఎక్కడ నీరు ఇళ్లలోకి రాకుండా మున్సిపల్ అధికారులు మేనేజర్ జి రాజిరెడ్డి, సీనిటరీ ఇన్‌స్పెక్టర్ మహేష్, సదానందం, ఈఈ శ్రీకాంత్‌లతో పాటు మున్సిపల్ సిబ్బంది హౌసింగ్ బోర్డు అంబేద్కర్ కాలనీలలో తెల్లవార్లు పరిస్థితులను గమనిస్తూ వచ్చిన నీరు సాఫీగా పోయేవిధంగా చర్యలు తీసుకున్నారు. ఇది ఇలా ఉండగా హుజురా బాద్‌లో ఎడతెరపి లేకుండా కురిసిన వర్షానికి నీటి మునిగిన ప్రాంతాలలో మున్సిపల్ కమీషనర్ సమ్మయ్య తెల్లవారుజామున 4గంటలకు పర్యటించి డ్రైనేజీలో పేరుకుపోయిన చెత్తను సిబ్బందితో తొలగించారు.

## మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఆకుల రాజయ్య పటేల్

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** మున్నూరు కాపు సంఘం రాష్ట్ర కార్యదర్శిగా ఆకుల రాజేందర్ పటేల్ ను మున్నూరు కాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు పుట్టం పురుషోత్తమ రావు పటేల్ అధికారికంగా ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో మున్నూరు కాపుల ఐక్యత కోసం, సంఘ ప్రతిష్ట కోసం కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పర్వతం సతీష్ పటేల్, కోశాధికారి కంచి సత్యనారాయణ పటేల్, హుజురాబాద్ సీనియర్ నాయకులు ఆకుల రాజేందర్ పటేల్, కొలకాని రాజు పటేల్, ఆకుల పోచయ్య పటేల్, పొనగంటి రవి, పిజెఆర్ పటేల్, ఆకుల తిరుపతి పటేల్ పాల్గొన్నారు



# హుజురాబాద్‌లో ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి పలు శాఖల అధికారులతో ప్రత్యేక సమావేశం..

సద్దుల బతుకమ్మకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలి..

**జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాతవార్త:** రానున్న సద్దుల బతుకమ్మ, దసరా పండుగలను హుజురాబాద్ మున్సిపాలిటీ పరిధిలో ఘనంగా నిర్వహించాలని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మున్సిపల్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రానున్న కొద్ది రోజుల్లో ఆడపడుచులు నిర్వహించే అతిపెద్ద పండుగ సద్దుల బతుకమ్మ అని, ఈ పండుగలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అధికారులు దగ్గర ఉండి పనులను పర్యవేక్షించి ఆనందోత్సాహాల మధ్య ఘనంగా జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. బతుకమ్మ కేంద్రాల వద్ద మహిళలు ఎలాంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా లైట్లు, మైక్ సెట్లు, నీటి వసతి అన్ని వసతులు కల్పించాలని అధికారులను ఆదేశించారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇళ్లను కేటాయించాలని, అర్హులైన వారందరికి నిష్పక్షపాతంగా కేటాయింపులు జరగాలని, ముందు వరుసలో నిరుపేదలకు కేటాయించాలని ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మున్సిపల్ అధికారులకు సూచించారు. మున్సిపల్ నుండి వార్డు ఆఫీసర్లు బదిలీపై వెళ్లిన ఎక్కడ పరిశుభ్రత, పచ్చదనం కుంటు పడకుడదని, ముందు మాదిరిగానే హుజురాబాద్ అన్నింటిలో ముందు వరుసలో ఉండాలని, హుజురాబాద్‌లో విపరీతంగా కోతుల బెడద ఉందని, గతంలో కోతుల దాడిలో చాలా మంది గాయాపడ్డారని, ఒకరు మృతి చెందారని కౌశిక్‌రెడ్డి గుర్తు చేసారు. కోతుల బెడదను నివారించేందుకు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లానని వాటిపై వెంటనే చర్యలు చేపట్టాలని సూచించారు. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షాలతో జరిగిన విపత్తులో ఆస్తి నష్టాన్ని అంచనా వేయాలని అధికారులను సూచించారు. వర్షాల వల్ల ఇబ్బందులను ఎదుర్కొన్న కుటుంబాల వివరాలు సేకరించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలన్నారు. ఈ వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని, ప్రతి మంగళవారం, శుక్రవారం డ్రైడే నిర్వహించాలని కమీషనర్ సమ్మయ్యను ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఆదేశించారు. హుజురాబాద్‌లో తిరిగి వర్షాలు పడే అవకాశం ఉందని, అధికారులు, పారిశుద్య కార్మికులను ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉంచి, లోతట్టు ప్రాంతాలు మునగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి ప్రకృతి విపత్తునైన ఎదుర్కోనేలా ఉండాలని, లోతట్టు ప్రాంతాలలో అధికారులు తనకు సమాచారం అందించాలన్నారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూసుకోవాల్సిన బాధ్యత అధికారులదేనని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ ఆర్ భూపాల్‌రెడ్డి, ఏఈ నరేష్, మెప్మా ఏడిఎంసి మల్లీశ్వరిలతో పాటు పలువురు అధికారులు, మెప్మా ఆర్పీలు పలువురు పాల్గొన్నారు.



# సింగరేణి మొండివైఖరి, కాలయాపన వల్లే స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించాం

– ఏఐటియుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య
– ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్

గోదావరిఖని, ప్రభాతవార్త:




సింగరేణిలో గుర్తింపు సంఘంగా ఏఐటియుసి గెలిచిన తరువాత గత సంవత్సర కాలంగా రెండు సార్లు డైరెక్టర్ (పా)తో, ఒకసారి సిఅండ్ఎండితో సమావేశాలు జరిగినప్పటికీని ఒప్పుకున్న అంశాలకు కూడా సర్క్యులర్లు జారీ చేయకుండా కాలయాపన చేయడంతో ఏఐటియుసితో శుక్రవారం హైదరాబాద్లోని సింగరేణి భవన్లో జరిగిన స్ట్రక్చర్ సమావేశాన్ని యాజమాన్యం మొండివైఖరికి నిరసనగా బహిష్కరించడం జరిగింది అని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య, ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ తెలిపారు. స్ట్రక్చర్ సమావేశాన్ని బహిష్కరించిన అనంతరం సిపిఐ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఆఫీస్కి వెళ్లి అక్కడ వారు మాట్లాడారు. సింగరేణి యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు ఏర్పాటు చేసిన స్ట్రక్చర్ సమావేశాల్లో ఒప్పుకుని అమలు చేయడం లేదని వారు ఆరోపించారు. ముఖ్యంగా సింగరేణిలో కార్మికుల స్వంత ఇంటి పథకంపై యాజమాన్యం వేసిన కమిటీ ఇంత వరకు ఒక సమావేశం జరుగలేదని, దీనిపై 2009వ సంవత్సరంలో సొంతింటి పథకంపై యాజమాన్యం సర్క్యులర్ ఇచ్చినప్పటికీని ఆనాడు కార్మికులు ఇష్టం పడలేదని, దాన్నే అమలు చేయండి అంటే కాలయాపన చేయడం వలన కార్మిక వర్గం నష్టపోతున్నదని వారు పేర్కొన్నారు. అదేవిధంగా మెడికల్ బోర్డు విషయంలో పది సంవత్సరాలనుండి కొనసాగిన ఆనాడు లేని ఏసీబీ బూచి చూపి బోర్డు ఆపడం యాజమాన్యం చేసిన తప్పు అని, దీన్ని గతంలో లాగా మెడికల్ బోర్డు పెట్టాలని డిమాండ్ చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. సింగరేణిలో 2024–2025 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన వాస్తవ లాభాలు ప్రకటించి అందులో నుండి 35 శాతం వాటా ప్రకటించాలని డిమాండ్ చేయడం జరిగిందని, కానీ యాజమాన్యం ప్రకటించకుండా కాలయాపన చేస్తుందని వారు ఆరోపించారు. అదేవిధంగా ఇన్కమ్ టాక్స్ విషయంలో కోల్ ఇండియా మాదిరిగా పెర్క్స్ పై రికవరీ చేసిన వాటిని రిఫండ్ చేయాలని డిమాండ్ చేయడం జరిగిందని, కానీ సింగరేణి లో లాభాల్లో వాటా ఇస్తున్నాము కాబట్టి ఇవ్వలేమని అంటున్నారని, ఇది సరైన విధానం కాదని చెప్పడం జరిగిందని, కానీ యాజమాన్యం దీనిపై నిర్ణయం తీసుకోకుండా కాలయాపన చేస్తుందని వారు పేర్కొన్నారు. అదేవిధంగా తదితర సమస్యలపై సింగరేణి మొండి వైఖరిని అవలంబిస్తూ కాలయాపన చేస్తుందని అన్నారు. కార్మికుల సమస్యలను దృష్టిలో పెట్టుకొని స్ట్రక్చర్ మీటింగ్ను బహిష్కరించడం జరిగిందని వారు పేర్కొన్నారు. ఇప్పటికైనా యాజమాన్యం కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా ఇంకా కాలయాపన చేస్తే ఏఐటియుసి ఆధ్వర్యంలో సింగరేణి వ్యాప్తంగా ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు. స్ట్రక్చర్ కమిటీ సమావేశాన్ని బహిష్కరించిన వారిలో సింగరేణి లెవెన్ కమిటీ సభ్యులు, గుర్తింపు సంఘం ఏఐటియుసి నాయకులు మిరియాల రంగయ్య, కె.సారయ్య, వై.వి. రావు. కే.వీరభద్రయ్య, ముస్కె సమ్మయ్య, మడ్డి ఎల్లా గౌడ్, వంగ వెంకట్, మోటపలుకుల రమేష్ తదితరులున్నారు.

# పెద్దపల్లి వార్త

## బిజెపి కార్యాలయాన్ని ప్రారంభించిన గుజ్జుల

సుల్తానాబాద్, ప్రభాతవార్త:



భారతీయ జనతా పార్టీ 15 వ వార్డు కార్యాలయాన్ని బిజెపి సీనియర్ నాయకుడు మిట్టపల్లి ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేయగా పెద్దపల్లి మాజీ ఎమ్మెల్యే గుజ్జుల రామకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని జిల్లా అధ్యక్షుడు సంజీవ్ రెడ్డి ,స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా పలువురు బిజెపి నాయకులను ప్రవీణ్ ఘనంగా సన్మానించారు. అనంతరం గుజ్జుల మాట్లాడుతూ రానున్న స్థానిక ఎన్నికలు, మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి శ్రేణులు ఒక సైనికుని లాగా పనిచేయాలని కార్యకర్తలకు సూచించారు. కార్యక్రమంలో బిజెపి నాయకులు మీస అర్జున్ రావు, కడారి అశోక్రావు, లింగారెడ్డి, సౌదరి మహేందర్, కామని రాజేంద్రప్రసాద్, కందుల శ్రీను, రాజు, మాటూరు లత, బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## శ్రీరామవిద్యానికేతన్లో అవగాహన

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని అడ్డగుంటపల్లిలోని శ్రీరామ విద్యానికేతన్లో గోదావరిఖని ఫైర్ సేఫ్టీ ఆఫీసర్ పి. లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో ఫైర్ అవేర్నెస్ ప్రోగ్రాం శుక్రవారం నిర్వహించారు. అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు, గ్యాస్ లీక్ అయినప్పుడు మంటను ఏ విధంగా నియంత్రించాలనే అంశాలపై అవగాహన కల్పించారు. అదేవిధంగా నదిలో మునిగినప్పుడు లైఫ్ బకెట్ ద్వారా ప్రమాదం నుండి ఎలారక్షించవచ్చు అని ప్రాక్టికల్గా అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎల్లప్ప, రమేష్, డిఓపి జి.సురేష్ బాబు, ఎఫ్ఎంఎస్ ఎఫ్. మనోహర్, బి.శ్రీనివాస్, ఏ.రిషికేష్, పాఠశాల హెచ్ఎం సూర్యదేవర జ్యోతి, విద్యార్థులు, స్కౌట్స్ అండ్ గైడ్స్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను, కళాశాలలను పునః నిర్మించాలి

గోదావరిఖని, ప్రభాతవార్త:



శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను, కళాశాలలను పునః నిర్మించాలని ఎఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి రేణికుంట్ల ప్రీతం విజ్ఞప్తి చేశారు. ఎఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో కలెక్టర్ కోయ శ్రీ హర్షకు శుక్రవారం ఆయన వినతి అందజేశారు. జిల్లా కేంద్రంలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలన, కళాశాలలను, సంక్షేమ హాస్టల్స్ను పునఃనిర్మించాలని, అద్దె భవనాలలో ఉంటున్న సంక్షేమ హాస్టల్స్కి సొంత భవనాలను ఏర్పాటు చేయాలని, ప్రభుత్వ విద్యారంగానికి నిధులు కేటాయించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ, అధ్యాపక పోస్టులను భర్తీ చేయాలని కోరారు. ఇంటర్మీడియట్ విద్యార్థులకు మధ్యాహ్న భోజన పథకం అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై కలెక్టర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందని హామీ ఇచ్చారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఐఎస్ఎఫ్ పెద్దపల్లి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ సాయి ఆజాద్, జిల్లా కోశాధికారి ఎల్కపల్లి సురేష్ పాల్గొన్నారు.

## రెండవ రోజు సిఐటియు బ్యాలెట్ ఉద్యమం

గోదావరిఖని, ప్రభాతవార్త:



సింగరేణి కార్మికులకు సొంతిల్లు అమలుపై అభిప్రాయ సేకరణ కోసం సిఐటియు అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన బ్యాలెట్ ఉద్యమం శుక్రవారం రెండవ రోజు కొనసాగింది. సింగరేణి ఆర్జీ 1 ఏరియాలోని జీడికె సిఎస్పి 1, జీడికె 11వ గనిలో కార్మికులు పాల్గొని ఓటు వేశారని తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ ఆర్జీ 1 కార్యదర్శి మెండె శ్రీనివాస్ మాట్లాడుతూ సింగరేణి వ్యాప్తంగా ఆర్జీ 1లో నిర్వహించిన బ్యాలెట్ ఉద్యమంలో కార్మికుల నుంచి పెద్ద ఎత్తున స్పందన లభించిందన్నారు. కార్మికుల అభిప్రాయం మేరకు సింగరేణి యాజమాన్యం, రాష్ట్ర ప్రభుత్వం కలిసి కార్మికుల చిరకాల కోరిక సొంతింటి కల నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్జీ 1 అధ్యక్షులు ఆరెపల్లి రాజమౌళి, ఆసరి మహేష్, బి.రఘువరన్, జంగాపల్లి మల్లేష్, బొగ్గారం శ్రీనివాసరావు, ఇప్పలపల్లి సతీష్ కుమార్, వంగల శివరాం రెడ్డి, పోలేటి నరేష్, జలగం సత్యనారాయణ రావు, రవి ప్రసాద్, మునుకుంట్ల రామన్న, గాండ్ల రమేష్, మహేందర్ రాజు, రమేష్, మామిడి మల్లయ్య, రవీందర్ రెడ్డి, పెద్దపల్లి చంద్రశేఖర్, ముల్కల శ్రీకాంత్, కొమ్మ రమేష్, కర్నవలం రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను సందర్శించిన ఎంఈఓ సరస్వతి

జూలపల్లి, ప్రభాతవార్త:



జూలపల్లి మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో గణితశాస్త్రం పైన, తెలుకుంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సాంఘికశాస్త్రం పైన రెండు కాంప్లెక్స్ లలో స్కూల్ కాంప్లెక్స్ సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఈ సమావేశాన్ని జూలపల్లి ఎంఈఓ కే.సరస్వతి సందర్శించారు. ఈసందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ గణిత, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు తగు సలహాలు, సూచనలు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆర్పీలు గణితం, సాంఘిక శాస్త్రంలో విద్యార్థులకు అర్థమయ్యే విధంగాబోధనావిధానాన్ని గురించిఉపాధ్యాయులకు శిక్షణఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో 4 మండలాలు సుల్తానాబాద్, జూలపల్లి, ఎలిగేడు, ధర్మారం మండలాల గణిత, సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు, జడ్పీహెచ్ఎస్ తెలుకుంట ప్రధానోపాధ్యాయులు కే.రవీందర్, జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల జూలపల్లి ప్రధానోపాధ్యాయులు ఎస్.లక్ష్మణ్ పాల్గొన్నారు.

## బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షునికి ఘన స్వాగతం


పెద్దపల్లి, ప్రభాతవార్త:



బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఎన్నికై మొదటి సారి పెద్దపల్లికి వచ్చిన వెరబెల్లి రఘునాథ్కు బిజెపి పట్టణ, మండల అధ్యక్షులు పెంజర్ల రాకేష్, వేల్పుల రమేష్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు శుక్రవారం ఘన స్వాగతం పలికారు. పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని కమాన్ చౌరస్తా వద్ద బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వెరబెల్లి రఘునాథ్కు గజమాలవేసి స్వాగతించారు. అనంతరం శాలువాలు కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు తంగెడ రాజేశ్వర్రావు, చిలారపు పర్వతాలు, పోల్సాని సంపత్రావు, కారంగుల శ్రీనివాస్, చిలువేరు సంపత్ కుమార్, కావేటి రాజగోపాల్, మేకల శ్రీనివాస్, శంకర్, శ్రీకాంత్, ఉప్పు కిరణ్, గుడ్ల సతీష్, సురేందర్, ఉమేష్, జి.సతీష్, శ్రీనివాస్, గుర్రాల రాజేశం, కుశన వేణి మధుకర్, పూదరి హరీష్, బి.కుమార్, అంజి, పోగుల రాజు, పంపాటి శ్రీకాంత్, పూరెల్ల రాజేశం, శ్రీధర్ తదితరులున్నారు.

## వృత్తి విద్యా కోర్సుల్లో శిక్షణ పొందిన మహిళలకు పరీక్షలు

యైటింక్లయిన్కాలనీ, ప్రభాతవార్త:



సింగరేణి ఆర్జీ 2 సేవా సమితి ఆధ్వర్యంలో ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయ్ వారిచే వృత్తి విద్యా కోర్సుల్లో 202425కు గాను శిక్షణ పొందిన మహిళలకు యైటింక్లయిన్కాలనీలోని సింగరేణి హైస్కూల్లో పరీక్షలు నిర్వహించారు. ఏరియా అధికార ప్రతినిధి, డిజిఎం పర్సనల్ పి.అరవింద రావు పరీక్షలను ప్రారంభించారు. ఇందులో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికేట్లను అందజేయడం జరుగుతుందని తెలిపారు. 168 మంది శిక్షణ పొందగా, అందులో 111 మంది పరీక్షలకు హాజరయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగరేణి హైస్కూల్ హెడ్ మాస్టర్ సుందర్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ ఎస్.సాధన్, ఖాదీ గ్రామోద్యోగ్ శివ కుమార్ పాల్గొన్నారు.

# బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు.. చీకటి స్నేహం చేస్తున్నాయి..

వారిని ఇక ప్రజలు నమ్మరు..
కాంగ్రెస్ నేత ప్రణవ్ బాబు




**జమ్మికుంటహుజూరాబాద్,ప్రభాతవార్త:** రాష్ట్రంలో భారతీయ జనతాపార్టీ, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గల్లీలో లొల్లి, ఢిల్లీలో చీకటి స్నేహాలు చేస్తూ, రాష్ట్ర ప్రజలను అనునిత్యం మోసం చేస్తున్నారని ఇక వారిని రాష్ట్రప్రజలు నమ్మే ప్రసక్తేలేదని వారి రంగు ఎప్పుడో బయట పడిందని, హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్‌రెడ్డి తన స్థాయిని మించి ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నాడని ఇప్పటికైన అసత్య ఆరోపణలు, అనుచిత వ్యాఖ్యలు మానుకోవాలని లేనిపక్షంలో తగిన పలితం చవిచూడవల్సి వస్తుందని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ తీవ్రంగా దుయ్యబట్టారు. కౌశిక్‌రెడ్డి ఏ పార్టీలో ఉంటే.. ఆ పార్టీ గొడుగు పట్టుకుని కాలం వెల్లదీస్తాడని, రంగులు మారుస్తాడని హుజురాబాద్ ప్రజలకు జగమెరిగిన విషయమన్నారు. 10 సంవత్సరాల బిఆర్ఎస్ పార్టీది స్కాంల ప్రభుత్వమని, నేడు రాష్ట్రంలో పాలిస్తున్నది ప్రజాప్రభుత్వమని ఒడితల ప్రణవ్ విలేకరుల సమావేశంలో వాడిగా, వేడిగా మాట్లాడారు. బిజెపి పార్టీకి, బిఆర్ఎస్ పార్టీకి అనేక అంతర్గత ఒప్పందాలు ఉన్నాయని, సాక్షత్తు మాజీ సిఎం కేసిఆర్ కుమార్తె, మాజీ ఎంపి కవిత బహిరంగంగా వెల్లడించిన విషయాన్ని ప్రణవ్ గుర్తు చేసారు. ఆ పార్టీలో పూటకోమాట.. గడియకో స్కాం, ఆ కుటుంబమే అస్తవ్యవస్థమై రాజకీయంగా పతనమైన ఇంక ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డి ఉనికిని కాపాడుకోవడానికి తన రాజకీయ పబ్బం గడుపు కోవడానికి అసత్యపు ఆరోపణలు చేస్తున్నారని ఆయన అన్నారు. కవిత లిక్కర్ స్కాం కేసులో బిజెపి ఎంపి సిఎం రమేష్ ఇంటికి కేటిఆర్ వెళ్లి బిఆర్ఎస్ పార్టీని బిజెపిలో విలీనం చేయడానికి సుముకంగా ఉన్నట్లు చెప్పిన వీడియో సాక్షంగా ఆయన తెలిపారని ఆ సంఘటన గురించి ఇంత వరకు బిఆర్ఎస్ నాయకులు సమాధానం చెప్పలేకపోయారని ప్రణవ్ బాబు ఎద్దేవ చేసారు. ఏ రాజకీయ నాయకుడైన, ఎప్పుడు ఎదుటివారి గురించి మాట్లాడే ముందు ఒక్కసారి తన గురించి ఆలోచించుకోవాలని ప్రణవ్ సూచించారు. బిఆర్ఎస్ పార్టీ ఆ ప్రభుత్వం అప్పుడు స్కాంలు, ఆవినీతి రాజ్యమేలిందని, వారికి ఉన్న గుణాలను ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంపై రుద్ది లబ్దిపొందుదామని చేస్తున్న కుట్రలను ప్రజలు నమ్మరన్నారు. అప్పుడు ఆ ప్రభుత్వం స్కాంలు చేస్తే.. ఇప్పుడు ప్రజాప్రభుత్వం ప్రజలకు స్కీంలు పంపిణీ చేస్తుందన్నారు. వసూళ్లకు పాల్పడే చరిత్ర ఎవరిదో.. హుజురాబాద్ నియోజకవర్గ ప్రజలకు బాగా తెలుసునని, పలు గ్రామాలలోని అప్పటి కాంగ్రెస్ పార్టీ వారి ద్వితీయశ్రేణి నేతల వద్ద ఆయన వసూలు చేసిన సొమ్ము ఈ నియోజకవర్గ ప్రజలకు తెలుసునని ప్రణవ్ అన్నారు. ఆ మసిమరకల నుండి తప్పించుకోవడానికి కౌశిక్‌రెడ్డి ప్రజలను ఎంత నమ్మించాలని ప్రయత్నం చేసిన ఆ రంగు ఈ జన్మకు పోదని, చరిత్రలో మిగిలిపోతుందని ప్రణవ్ బాబు దుయ్యబట్టారు. రాష్ట్రంలో, జిల్లాలో, నియోజకవర్గంలో యూరియా కొరత ప్రధాన కారణం భారతీయ జనతా పార్టీ కేంద్ర ప్రభుత్వం, కాంగ్రెస్ ప్రభుత్వంపై చూపిస్తున్న సవతి తల్లి ప్రేమ అని, ఆ కుతంత్రాలతోనే కొంతమేరకు యూరియా కొరత ఏర్పడిందని, రైతులు అధైర్య పడవద్దని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు కేంద్రానికి వెళ్లి బిజెపి పెద్దలతో మాట్లాడడం జరిగిందని, సరిపడ యూరియా వస్తున్నదని, సకాలంలో యూరియా అందిస్తామని ప్రణవ్‌బాబు నియోజకవర్గ రైతాంగానికి భరోసా ఇచ్చారు. అవగాహన లేకుండా యూరియా కోసం కౌశిక్‌రెడ్డి తప్పుడు మాటలు మాట్లాడుతున్నారని ఆయన అవగాహన లేదని దీనితో నిదర్శనం అవుతందని ప్రణవ్ ఎద్దేవ చేసారు. యూరియా కొరత ఇక ఉండదని ఆయన రైతులకు అభయం ఇచ్చారు. ఆయన వెంట కమలాపూర్ కాంగ్రెస్ పార్టీ రైతు నాయకులు శ్రీనివాసరావు, కొల్గూరి కిరణ్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు నేరెళ్ల మహేందర్, సొల్లు బాబు, హనుమాన్ దేవస్థానం చైర్మన్ కొలిపాక శంకర్, ఖాజీపేట శ్రీనివాస్, గూడూరి స్వామిరెడ్డి, వేముల పుష్పలత, యండి ఇమ్రాన్‌లతో పాటు పలువురు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కోరపల్లిలో ఉచిత వైద్య శిబిరం

***జమ్మికుంట రూరల్, ప్రభాత వార్త:***

జమ్మికుంట మండలం వావిలాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని కోరపల్లి గ్రామంలో డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు పర్యవేక్షణలో డాక్టర్ బిందు ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో 65 మంది గ్రామస్తులకి వైద్య పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ చేశారు. 8 మంది జ్వర పీడితులకు రక్త నమూనాలను సేకరించి, వ్యాధి నిర్ధారణ పరీక్షల నిమిత్తం ల్యాబ్ కి పంపించారు. ఈ వైద్య శిబిరానికి వచ్చిన ప్రజలకు అసంక్రామిత వ్యాధులు రక్త పోటు, మధుమేహం పరీక్షలు నిర్వహించి అవసరం ఉన్న వారికి మందులు అందజేశారు. ఈ సందర్భంగా డిప్యూటి డిఎంహెచ్ఓ డాక్టర్ చందు మాట్లాడుతూ ప్రజలకి సీజనల్ వ్యాధులు మలేరియా, డెంగీ, చికెన్ గున్య మొదలగు వ్యాధులు వ్యాపించు విధానం, వ్యాధి లక్షణాలు, తీసుకోవలసిన జాగ్రత్తల గురించి క్లుప్తంగా వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, డ్రై డే ల పై అవగాహన కల్పించారు. దోమల నివారణ, అవి కుట్టకుండా తీసుకోవలసిన




జాగ్రత్తలను ప్రజలకి అవగాహన కల్పించారు. అదే విధంగా జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల బాలురులో డాక్టర్ మహోన్నత పటేల్ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించడం జరిగింది. చిన్న చిన్న ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 32 మందికి వైద్య పరీక్షలు నిర్వహించి అవసరం మేరకు మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడివో విజయ్ కుమార్, డాక్టర్ బిందు, హెల్త్ ఎడ్యుకేటర్స్ పంజాల ప్రతాప్ గౌడ్, మోహన్ రెడ్డి, హెల్త్ సూపర్ వైజర్ సదానందం, హెల్త్ అసిస్టెంట్ నరేందర్, ఏఎన్ఎంలు మంజుల, రజిత, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి

-- సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** పంచాయతీ కార్మికుల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని, లేదంటే డిపిఓ కార్యాలయాన్ని ముట్టడిస్తామని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి కొప్పుల శంకర్ అన్నారు. తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధం, జమ్మికుంట మండల జనరల్ బాడీ సమావేశం పాత వ్యవసాయం మార్కెట్ ఆవరణలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన కొప్పుల శంకర్ మాట్లాడుతూ... ప్రభుత్వాలు మారుతున్న, పాలకులు మారుతున్న పంచాయతీ కార్మికుల బ్రతుకులు మాత్రం మారడం లేదని, ప్రతి రెండు, మూడు నెలలకు ఒకసారి వేతనాలు చెల్లిస్తే పంచాయతీ కార్మికుల కుటుంబాలు ఎలా పోషించుకుంటారని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. జూలై, ఆగస్టు నెలల పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలని, ప్రతి కార్మికుడికి రెండు జతల బట్టలు, కొబ్బరి నూనె, సబ్బులు, బ్లౌజులు, బూట్లు తదితర పరికరాలను అందించాలని ఆయన డిమాండ్ చేశారు. లేనట్లయితే జిల్లా వ్యాప్తంగా ఉన్న కార్మికులందరని ఐక్యం చేసి జిల్లా పంచాయతీ అధికారి కార్యాలయం ముట్టడిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ మండల అధ్యక్షులు ఎండిగా రవీందర్ రావు, లద్దలూరు కుమార్, మ్యాకమల్ల రాము, సారయ్య ఆసాల, రవి, సంపత్, శ్రీనివాస్, ఉమా, భద్రయ్య మధుకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ వాడకాన్ని నిర్మూలించాలి

-- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్



**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:** జమ్మికుంట మున్సిపాలిటీ ప్లాస్టిక్ నిర్మూలనకు మహిళలు ముందడుగు వేస్తే సంపూర్ణంగా నిర్మూలించవచ్చని మున్సిపల్ కమిషనర్ అన్నారు. శుక్రవారం జీవన జ్యోతి పట్టణ సమాఖ్య సమావేశానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ ఆయాజ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంలో మహిళలు మీరు తీసుకొనే లోన్ తో ఆర్థికంగా ఎదగాలని, మహిళ సంఘాలలో ఉన్న సంఘ సభ్యులకు జ్యూట్ బ్యాగ్స్ అందించామని, మహిళలు కూరగాయలకు, ఎటువంటి షాపింగ్ లకు వెళ్లినప్పుడు వాటినే ఉపయోగించాలని, ప్లాస్టిక్ కవర్లను పూర్తిగా నిర్మూలించాలని ఆయన సూచించారు. మహిళలు సంఘం నుండి తీసుకొనే లోన్ ఇప్పటి వరకు 20 లక్షలు, అది కోటి రూపాయల వరకు తీసుకోవాలని, మహిళలు ఆ లోన్ తో ఆర్థికంగా వారి కాళ్లపై వారు నిలబడే స్థాయికి ఎదగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఈ శ్రీకాంత్, జీవన జ్యోతి పట్టణ సమాఖ్య అధ్యక్షురాలు రాణి, కార్యదర్శి మౌనిక, కోశాధికారి గీత, సిఎల్ ఆర్పిలు జ్యోతి, మంజుల, టిఎల్ఎఫ్ఆర్పి సరళ తో పాటు సమాఖ్య అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# చొప్పదండి వార్త



## కొండగట్టు అంజన్న సన్నిధిలో అడిషనల్ కలెక్టర్ పూజలు

మల్యాల, ప్రభాతవార్త



జగిత్యాల జిల్లా అడిషనల్ కలెక్టర్ గా (స్థానిక సంస్థలు)బాధ్యతలు చేపట్టిన బుర్ర రాజా గౌడ్ శుక్రవారం పరమక పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకున్నారు, ఈ సందర్భంగా ఆలయ అర్చకులు సాంప్రదాయ రీతిలో ఆయనకు స్వాగతం పలికి ఆలయంలో శ్రీ స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు, అనంతరం తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు, కార్యక్రమంలో మల్యాల ఎంపీడీవో స్వాతి, మండలం పంచాయతీ అధికారి ప్రవీణ్ కుమార్, గిర్ధవార్ తిరుపతి, ముత్యంపేట పంచాయతీ కార్యదర్శి స్వప్న, పాల్గొన్నారు

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కమలాపూర్, ప్రభాత వార్త:

కమలాపూర్ మండలంలో శనిగరం విద్యుత్ సబ్ స్టేషన్ మెయింటెనెన్స్, 33 కెవి పెద్ద లైన్ లో కరెంటు తీగలకు అంతరాయం కలిగిస్తున్న చెట్లను కొట్టుతుండడంతో కరెంటు అంతరాయం ఏర్పడుతోంది. శనిగరం సబ్ స్టేషన్ పరిధిలోని శనిగరం, గోపాల్ పూర్, నేరెళ్ల, లక్ష్మిపురం గ్రామాలు, గూనిపర్తి సబ్ స్టేషన్ పరిధిలోని గూనిపర్తి, శ్రీరాములపల్లి, అంబాల గ్రామాలకు నేడు ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని, విద్యుత్ వినియోగదారులంతా ఈ విషయాన్ని గమనించి సహకరించగలరని కమలాపూర్ విద్యుత్ శాఖ ఏఈ రాములు ఒక ప్రకటనలో తెలిపారు.

## మాదన్నపేటలో బస్సు సౌకర్యం కోసం మహిళల ఆందోళన

కమలాపూర్, ప్రభాత వార్త:



కమలాపూర్ మండలం మాదన్నపేట గ్రామానికి చెందిన మహిళలు తమ గ్రామానికి సరైన బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ మాదన్నపేట గ్రామ శివాలయం చౌరస్తాలో రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. అంబాల నుండి పరకాల - హన్మకొండ రూట్ లో వెళ్లే బస్సులు కంఠత్మకూర్ వాగు వస్తున్నందున వయా మాదన్నపేట గ్రామం మీదుగా నడుస్తున్నాయి. వాటిని అడ్డుకొని తమ గ్రామానికి పూర్తిస్థాయిలో బస్సు సర్వీస్ కావాలని మహిళలు, ఆందోళనకారులు పట్టుబట్టారు. దీంతో వారు రోడ్డుపై కూర్చుని నిరసన తెలిపారు. ఆర్టీసీ అధికారులు, కమలాపూర్ పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని వారం లోపు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో మహిళలు ధర్నాను విరమించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ మేకల పద్మ, పల్లె రమాదేవి, డి. రజిత, బిసి సంఘం మండల అధ్యక్షులు కత్తి రమేష్, రాజమహ్మద్, మహిళా సంఘాల సభ్యులు రాధ, సుగుణ, స్వప్న, రాజమ్మ, మాలతి తదితరులు పాల్గొన్నారు.

# కొనరావుపేట మండల బిఆర్ఎస్‌కు ఎదురు దెబ్బ

### -కాంగ్రెస్ గూటికి ఫ్యాక్స్ చైర్మన్

ప్రభాతవార్త కొనరావుపేట:

కొనరావుపేట మండల ప్రాథమిక వ్యవసాయ కమిటీ ఛైర్మన్ బిఆర్ఎస్ సీనియర్ నాయకులు, మాజీ జడ్పీటీసీ బండ నర్సయ్య,వట్టిమల్ల మాజీ సర్పంచ్,మాజీ ఎంపీటీసీ దర్శనాల శంకరయ్య తదితరులతో బి ఆర్ ఎస్ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరగా రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ వారిని కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలో ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఫ్యాక్స్ ఛైర్మన్ బండ నర్సయ్య మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,బీసీ బిడ్డ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో రాష్ట్రంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందన్నారురాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ వేములవాడ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో తీసుకెళ్తున్నాడని వారి నాయకత్వంలో పని చేస్తూ ముందుకు పోతామన్నారు ఈ సందర్భంగా కొనరావుపేట మార్కెట్ కమిటీ ఛైర్మన్ కచ్చకాయల ఎల్లయ్య, కాంగ్రెస్ జిల్లా నాయకుడు కేతిరెడ్డి జగన్మోహన్ రెడ్డి. మండల అధ్యక్షుడు ఫిరోజ్ పాషా, పలువురు కాంగ్రెస్ నాయకులు ఉన్నారు.



## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ చిత్రపటానికి పాలాభిషేకం

రుద్రంగి ప్రభాత వార్త:



రుద్రంగి మండలకేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల అభివృద్ధి కొరకై 36 లక్షల 90 వేల నిధులు అలాగే కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాల అభివృద్ధి కొరకై 8 లక్షల నిధులు మంజూరు చేసిన సందర్భంగా విద్యార్థులు కృతజ్ఞతతో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రుద్రంగి లో ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించి వైద్య రంగాన్ని అలాగే కళాశాల పాఠశాలల అభివృద్ధి కి నిధులు మంజూరు చేస్తూ విద్య రంగాన్ని ముందుకు తీసుకెళ్తున్న ఘనత ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కే దక్కిందని అన్నారు. విద్య, వైద్య రంగాలతో పాటు గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపిస్తే రుద్రంగి మరింత అభివృద్ధి పథంలో ముందుకు వెళ్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చెర్మెన్ చెలుకల తిరుపతి, మాజీ జెడ్పీటీసీ గట్ల మీనయ్య, గ్రామశాఖ అధ్యక్షుడు సామ మోహన్ రెడ్డి, నాయకులు తర్రె మనోహర్, గడ్డం శ్రీనివాస్, గండి నారాయణ, ఎర్రం గంగనర్సయ్య, తర్రె లింగం, అభిలాష్ , అరవింద్ ,కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీవో

### -చిన్నారులకుఅన్నప్రాసన





చందుర్తి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

చందుర్తి మండలం మర్రిగడ్డ గ్రామంలో అంగన్వాడీ కేంద్రాన్ని శుక్రవారం ఎంపీడీవో రాధ ఆకస్మికంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా కేంద్రంలో చిన్నారుల హాజరు రిజిస్టర్లు, ఆహార నిల్వల రిజిస్టర్ తదితర వాటిని పరిశీలించారు, అంగన్వాడి కేంద్రంలో ఆరోగ్య లక్ష్మి ద్వారా అంది స్తున్న భోజనాన్ని ప్రత్యేకంగా తనిఖీ చేశారు, ఈ సందర్భంగా ఎంపిడిఓ రాధ మాట్లాడుతూ గర్భిణీలకు బాలింతలకు నాణ్యమైన రుచికరమైన భోజ నాన్ని అందించాలన్నారు. అనంతరం చిన్నారులకు అన్నప్రాసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి కవిత, అంగన్వాడి ఉపాధ్యాయురాలు విజయ పిల్లల తల్లులు పాల్గొన్నారు.

## రైతు వేదికలో షార్ట్ సర్క్యూట్

### -తప్పిన పెనుప్రమాదం

ప్రభాతవార్త కొనరావుపేట:

కొనరావుపేట మండలం నిజామాబాద్ రైతువేదికలో యూరియా పంపిణీ చేస్తున్న క్రమంలో షార్ట్ సర్క్యూట్ జరిగి మంటలు చెరవేగాయి కరెంటు బోర్డులో ఒక్కసారిగా మంటలు చెరగడంతో రైతులు అధికారులు ఆందోళన గురయ్యారు. వెంటనే స్పందిం చిన అధికారులు రైతులు మంటలు ఆర్పి వేయడంతో ప్రమాదం పెద్ద ప్రమాదం తప్పింది ఓ పక్క రైతులు యూరియా కోసం ఇబ్బందులు పడుతుంటే షార్ట్ సర్క్యూట్ వలన రైతులకు ప్రమాదం తప్పిందని ఊపిరి పీల్చుకున్నారు.

## యూరియా కోసం రైతుల పడిగాపులు

### -పోలీసుల బందబోస్తు మధ్య యూరియా పంపిణీ

ప్రభాతవార్త కొనరావుపేట:



యూరియా కోసం ఉదయం నుండి రాత్రి వరకు రైతులు పడిగాపులు కాస్తున్నారు శుక్రవారం పోలీస్ బందబస్తు మధ్య యూరియాను పంపిణీ చేశారు. కొనరావుపేట మండలం నిజామాబాద్ సుద్దాల గ్రామాల్లో యూరియా వచ్చిందని తెలుసుకున్న రైతులు ఉదయం 6గంటల నుండి బారులుతీరారు. సాయంత్రం వరకు కూడా వేచి ఉన్నప్పటికీ కొంతమంది రైతులకు యూరియా దొరకకపోవడంతో నిరాశతో వెళ్లారు. యూరియా కోసం తిప్పలు తప్పడం లేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అధికారులు స్పందించి యూరియా కొరత లేకుండా చూడాలని రైతులు కోరుతున్నారు.

## బిఆర్ఎస్ పార్టీని వీడిన వాళ్లతో నష్టం లేదు

ప్రభాతవార్త కొనరావుపేట:



కొనరావుపేట మండలంలో బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరిన వారితో పార్టీకి ఏ నష్టం లేదని బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మల్యాల దేవయ్య.సెస్ వైస్ చైర్మన్ దేవరకొండ తిరుపతి అన్నారు కొనరావుపేట మండలం మల్కాపేట గ్రామంలో శుక్రవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కొనరావుపేట సింగిల్ విండో చైర్మన్ బండ నర్సయ్యతో పాటు పలువురు బి ఆర్ ఎస్ నాయకులు పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరారని వారితో పార్టీకి ఏ నష్టం లేదని అన్నారు. బి ఆర్ ఎస్ పార్టీలో ఉండి పలు పదవులు పొందారని ఆరోపించారు. వెంటనే ఆయన సింగిల్ విండో అధ్యక్ష పదవికి రాజీనామా చేయాలని ఇలాంటి బి ఆర్ ఎస్ పార్టీ ద్రోహులు వెంటనే పార్టీని వెళ్లాలని వారు డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో గోవు పరశు రాములు, బొజ్జ మల్లేశం యూత్ అధ్యక్షులు శివ తేజ రావు ప్రతాప్ రెడ్డి,నాగులరాజు,పరశురాములుగౌడ్, ప్రతాపరెడ్డి గోపి రావు శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

# వేములవాడ వార్త

## పౌరుడికి పవిత్రమైన హక్కు ఓటు హక్కు

### -నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు నవీన్

చందుర్తి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:



ప్రజాస్వామ్య దేశంలో ప్రతి పౌరుడికి ఓటు హక్కు పవిత్రమైనదని వేములవాడ నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు న్యాత నవీన్( లడ్డు) అన్నారు. చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో పదవ వార్డులో శుక్రవారం ఓట్ చోర్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నవీన్ మాట్లాడుతూ కాంగ్రెస్ అధినేత రాహుల్ గాంధీ ఆలోచన మేరకు తెలంగాణ రాష్ట్ర యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెక్కిడి శివ చరణ్‌రెడ్డి ఆదేశాల మేరకు వేములవాడ నియోజకవర్గ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నాయకత్వంలో చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో 10 వార్డులో ఓట్ చోర్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగిందన్నారు, ప్రజాస్వామ్యంలో ప్రతి పౌరుడి ఓటు ఒక పవిత్రమైన హక్కుఅని ఆ ఓటు చోరీ చేయడం అనేది ప్రజాస్వామ్యంపై నేరం. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఓట్ చోర్ ఉద్యమంలో భాగంగా ప్రజలకు ఓటు హక్కు విలువలను గుర్తుచేయడం, ఓ టు చోరీ జరుగుతున్న దేశాలను రాష్ట్రాలను గ్రామాలను బూత్ స్థాయిలో గుర్తించి నిరోధించాలని సూచించడం జరుగుతుందన్నారు, దేశంలో జరుగుతున్న ఎలక్షన్ కమిషన్, బీజేపీ పార్టీలు కుమ్మక్కై లక్షలాది ఓట్లను చోరీ చేసి గత ఎన్నికల్లో గెలిచారని విమర్శించారు ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ నాయకులు పల్లపు ఇసాక్, మర్రిపల్లి సుమన్ వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## పిడుగుపాటుకు విద్యుత్తు స్టార్టర్ దగ్ధం

చందుర్తి సెప్టెంబర్ 12 ప్రభాతవార్త:

చందుర్తి మండలం బండపల్లి గ్రామంలో గడ్డం ( నడిపి) లక్ష్మారెడ్డి పంట చేనులో గురువారం వేసిన పిడుగు పాటుకు విద్యుత్ స్టార్టర్ కాలిపోయింది, అలాగే ప్రక్కన ఉన్న అరటి చెట్టుపై పిడుగు వేయడంతో అరటి చెట్టు కూడా దగ్ధమైంది, శుక్రవారం ఉదయం వ్యవసాయ బావి వద్దకు వెళ్లిన రైతు లక్ష్మారెడ్డి కి పిడుగు వేసిన దృశ్యం కనపడింది,పిడుగు వేసిన సమయంలో రైతులు వ్యవసాయ క్షేత్రంలో లేకపోవడంతో పెద్ద ప్రమాదం తప్పింది.

## షుగర్ ఫ్యాక్టరీని పున ప్రారంభిస్తాం

### మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

ముత్యంపేట షుగర్ ఫ్యాక్టరీని త్వరలోనే ప్రారంభిస్తామని కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం కట్టుబడి ఉన్నదని మాజీ మంత్రి జీవన్ రెడ్డి పేర్కొన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలోని ఇందిరా భవన్ లో మాజీ మంత్రి వర్యులు జీవన్ రెడ్డి, జువ్వాడి కృష్ణ రావు తో కలిసి శుక్రవారంవిలేకరుల సమావేశం నిర్వహించారుఈ సందర్భంగా జీవన్ రెడ్డి మాట్లాడుతూవారికి ప్రత్యామ్నాయంగా చెరుకు సాగు రైతులు చేయడం చాలా మంచిది అన్నారునిజాం చెక్కర కర్మాగారం కు అనుగుణంగా చెరుకు సాగు చేపట్టాలన్నారు.వాణిజ్యపరంగా చెరుకు సాగు రైతులకు లాభసాటి గా ఉండేది అన్నారుచక్కర ఫ్యాక్టరీ నిర్వహణలో అలసత్వంతో టీడీపీ పాలనలో 51 శాతం ప్రైవేట్ పరం చేశారు. బీ ఆర్ ఎస్ పాలనలో పూర్తిగా మూసి వేశారు అన్నారురాజకీయాలకు అతీతంగా చెరుకు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ పై ఉద్యమించామని పేర్కొన్నారు.వై ఎస్ రాజశేఖర్ రెడ్డి నిజాం చెక్కర్ కర్మాగారం రత్నాకర్‌రావు ఆధ్వర్యంలో కమిటీ వేశారు.ప్రభుత్వపరంగా నిర్వ హించాలని నివేదిక సైతం అందజేశారు. అన్నారుతెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత నిజాం చెక్కర కర్మాగారం తెరుచుకుంటుందని భావిస్తే, కర్మాగారమే మూతపడింది. అన్నారుపదేళ్ల బీ ఆర్ ఎస్ పాలనలో చక్కర కర్మాగారం కోసం ఒక్క రూపాయి కూడా ఇవ్వకమసి వేశారన్నారుకాంగ్రెస్ పార్టీ పీసీ సి అధ్యక్షుడిగా మూతపడిన నిజాం చెక్కర కర్మాగారాని రేవంత్ రెడ్డి సందర్శించి, చక్కర కర్మాగారం పునః ప్రారంభిస్తామని హామీ ఇచ్చారన్నారు.మూతపడిన ఫ్యాక్టరీలు పునః ప్రారంభించాల్సిన బాధ్యకేంద్ర ప్రభుత్వం పై ఉంది అన్నారు. పొలాస నందయ్య చల్ గల్ రాజేందర్ రాధా కిషన్ రావు దుర్గయ్య ధర రమేష్ బాబు సురేందర్ గాజుల రాజేందర్ స్వామి రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మంథని వార్త

## ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణ సద్వినియోగం చేసుకోండి

**ఆర్.జి3 సేవా అధ్యక్షురాలు**

**రామగిరి, ప్రభాతవార్త:**



సింగరేణి సేవా సమితి ద్వారా వివిధ నైపుణ్యాభివృద్ధి కోర్సులలో నిరుద్యోగ మహిళలకు ఇస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలని రామగుండం3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాల సేవా అధ్యక్షురాలు ఎన్. అలివేణి సుధాకరరావు అన్నారు. 2024-25ఆర్థిక సంవత్సరంలో రామగుండం3,అడ్రియాల ప్రాజెక్ట్ ఏరియాలలోని సింగరేణి సేవా సమితి ఆధ్వర్యంలో సెంటినరీ కాలనీ, రత్నాపూర్, ఆదివారం పేట, లాద్నాపూర్ గ్రామాలలో నిర్వహించినటువంటి టైలరింగ్, మగ్గం వర్క్స్, ఫ్యాషన్ డిజైనింగ్, బ్యూటీషియన్ కోర్సులలో శిక్షణ పొందిన మహిళలకు తెలంగాణ ఖాదీ గ్రామోద్యోగ్ మహా విద్యాలయం, హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కమ్యూనిటీ హాల్ నందు 183 మంది శిక్షణ పొందిన మహిళలకు రాత పరీక్ష నిర్వహించడం జరిగింది. రాత పరీక్ష కు హాజరైన



అభ్యర్థులకు ప్రశ్న పత్రాలను అందజేసి ప్రారంభించారు. తదుపరి పరీక్షలను రామగుండం3 సేవా అధ్యక్షురాలు అలివేణి సుధాకరరావు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సేవా సమితి ద్వారా వివిధ విభాగాలలో నిర్వహించిన ఉచిత నైపుణ్యాభివృద్ధి శిక్షణకు హాజరైన వారు శిక్షణకే పరిమితం కాకుండా రోజూ సాధన చేసి ప్రస్తుతం ఉన్న మార్కెట్ లో పోటీ పడే విధంగా మరింత నైపుణ్యాన్ని సంపాదించాలన్నారు. అంతేకాకుండా కొంతమంది ఒక యూనిట్ గా ఏర్పడి మార్కెట్ అవసరాలకు అనుగుణంగా ఉత్పత్తులు తయారుచేసి ఆర్థికంగా బలపడాలన్నారు. భవిష్యత్తులో కూడా సింగరేణి సంస్థ ఉద్యోగుల కుటుంబ సభ్యులతో పాటు పరిసర గ్రామాల నిరుద్యోగ యువత కోసం ఎన్నో నైపుణాభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ విభాగాధిపతి బి.సుదర్శనం, కోఆర్డినేటింగ్ ఆఫీసర్ పి.రాజేశం, హైదరాబాద్ విభాగం సింగరేణి సేవా సమితి కోఆర్డినేటర్ డి.ఎస్.శివకుమార్, ఖాదీ గ్రామోద్యోగ్ ప్రతినిధి రాజశేఖర్, సేవా కార్యదర్శి ఆర్.ఉమదేవి, సంయుక్త కార్యదర్శి బి.అరుణ తో పాటు పర్సనల్ విభాగం సిబ్బంది, సేవా సభ్యులు, శిక్షకులు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబాలకు నిత్యవసర సరుకుల అందజేత

**ముత్తారం, ప్రభాతవార్త:**



సింగరేణి ఓసిపి 2లో ఈపి ఆపరేటర్గా పని చేస్తున్న వీరగోని సంతోష్ తన కూతురు వీరగోని వర్షిణి పుట్టిన రోజు సందర్భంగా ముత్తారం మండలం మచ్చుపేట గ్రామానికి చెందిన రెండు నిరుపేద కుటుంబాలకు శుక్రవారం సింగరేణి యువ బలగం ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. జన్మదిన వేడుకలను ఆడంబరంగా నిర్వహించకుండా ఇలాంటి సేవా కార్యక్రమాలు చేపట్టడం మంచి శుభపరిణామమని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి యువ బలగం సభ్యులు బోయినపల్లి శ్రీకాంత్ రావు, బుడిగే క్రాంతి, గండి శ్రీనివాస్, మంద సురేష్, అంబటి చిరంజీవి, బొడ్డు వినయ్, సతీష్, ప్రదీప్, మచ్చుపేటగ్రామస్తులు దుండె రాజేందర్, గొర్ల కుమార్, తిరుమల రాజు, తాడూరి నారాయణ, అంజయ్య తదితరులున్నారు.

## జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం కోశాధికారిగా రావికంటి రేణు

**మంథని ,ప్రభాతవార్త:**



పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం కోశాధికారిగా మంథని పట్టణానికి చెందిన రావికంటి రేణుక నియామకమయ్యారు. ఈ మేరకు పెద్దపల్లి జిల్లా ఆర్య వైశ్యసంఘం ప్రధాన కార్యదర్శి అల్లంకి లింగమూర్తి నియామకపు ఉత్తర్వులను శుక్రవారం జారీ చేశారు. గతంలో రేణుక సంఘానికి చేసిన సేవలను గుర్తించి వారి అనుభవాలను దృష్టిలో పెట్టుకొని పెద్దపెల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు నలమాసు ప్రభాకర్ అనుమతితో జిల్లా మహిళా సంఘానికి సేవలందించడం కొరకు నియమించడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా రావికంటి రేణుక మాట్లాడుతూ తన సేవలను గుర్తించి జిల్లా కోశాధికారిగా నియమించిన ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు నలమాసు ప్రభాకర్ కు, నా నియామకానికి సహకరించిన ఆర్యవైశ్య సంఘం మంథని పట్టణ గౌరవాధ్యక్షుడు ఓల్లాల సత్యనారాయణ, నాయకుడు కొమురవెల్లి విజయ్ కుమార్, ఆర్యవైశ్య సంఘం పట్టణ అధ్యక్షుడు ఎల్లంకి వంశీ, పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ ఓల్లాల నాగరాజు పట్టణ ఉపాధ్యక్షుడు రాచర్ల నాగరాజు, మంథని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ అధ్యక్షుడు కొత్త శ్రీనివాస్, మహిళా సంఘం పట్టణ అధ్యక్షురాలు రాచర్ల తిరుమల లకు కృతజ్ఞతలు తెలిపారు. ఆర్యవైశ్య మహిళ సంఘం అభివృద్ధికి తన శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని రేణుక పేర్కొన్నారు. జిల్లా ఆర్యవైశ్య మహిళా సంఘం కోశాధికారిగా రావికంటి రేణుక ఎన్నిక వ్వడం పట్ల ఆర్యవైశ్య సంఘం నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే కవ్వంపెల్లి

**తిమ్మాపూర్ ,ప్రభాతవార్త:**



గన్నేరువరం మండలం లో ఇటీవల వివిధ కారణాలతో మరణించిన గన్నేరువరం మండల పరిధిలోని ఖాసింపేట గ్రామంలో బద్దం తిరుపతి రెడ్డి , మండల కేంద్రము లో కాంగ్రెస్ పార్టీ నాయకుడు బొడ్డు సునీల్ తండ్రి బొడ్డు చంద్రమోహన్ (రిటైర్డ్ ఎం.ఈ.వో), బుర్ర పద్మ మరణించగా, శుక్రవారం వారి కుటుంబ సభ్యులను మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణ నాయకులతో కలిసి పరామర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మాతంగి అనిల్, బుర్ర తిరుపతి గౌడ్, రాజయ్య గౌడ్, రాపోల్ నవీన్, బుర్ర అనిల్ గౌడ్, అక్షిత్, తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు యూరియా అందించడంలో అధికారులు విఫలం ఫెర్టిలైజర్స్

**యజమానుల ఇష్టారాజ్యం**

**మంథని రూరల్, ప్రభాతవార్త:**

మంథని మండలం లోని రైతులకు యూరియా అందించడంలో అధికారులు విఫలమయ్యారు. గత వారం క్రితం రాష్ట్ర ప్రభుత్వం యూరియాని రైల్వే వ్యాగన్ల ద్వారా తెప్పిస్తుంది రైతులు ఆందోళన చెందవద్దని మంథని వ్యవసాయ అధికారులు రైతులను నమ్మించినప్పటికిని ఇప్పటివరకు రైతులకు యూరియా అందించడంలో తీవ్ర విఫలం అయ్యారు. గ్రామాల్లోనే యూరియా కు చిట్టీలు రాసి ఇచ్చినప్పటికిని రైతులకు సరైన యూరియా అందడం లేదు రైతులు తిరిగి ఆ చిట్టిని తీసుకొని మండల కేంద్రానికే రావలసిన పరిస్థితి ఏర్పడింది. వ్యవసాయ శాఖ అధికారులు రాసిన సీతారామ చిట్టి పట్టుకొని ఫెర్టిలైజర్ షాప్ కు వెళ్తే నానో యూరియా తీసుకుంటేనే యూరియా బస్తా ఇస్తానని ఫెర్టిలైజర్ యజమానులు రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారు . యూరియా సరైన అంత ఇవ్వలేకనే నానో యూరియా ఇస్తున్నారని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు . అర ఎకరం భూమి ఉన్న రైతు కూడా గత్యంతరం లేక షాప్ యజమానులు చెప్పిన



విధంగా యూరియా కోసం నానో యూరియాను కొంటున్నారు. మంథనిలో సంబంధిత అధికారులకు ఈ విషయం తెలిసినా కూడా ఫెర్టిలైజర్ షాపు యజమానులపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం పట్ల రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. యూరియా కొరతను ఉన్నట్లు సృష్టించి ఫెర్టిలైజర్స్ షాప్ యజమానులు నానో యూరియాను అమ్మి సొమ్ము చేసుకుంటున్నారు. ఇకనైనా రైతుల బాధను అర్థం చేసుకొని మంథనిలో నిబంధనలు లేకుండా రైతులకు యూరియా సరఫరా చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గొరెంకల సురేష్ డిమాండ్ చేశారు.

## అల్ఫోర్స్ విద్యార్థులు రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

విద్యార్థులకు క్రీడల పట్ల అవగాహన కల్పించాలని అల్ఫోర్స్ విద్యా సంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు. శుక్రవారం వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ ట్రైనిటాట్స్ ప్రాంగణంలో విద్యార్థుల అభినందన సభకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులకు క్రీడారంగంలో నైపుణ్యం వచ్చే విధంగా శిక్షణ ఇప్పించాలని శిక్షణ అనంతరం వివిధ స్థాయిలలో నిర్వహింపబడినటువంటి వివిధ పోటీలకు ప్రాతినిధ్యం వహించే విధంగా ప్రోత్సాహం అందించాలన్నారు. క్రీడల పోటీలతో విద్యార్థులకు జరిగే లాభాలు ఎన్నో ఉన్నాయని అభిప్రాయపడ్డారు. క్రీడల ప్రాముఖ్యత దృష్టిలో ఉంచుకొని పాఠశాల స్థాయిలో చక్కటి శిక్షణతో పాటు ప్రోత్సాహం అందించడం అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో ఆరంభం నాటి నుండి కొనసాగుతున్నదన్నారు. ఇటీవల కాలంలో కరీంనగర్ జిల్లా కేంద్రంలోని డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ స్టేడియంలో నిర్వహించినటువంటి ఎస్ జిఎఫ్ అర్బన్ స్థాయి అథ్లెటిక్స్



ఛాంపియన్షిప్ పోటీలలో పాఠశాలకు చెందినటువంటి విద్యార్థులు సిహెచ్ శ్రేయన్స్ వర్మ 9వ తరగతి (అండర్ 14 విభాగంలో 600,400 మీటర్ల పరుగు పందెంలో బంగారు పతకం), పి.ఆరాధ్య 8వ తరగతి, (అండర్ 14 బాలికల విభాగంలో, షాట్ పుట్ లో రజత పతకం), ఎస్ వైష్ణిక 10వ తరగతి(అండర్ 17 ట్రిపుల్ జంప్ విభాగంలో రజత పతకం) సాధించడమే కాకుండా రాష్ట్రస్థాయి పోటీలకు సైతం ఎంపికైనట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, న్యాయమ ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## బిసి రాజ్యాధికార సదస్సును విజయవంతం చేయండి

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా కేంద్రంలోని ఆర్టీసీ వర్క్ షాప్ వద్ద ఉన్న పద్మశాలి భవన్ లో 14 సెప్టెంబర్ ఉదయం 10గంటల నుండి బిసి మేధావుల సదస్సు నిర్వహిస్తున్నామని శుక్రవారం ఒక ప్రకటనలో రిటైర్డ్ ఐఏఎస్ చిరంజీవులు పేర్కొన్నారు. ఈ సభకు బీసీలు అందరూ పెద్ద సంఖ్యలో తరలివచ్చి పాల్గొనాలని తెలియజేశారు.

# బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలి





## మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్

**ఎండపల్లి ప్రభాతవార్త:**

బిఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమం, అభివృద్ధి గురించి ప్రజలకు వివరించాలని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ కార్యకర్తలకు పిలుపు నిచ్చారు,స్థానిక సంస్థల ఎన్నికల పై కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో ఎండపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులతో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణ్ రావు, మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ పాల్గొన్నారు, ఈ సమావేశంలో గ్రామాల వారీగా పార్టీ పరిస్థితి,రాబోయే స్థానిక ఎన్నికలను ధీటుగా ఎదుర్కోవడానికి దిశా నిర్దేశం చేశారు. మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ మాట్లాడుతూ,స్థానిక ఎన్నికల్లో నాయకులు కలిసి కట్టుగా పనిచేసి రానున్న స్థానిక ఎన్నికల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఘన విజయం సాధించాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రం రాక ముందు తెలంగాణ వలసలు, కరువు ఉండేదని, కెసిఆర్ వచ్చిన తర్వాత అన్ని సంక్షేమ పథకాలను అన్ని వర్గాలకు అందించారు అని తెలిపారు, ఎన్నికల్లో 80 లక్షల మంది రైతులకు రుణమాఫీ, రైతు బంధు పేరుతో కాంగ్రెస్ పార్టీ మోసం చేసి చేసిందని అన్నారు, కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తిగా కూలిపోయిందని, లక్షల కోట్ల అవినీతి, ఆరోపణలు చేయడం జరిగింది, ఎల్ అండ్ టి కంపెనీ 5 సంవత్సరాలు వారెంటీ ఉంది రిపేర్ చేస్తాం అని చెప్పిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పట్టించుకోలేదని అన్నారు. అలాగేఅసెంబ్లీ లో హరీష్ రావు,13 మంది మంత్రులకు కాళేశ్వరం ప్రాజెక్టు మీద సమాధానం చెప్పింద్రు. అలాగే ఓవైసీ కూడా అసెంబ్లీ సమావేశంలో మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు రెండు పిల్లర్లు దెబ్బ తిని 20 నెలల గడుస్తున్నా రిపేర్ ఎందుకు చేయలేదు. అని అడిగితే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దగ్గర సమాధానం లేదు, అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో అమలు కానీ హామీలను ఇచ్చి ప్రజలను మోసం చేసిందని, రానున్న స్థానిక ఎన్నికల్లో గ్రామ స్థాయిలో బిఆర్ఎస్ కార్యకర్తలు చురుకుగా పనిచేయాలని, ప్రజలకు దగ్గరికి వెళ్ళి వారి సమస్యలను పరిష్కరించే దిశగా కృషి చేయాలని కోరారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నుండి కొత్తపేట మాజీ గ్రామ శాఖ అధ్యక్షులు గుర్రాల రాజేశ్వర్ రెడ్డి బిఆర్ఎస్ పార్టీలో చేరారు, పార్టీలో చేరిన వారికి మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ముఖ్య అతిథులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు, ఈ కార్యక్రమంలో మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సింహాచలం జగన్, మాజీ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ ఏలేటి క్రిష్ణా రెడ్డి, మాజీ ఎంపిటిసి గాజుల మల్లేశం, రామడుగు రాజేష్, కోడి గంగయ్య , రాజేశం, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ధర్మపురి వార్త

## నేడు విద్యుత్ సరఫరా లో అంతరాయం

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**

రెండవ శనివారం పురస్కరించుకుని గొల్లపల్లి విద్యుత్ సబ్ స్టేషన్ లో మరమ్మత్తుల దృష్ట్యా సబ్ స్టేషన్ పరిధిలో నీ గొల్లపల్లి పట్టణం,రాపల్లి ,వెనుగుమట్ల, రాఘవపట్నం,గుంజపడుగు గ్రామాల పరిధిలో ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని వినియోగదారులు సహకరించాలని ఏ ఇ రాకేష్ కుమార్ తెలిపారు.

## యమధర్మరాజు ఆలయంలో అభిషేకం



**ధర్మపురి ప్రభాతవార్త:**

భరణి నక్షత్రం పర్వదిన సందర్భంగా ధర్మపురి లక్ష్మీనరసింహస్వామి దేవాలయం ప్రాంగణంలో గల యమధర్మరాజు ఆలయంలో స్వామివారికి శుక్రవారం అర్చకులు, వేద పండితులు అభిషేకం నిర్వహించారు. ఉదయం వేళలో స్వామివారికి పురుష సూక్తం, శ్రీ సూక్తం, లక్ష్మీ సూక్తం, మన్య సూక్తంతో అభిషేకం, ఆయుష్య హోమంతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలాగే హారతి మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించగా స్థానిక భక్తులతో పాటు వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు యమధర్మరాజు ఆలయంతో పాటు లక్ష్మీ నరసింహ స్వామి వారిని దర్శించుకుని పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్,ఆలయ ఈవో శ్రీనివాస్, పాలకమండలి సభ్యులు గుడ్ల రవీందర్, ఎదులపురం మహేందర్, రాపర్తి సాయికిరణ్, స్తంభంకాడి గణేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

### -రాజారాంపల్లి రాష్ట్ర రహదారిపై బిజెపి ఆధ్వర్యంలో మహాధర్నా

**ఎండపల్లి ప్రభాతవార్త:**



రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలమైందని, రైతులకు సకాలంలో యూరియా అందించాలని కోరుతూ శుక్రవారం రోజున బిజెపి ఎండపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో రాజారాంపల్లి వివేకానంద కూడలి వద్ద రాష్ట్ర రహదారిపై మహాధర్నా చేపట్టారు ,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు గడిచిన రైతు సమస్యలను పట్టించుకోవడంలో పూర్తిగా వైఫల్యం జరిగిందని, పిఎసిఎస్ కార్యాలయాల వద్ద రైతులు యూరియా కోసం వచ్చి క్యూలైన్లు కట్టాల్సిన దుస్థితి ఏర్పడిందని విమర్శించారు. రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపు లేకుండా రైతులకు యూరియా సరఫరా చేయడంలో నిరక్ష్య ్యం కారణంగా యూరియా కొరత తీవ్రంగా నెలకొందని, రైతులకు సరిపడా యూరియాను తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ధర్మపురి అసెంబ్లీ కన్వీనర్ కొమ్ము రాంబాబు, ఎండపల్లి మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు రావు హన్మంతరావు, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు జిట్టవేణి రమేష్, బీజేవైఎం మండల అధ్యక్షులు జక్కుల సాగర్ యాదవ్, బి ఎం ఎస్ మండల అధ్యక్షులు సిగిరి ఆనంద్,మండల ఉపాధ్యక్షులు గోపనవేని గంగాచలం, ఆకుల మధుసూదన్, వ్యాల్ల పున్నమిరెడ్డి, వేనంక మహేందర్, మండల ప్రధాన కార్యదర్శులు మేడిపల్లి రాజశేఖర్, మంచికట్ల రవి, మండల కార్యదర్శిలు మామిడిపల్లి రమేష్, పొన్నం కిరణ్, బీజేవైఎం మాజీ అధ్యక్షులు తిరుమల ప్రమోద్, వివిధ మోర్చాల మండల నాయకులు, శక్తికేంద్రం ఇన్చార్జిలు, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు

## యూత్ కాంగ్రెస్ నాయకునికి పిసిసి నాయకులు శైలేందర్ రెడ్డి పరామర్శ



**ఎండపల్లి, ప్రభాతవార్త:**

మండలంలోని గుల్లకోట గ్రామానికి చెందిన యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గోనే సురేష్ ఇటీవల ఆరోగ్య పరిస్థితి బాగాలేని సమాచారాన్ని తెలుసుకున్న వెంటనే పిసిసి కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి కాంగ్రెస్ కార్యకర్తకు భరోసాగా శుక్రవారం రోజున తన నివాసానికి వెళ్లి పరామర్శించి భరోసా కల్పించారు, వీరి వెంట కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు బిసగోని సత్యం, మండల ప్రధాన కార్యదర్శి భూసారపు భూమయ్య, వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ధ్యావ మహిపాల్ రెడ్డి, నాయకులు గొల్లపెల్లి మల్లేశం, సంతోష్,అంజి, మహేష్, తిరుపతి,మన్నె జితేందర్, శ్రీనివాస్,రూపేష్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు,

## దేవాలయంలో అన్నదానం కోసం లక్ష విరాళం



**ధర్మపురి, ప్రభాతవార్త:**

ధర్మపురి శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న నిత్యాన్నదానం కోసం బాన్సువాడ గ్రామానికి చెందిన రమాకాంత్ రావు కులకర్ణి శుక్రవారం రూ. 1 లక్ష విరాళాన్ని ఆలయ ఈవో శ్రీనివాస్, దేవస్థానం చైర్మన్ జక్కు రవీందర్ ల చేతుల మీదుగా దేవస్థానానికి అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్నదాన కార్య క్రమానికి తమ వంతు కొంత విరాళాన్ని ఇచ్చే అవకాశం లభించడం అదృష్టంగా భావిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం దేవాలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి శేషవస్త్రం తో పాటు ప్రసాదాన్ని ఆయనకు అందించారు.

## పంచాయతీ భవన నిర్మాణాలు త్వరగా పూర్తిచేయాలి

### జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:**

మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్), ఎస్ఆర్డిఎఫ్ నిధులతో మంజూరైన పనులను సకాలంలో పూర్తిచేయాలనీజిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పేర్కొన్నారుశుక్రవారం జిల్లా కలెక్టరేట్ ఆడిటరియంలో గ్రామ పంచాయతీ భవనాలు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, అంగన్వాడీ కేంద్రాలు, భవిత సెంటర్లు,పాఠశాలల్లో గల కిచెన్ షెడ్, సౌచాలయాల నిర్మణాలపై జిల్లా పంచాయతీ ఇంజనీరింగ్, ఎంపిడివోలతో సమీక్ష నిర్వహించారు. అధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు,అంగన్వాడీ, భవిత సెంటర్ గ్రామ పంచాయతీ భవనాలు, పాఠశాలల్లో కిచెన్ షెడ్, సౌచలయాల నిర్మాణాలపై క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. అదేవిదంగా మార్కౌట్ చేసిన పనులను త్వరగా ప్రారంభించాలని, పనులు ప్రారంభించిన భవనాలను త్వరగా పూర్తిచేసే విధంగా ఒప్పంద నిర్వాహకులకు సూచనలు ఇవ్వాలని తెలిపారు. శితిలావస్థ లో ఉన్న అంగన్వాడీ భవనాలను గుర్తించివాటి స్థానంలో నూతనంగా మం జూరైనా అంగన్వాడీ కేంద్ర భవనాల పనులు ప్రారంభించాలని కోరారు. స్థల సేకరణలో సమస్యలుంటే తెలియజే యాలన్నారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బిఎస్. లత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజగౌడ్, జిల్లా గ్రామీణభివృద్ధి అధికారి రఘువరన్, జిల్లా పంచాయతీ అధికారి మదన్మోహన్, ఈపిఆర్వో లక్ష్మణ్ రావు, ఎంపిడివో లు, పంచాయతీ ఇంజనీరింగ్ అధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలి

❖ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ❖ అభివృద్ధి పనులపై సమీక్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

రామగుండంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష రామగుండం నియోజకవర్గ అభివృద్ధి పనులపై స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీతో కలిసి సంబంధిత ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ, రామగుండంలో చేపట్టిన వివిధ అభివృద్ధి పనులు సకాలంలో పూర్తి కావడం చాలా కీలకమని, పనులు ఆలస్యం కావడం వల్ల నిర్మాణ ఖర్చులు పెరిగి ప్రభుత్వంపై భారం పడుతుందని కలెక్టర్ తెలిపారు. అభివృద్ధి పనుల పై క్షేత్ర స్థాయిలో చిన్న చిన్న సమస్యలను సంబంధిత అధికారులు వెంటనే పరిష్కరించాలని అన్నారు. రామగుండం నియోజకవర్గం పరిధిలో మంజూరు చేసిన జిపి బిల్డింగ్స్, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణం కమ్యూనిటీ సానిటరీ కాంప్లెక్స్, ప్లాస్టిక్ వేస్ట్ మేనేజ్మెంట్ యూనిట్ పనులు సకాలంలో పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ప్రభుత్వ పాఠశాలలో అవసరమైన మేర



టాయిలెట్స్ నిర్మాణ పనులు ఉపాధి హామీ క్రింద ఏర్పాటు చేయాలని అన్నారు. ప్రస్తుతం సొంత భవనాలలో ఉన్న అంగన్వాడి కేంద్రాలలో త్రాగు నీటి సరఫరా, టాయిలెట్ బ్లాక్స్ మొదలగు మౌలిక వసతుల కల్పన పనులు ఈ.జి.ఎస్ ద్వారా సాచురేషన్ పద్ధతిలో పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు.రామగుండం నగరం పరిధిలో ఆర్ అండ్ బీ రోడ్ల నిర్వహణ, మరమ్మత్తు పనులు కార్పొరేషన్ చేపట్టాలని అన్నారు. ఈ సమావేశంలో ఆర్అండ్‌బి ఈఈ భావ్ సింగ్, డిపిఓ వీర బుచ్చయ్య, ఈఈ పిఆర్ గిరీష్ బాబు, రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఈఈ రామన్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామాల ప్రజలను భయపెడుతున్న వీధి కుక్కలు

-బయటకి రావాలంటె భయపడుతున్న పాఠశాలల విద్యార్థులు, వృద్ధులు

-భయాందోళనలో పాదచారులు, ద్విచక్ర వాహనదారులు

భీమారం, ప్రభాత వార్త:

ఇటీవల భీమారం మండలం లోని పలు గ్రామాల్లో వీధి కుక్కల బెడద విపరీతంగా పెరిగిపోయింది. గత రెండు సంవత్సరాల నుండి ప్రజాప్రతినిధులు లేకపోవడం, కుక్కల బెడదా సమస్య ను ఎవరికి చెప్పుకోవాలో తెలియక మండల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ప్రభుత్వం గ్రామానికో స్పెషల్ ఆఫీసర్ నియమించగా ఆ స్పెషల్ ఆఫీసర్ ఈ సమస్యను పట్టించుకోకపోవడంతో ప్రజలు అవస్థలు పడుతున్నారు. కుక్కల సమస్యతో ముఖ్యంగా పాఠశాలల విద్యార్థులు, వృద్ధులు, పాదచారులు తీవ్ర భయాందోళనలకు గురవుతున్నారు. ఉదయం, సాయంత్రం వేళల్లో ఒంటరిగా బయటకు వెళ్లాలంటే ప్రజలు భయపడుతున్నారు.రోజువారీ పాఠశాలకు వెళ్లే విద్యార్థులు వీధి కుక్కల గుంపుల కారణంగా భయపడుతున్నారు. ఉదయం వేళల్లో స్కూల్‌కు నడుచుకుంటూ వెళ్లే చిన్నారులను కుక్కలు వెంటాడటం, కొన్ని సందర్భాల్లో దాడి చేయడం వంటి సంఘటనలు చోటు చేసుకుంటున్నాయి. దీంతో తల్లిదండ్రులు తమ పిల్లలను స్కూల్‌కు పంపించడానికి భయపడుతున్నారు. చాలామంది తల్లిదండ్రులు తమ పిల్లలను స్వయంగా స్కూల్ వరకు తీసుకెళ్లి, తిరిగి తీసుకువస్తున్నారు. తమ ప్రాణాలు కాపాడుకోవడానికి



కర్రలు పట్టుకొని బయటకి వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడింది. మండలం లోని ప్రజల సాధారణ జీవనం తీవ్రంగా ప్రభావితమవుతోంది.ఈ కుక్కల దాడులతో చాలామంది వాహనదారులు వేగంగా బండి నడిపి అదుపు తప్పి కిందపడి గాయాలపాలవుతున్నారు.కుక్కల జనాభాను నియంత్రించడానికి, వాటికి టీకాలు వేయించడానికి చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. లేకపోతే ఈ బెడద పోను పోను మరింత పెరిగి, ప్రజల ప్రాణాలకు ముప్పుగా మారే అవకాశం ఉందని భీమారం మండల ప్రజలు హెచ్చరిస్తున్నారు. ఈ సమస్యపై స్థానిక పంచాయతీ అధికారులు, మండల అధికారులు తక్షణమే స్పందించాలని భీమారం మండల ప్రజలు కోరుతున్నారు.

# ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలి

## -జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

పిర్యాదు స్వీకరణ నుండి కేసు నమోదు,ఇన్వెస్టిగేషన్, చార్జిషీట్ వరకు ప్రతి విషయాన్ని కూలంకషంగా పరిశోధన చేసి,కోర్టులలో నెరస్తులకు శిక్షలు పడేవిధంగా ప్రతి కేసులో క్వాలిటీ ఆఫ్ ఇన్వెస్టిగేషన్ ఉండాలని జిల్లా ఎస్పీ శ్రీ అశోక్ కుమార్ ఐపిఎస్ సూచించారు. శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ఇన్వెస్టిగేషన్ బిల్డింగ్ ద ఫైల్స్ అంశంలపై పోలీసు అధికారుల కోసం ప్రత్యేక శిక్షణా కార్యక్రమని నిర్వహించడం జరిగ్నిది. ఈ సందర్భంగా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ .... నేర విచారణ, నేర నిరూపణ సమర్థవంతంగా చేయడం ద్వారానే నిందితులకు కోర్టు ద్వారా శిక్షలు పడే అవకాశం ఉంటుందని అన్నారు. కేసుల దర్యాప్తు ఒక సమగ్ర ప్రక్రియ అని ఎఫ్ఐఆర్ నమోదు నుండి చార్జీషీట్ సిద్ధం చేయడం వరకు ప్రతి దశను పకడ్బందీగా నిర్వహించడం అత్యంత ముఖ్యమని అన్నారు.కేసు ఫైల్ తయారీలో ఎలాంటి లోపాలు లేకుండా సమగ్రంగా సిద్ధం చేస్తేనే కోర్టులో న్యాయం సాధ్యమవుతుందని అన్నారు. ఫోక్సో, ఎస్సీ ఎస్టీ, గ్రేవ్ కేసుల్లో , నాన్ గ్రేవ్ ,క్రైమ్ అగైనెస్ట్ ఉమెన్ కేసుల్లో,గంజాయి మరే ఇతర మత్తు పదార్థాల కేసులలో పక్కా ప్రొసీజర్ ప్రకారం ఇన్వెస్టిగేషన్ చేసి త్వరగతిన కోర్టులలో ఛార్జ్ షీట్ దాఖలు చేయాలని సూచించారు. సాక్ష్యాలను సేకరించే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,సీసీటీవీ ఫుటేజీ, డిజిటల్ ఆధారాలు, ఫోరెన్సిక్ సాక్ష్యాల ప్రాధాన్యం,సాక్షుల వాంగ్మూలాలను రికార్డు చేసే పద్ధతులు, కొత్త చట్టాలకు సంబంధించిన ముఖ్య నిబంధనలు, చార్జీషీట్ ఫైల్‌ను సక్రమంగా సిద్ధం చేసే విధానం, కేసుల దర్యాప్తులో తలెత్తే సవాళ్లు, వాటిని అధిగమించే పద్ధతులపై ఈ యొక్క శిక్షణ కార్యక్రమ లో వివరించడం జరిగినది. ఈ శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న విషయాలు దర్యాప్తు విధానంలో మరింత నైపుణ్యాన్ని పెంపొందించడానికి ఉపయోగంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. ఈ శిక్షణా కార్యక్రమం లో డిఎస్పి రఘు చంధర్, సి.ఐ లు అనిల్ కుమార్, సురేష్, సుధాకర్, రామ్ నర్సింహా రెడ్డి, రవి, కరుణాకర్ ,ఎస్.ఐలు,స్టేషన్ రైటర్లు పాల్గొన్నారు.





# పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు తప్పనిసరి

-జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

ప్రభాతవార్త కొనరావుపేట:



యూరియా కోసం వచ్చే రైతులు తమ వెంట తప్పనిసరిగా పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్ తీసుకురావాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝా సూచించారు. కోనరావుపేట మండలంలోని నిజామాబాద్, సుద్దాల గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రైతు వేదికల్లో శుక్రవారం రైతులకు యూరియా పంపిణీ చేస్తుండగా, కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా మండలానికి మొత్తం ఎన్ని బస్తాల యూరియా వచ్చిందని జిల్లా వ్యవసాయ అధికారి అఫ్జల్ బేగం ను అడిగి తెలుసుకోగా, మొత్తం 1500 బస్తాలు వచ్చిందని కలెక్టర్ దృష్టికి డీఏఓ తీసుకువెళ్ళారు. అనంతరం మాట్లాడుతూ వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు ఎరువులు వినియోగించాలని సూచించారు. అవసరం ఉన్న మేరకే తీసుకువెళ్లాలని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ వెంట జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, మండల వ్యవసాయ అధికారి సందీప్ కుమార్ ఏఈఓ లు అమర్ దివ్య తదితరులు ఉన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు
## త్వరగా నిర్మాణాలు పూర్తి చేయాలి

-జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

కోరుట్ల, ప్రభాతవార్త :



మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (ఈజీఎస్) నిధుల ద్వారా మంజూరైన,నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, గ్రామపంచాయతీ భవనాల పనులను వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్ అన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సకాలంలో బిల్లులు చెల్లింపులు జరిగేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ జరపాలని అధికారులను ఆదేశించారు. శుక్రవారం కథలాపూర్ మండలంలోని అంబర్ పేట, చింతకుంట, భూషణరావుపేట గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు, గ్రామపంచాయతీ హెల్త్ సెంటర్ భవన పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల కు అర్హులైన లబ్ధిదారులను కలిసి నిర్మాణ పనులు మొదలు పెట్టని వారు ఉన్నట్లయితే వారిని వెంటనే మొదలు పెట్టించాలని, ఇంటి నిర్మాణాలకు ఏమైనా ఇబ్బందులు ఉన్నాయని ఆరా తీశారు. గ్రామంలో ఎన్ని ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయ్యాయని ఎన్ని గ్రౌండ్లింగ్ వరకు వచ్చాయని ఎన్ని స్లాబ్ దశకు వచ్చాయని అధికారులను అడిగి తెలుసుకున్నారు. మంజూరైన ఇందిరమ్మ ఇళ్లను త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నవారికి సెర్ప్, మెప్మా ద్వారా రుణాలు మంజూరయ్యేలా చొరవ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇళ్లకు ప్రభుత్వం ఉచితంగా ఇసుక అందిస్తుందని, అందుకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని, కేవలం రవాణా కూలీల వేతనాలు మాత్రం లబ్ధిదారులు చెల్లిస్తే ఇసుక ఉచితంగా సమకూరుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కోరుట్ల ఆర్డిఓ జీవాకర్ రెడ్డి, ఈపిఆర్ఓ లక్ష్మణ్ రావు, జిల్లా హౌసింగ్ పిడి ప్రసాద్, ఎమ్మార్వోలు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

## రాజన్నను దర్శించుకున్న సినీ నటుడు

వేములవాడ, ప్రభాతవార్త.



వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానంను సినీ నటుడు చిన్న శుక్రవారం దర్శించు కున్నారు. ఈ సందర్భంగా స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వ హించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం నాగిరెడ్డి మండపంలో వేద పండితులు, అర్చకులు వేద ఆశీర్వచనం అందించారు. దేవస్థానం అధికారులు స్వామివారి శేష వస్త్రాన్ని కప్పి, ప్రసాదాన్ని అందజేశారు.

## ఈ నెల 19 నుంచి ఫొటో ట్రేడ్ ఎక్స్‌పో

**ఫొటో ట్రేడ్ ఎక్స్ పో పోస్టర్ల ఆవిష్కరణ**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**

ఈ నెల 19,20,21 తేదీలలో హైదరాబాద్‌లోని ఓం కన్వెన్షన్ హాల్ నార్సింగ్‌లో నిర్వహించే ఫొటో ట్రేడ్ ఎక్స్ పో జరుగనుందని, ఈ కార్యక్రమాన్ని తెలంగాణ ఫొటో వీడియో గ్రాఫర్స్ సంక్షేమ సంఘం, ఫొటో టెక్, ఎడిట్ పాయింట్ వారు సంయుక్తంగా చేపట్టనున్నారని పెద్దపల్లి జిల్లా ఫొటో వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్ తెలిపారు. ఫొటోట్రేడ్ ఎక్స్‌పో ను విజయవంతం చేయాలని శుక్రవారం జిల్లా కేంద్రంలో ఫొటో ట్రేడ్ ఎక్స్పో పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పోగుల విజయ్ కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.డి ఇర్ఫాన్, పెద్దపల్లి మండల అధ్యక్షులు వనపర్తి శ్రీనివాస్‌లు మాట్లాడుతూ ఫొటో,వీడియోగ్రాఫర్లు తమ నైపుణ్యాన్ని పెంపొందించుకునేందుకు ఫొటో ట్రేడ్ ఎక్స్పోలు ఉపయోగపడతాయని అన్నారు. ఈ ట్రేడ్ ఎక్స్పోలో ఫొటోగ్రఫీకి సంబంధించిన నూతన కెమెరాలు, ప్రింటింగ్, ఫొటోగ్రఫీ అనుబంధ రంగాలలో రాబోయే నూతన టెక్నాలజీ ని తెలుసుకోవడానికి ఉపయోగపడతాయని అన్నారు. జిల్లాలోని ఫొటో, వీడియోగ్రాఫర్లు ఫొటోట్రేడ్ ఎక్స్ పో కు అధిక సంఖ్యలో తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మండల ప్రధాన కార్యదర్శి గంధం శ్రీనివాస్, జిల్లా సలహాదారులు జగన్,జిల్లా ఆర్గనైజర్ శ్రావణ్,లక్ష్మణ్,తిరుపతి,మోహన్, శ్రీపాల్,సిద్ధు,చందు,రాజు, భరత్, శ్రావణ్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## బ్లాస్టింగ్‌ల భరించలేకపోతున్నాం మహాప్రభో

**ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డుపై రాస్తారోకో చేపట్టిన రైతు**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



బ్లాస్టింగ్‌ల భరించలేకపోతున్నాం మహాప్రభో అంటూ ఆగ్రహం వ్యక్తం చేస్తూ రోడ్డుపై పెద్దపల్లి మండలం బొంపల్లి రైతులు గురువారం రాస్తారోకోకు దిగారు. బొంపల్లి పరిసరాల్లో క్వారీల్లో నిత్యం జరుపుతున్న బాంబ్ బ్లాస్టింగ్‌పై రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తపరిచారు. పెద్ద సంఖ్యలో రైతులు రోడ్డుపై బైఠాయించి నిరసన తెలిపారు.క్వారీల్లో నిత్యం జరుపుతున్న పేలుళ్లతో భూమి కంపిస్తుందని,పంటలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని ఆగ్రహం వ్యక్తం చేశారు.భారీ శబ్దాలు, గాలిలో దుమ్ము, దూళి కారణంగా పంటలకు నష్టం ఏర్పడుతుందన్నారు.రోజూ బాంబుల మోతలను భరించలేకపోతున్నామని,పొలాల్లో పనులు చేసుకునే పరిస్థితులు లేకుండా పోతున్నాయని అన్నారు.ఇప్పటికే పలుమార్లు అధికారులను సమస్యపై తెలియజేసిన చర్యలు తీసుకోవడం లేదని అసహనం వ్యక్త పరిచారు. నష్టపోయిన పంటలకు పరిహారం చెల్లించడంతోపాటు బ్లాస్టింగ్‌లను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. విషయం తెలుసుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని నిరసనకారులతో మాట్లాడారు.

## ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండింగ్ పూర్తి చేయాలి

**జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**పెద్దపల్లి, ప్రభాతవార్త:**



100 శాతం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్లు గ్రౌండింగ్ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష ఇందిరమ్మ ఇండ్ల, జిపి బిల్డింగ్స్ అమలు పై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల 100 శాతం గ్రౌండిరగ్ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు త్వరగా జరిగేలా నిరంతర పర్యవేక్షణ ఉండాలని, బేస్మెంట్ స్థాయికి చేరుకున్న ఇండ్ల వివరా లు పోర్టల్ లో నమోదు చేసి ప్రభుత్వం నుంచి నిధులు విడుదల జరిగేలా చూడాలని అన్నారు. ఉపాధి హామీ పథకం క్రింద మంజూరు చేసిన గ్రామ పంచాయతీ భవనాలు, అంగన్వాడీ కేంద్రాల నిర్మాణ పనులు త్వరగా గ్రౌండ్ అయ్యేలా చూడాలని అన్నారు. స్థానిక సంస్థల, గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ నిమిత్తం అవసరమైన కార్యాచరణ సిద్ధం చేసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.అనంతరం స్వచ్ఛతాహి సేవ 2025 పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో జడ్పీ సీఈఓ నరేందర్, డిపిఓ వీర బుచ్చయ్య,పీడీ హౌసింగ్ రాజేశ్వర్ రావు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిఐ ద్వారా సమాచారం కోరిన నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూమెంట్ జిల్లా అధ్యక్షుడు

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

ఆర్‌టిఐ ద్వారా ప్రైవేట్ విద్యా సంస్థలకు సంబంధించిన సమా చారాన్ని కోరుతూ రామ గుండం ఎంఈఓ జింక మల్లేష్ కు శుక్రవారం నేషనల్ హ్యూమన్ రైట్స్ జస్టిస్ మూమెంట్ జిల్లా అధ్యక్షుడు వడ్లకొండ మహేందర్ గౌడ్ దరఖాస్తు చేసుకున్నారు. పాఠశాల అనుమ తి నియమా లు, మార్గదర్శకాలు ఏంటి,బడిలో ఏ వసతులు, ఎంత మంది ఉండాలి, క్రీడా మైదానాలకు కావలసిన స్థలం ఎంత ఫైర్ సేఫ్టీ,పరికరాలు ఏ స్థాయిలో ఉండాలి,ప్రభుత్వ అనుమతుల ప్రకారం ఫీజులు ఎంత చెల్లించాలి, డ్రైనేజ్, హాల్, టాయిలెట్స్ ఏ సైజులో ఉండాలి, పాఠశాల సమయం ఎన్ని గంటలు నిర్వహించాలని తదితర సమాచారాన్ని కోరారు. గోదావరిఖనిలోని అనుమతులు లేని స్కూళ్లను సీజ్ చేయాలని, ప్రైవేట్ పాఠశాలలను నెలకి ఒకసారి తనిఖీ చేసి నియమ నిబంధనలను కఠిన తరం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఇప్పటికి మూడు సార్లు సమాచార చట్టం కింద అడిగినప్పటికీ స్కూల్ యజమాన్యం, సంబంధిత అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని,తగిన సమాచారం ఇవ్వని ఎడల సమాచార హక్కు చట్టం కమిషన్‌కు ఫిర్యాదు చేయడం జరుగుతుందని తెలిపారు.ఎంఈఓ జింక మల్లేష్ దీనిపై త్వరలోనే తప్పకుండా సమాచారం అందించే విధంగా చూస్తానని హామీ ఇవ్వడం జరిగిందన్నారు.

## రెనే హాస్పిటల్ లో గుండె శస్త్రచికిత్స విజయవంతం

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:**

కేవలం మెట్రోపాలిటన్ పట్టణాలకు మాత్రమే పరిమితమైన మిక్స్ ( మినిమల్లీ ఇన్వేసివ్ కార్డియాక్ సర్జరీ) సర్జరీని శుక్రవారం కరీంనగర్ రెనే హాస్పిటల్ లో విజయవంతంగా పూర్తి చేయడం జరిగిందనీ సీనియర్ రోబోటిక్ కార్డియోథొరాసిక్ సర్జన్ డా.రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా రవికుమార్ మాట్లాడుతూ అతి చిన్న కోత ద్వారా గుండెకు సంబంధించిన శస్త్ర చికిత్స చేయడం ఈ సర్జరీ ప్రత్యేకత అని వివరించారు. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటకి చెందిన అజయ్ కుమార్ (15)బాలుడు పుట్టుకతోనే గుండెలో రంధ్రం కలిగి ఉండడంతో పుట్టినప్పటి నుంచి ఆయాసం రావడం ఊపిరితిత్తులలో ఇన్ఫెక్షన్ రావడం గుండెదడ ,బరువైన పనులు చేయలేకపోవడం ఇలాంటి సమస్యలతో బాధపడడం జరిగిందన్నారు.ఎంతో ఖర్చుతో కూడుకున్న ఈ గుండె ఆపరేషన్ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఆరోగ్యశ్రీ పథకం ద్వారా పూర్తి ఉచితంగా చేయడం జరిగింది తెలిపారు. ఈ ఆపరేషన్ జరిగిన కేవలం మూడు రోజుల్లోనే పేషెంట్ తన బాధ నుండి పూర్తిగా కోలుకొని గతంలో ఉన్న సమస్యలన్నీ తీరిపోవడంతో ఆ కుటుంబం ఎంతో సంతోషంగా ఉందన్నారు. అనంతరం రెనే హాస్పిటల్స్ అధినేత ప్రొఫెసర్ డాక్టర్ బంగారి స్వామి మాట్లాడుతూ కరీంనగర్ లోనే ఇంత అధునాతనమైన శస్త్రచికిత్సలు జరుగుతున్నాయని వివరించారు.ఇలాంటి అధునాతనమైన ఆపరేషన్ చేయాలంటే అత్యధిక సదుపాయాలతో కూడిన హాస్పిటల్ తో పాటు ఎంతో అనుభవం కలిగిన డాక్టర్ రవికుమార్ లాంటి వైద్యులు ఉండడం అనేది అవసరమన్నారు. నేడు వైద్యం అనేది ఎఐ టెక్నాలజీ తో ఎంతో పురోగతి సాధించడం జరుగుతోందన్నారు.ఎక్కడో విదేశాల్లో ఉండి కేవలం టెక్నాలజీ ద్వారా ఈ దేశంలో ఆపరేషన్లు చేస్తున్నారని అన్నారు. ఇలాంటి ఆపరేషన్లు మన ప్రాంతంలో చేయాలనే ఒక విజన్ తో రెనే హాస్పిటల్ ముందుకు వెళ్తూ,సామాన్యులకు కూడా అధునాతన వైద్యం అందిస్తుందన్నారు.ఇంత విలువైన గుండెకు సంబంధించిన వైద్య చికిత్స ను ఆరోగ్యశ్రీ ద్వారా ప్రజలకు అందించడం అనేది పేద ప్రజలకు ఎంతో ఉపయోగకరం అని తెలిపారు.ప్రజలు ఆరోగ్యంగా ఉంటేనే శక్తివంతమైన దేశంగా భారత దేశం ఎదుగుతుందని అన్నారు.ముఖ్య విషయం ఏమిటంటే తెలంగాణలో మొట్టమొదటిసారిగా(హైదరాబాద్‌మినహా) రోబోటిక్ టెక్నాలజీ ద్వారా కీలుమార్పిడి శస్త్రచికిత్స విధానాన్ని వచ్చే అక్టోబర్ చివరి వారంలో కరీంనగర్ రెనే హాస్పిటల్ లో ప్రారంభించడం జరుగుతుందన్నారు. రోబోటిక్ చికిత్స అనేది హైదరాబాద్ కంటే అతి తక్కువ ఖర్చుతో గ్రామీణ ప్రాంతాల్లో కూడా అందించాలనేది తన లక్ష్యం అని అన్నారు.గత రెండు నెలలుగా శిక్షణ పొందుతున్నానని తెలిపారు. రాబోయే రోజుల్లో వచ్చే ప్రతి అధునాతనమైన వైద్య విధానాన్ని రెనే హాస్పిట ల్ లో తీసుకువచ్చేందుకు ఎప్పుడూ ముందుంటామన్నారు.ఈ కార్యక్రమంలో ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డా.దినకర్ తాటిమట్ల,పిల్లల గుండెవైద్య నిపుణుడు డా.రాజా విజయేందర్‌రెడ్డి,మెడికల్ సూపరింటెండెంట్ డా.రవీంద్రా చారి, హాస్పిటల్ నాన్ క్లినికల్ డైరెక్టర్ అరవింద్ బాబు, జనరల్ మేనేజర్ పవన్ ప్రసాద్, హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు.



## వృద్ధురాలని ఇంటినుండి గెంటేసిన కుటుంబ సభ్యులకు తహశీల్దార్ కౌన్సిలింగ్

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:**



గన్నేరువరం మండల కేంద్రము లోని పద్మశాలి వీధిలో నివసించే వొడ్నాల లచ్చవ్వ వయసు సుమారు 95 సం వయసుగల వృద్దురాలి నీ కుటుంబ కలహాలతో ఇంటినుండి గెంటివేయడం జరిగినట్లు సమాచారం తెలుసుకున్న తహశీల్దార్ జక్కని నరేందర్,గిర్దావర్ కె. రఘు వృద్దురాలి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులతో మట్లాడి, కౌన్సిలింగ్ నిర్వహించి వృద్దురాలిని తిరిగి కుమారుని ఇంటిలోకి పంపించారు. మళ్లీ పునరావృతం కాకుండ చూడాలి అని సూచించారు.

## ఏ ఐ పై అవగాహన

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:**



తిమ్మాపూర్, మండలం రామకృష్ణ కాలనీలోని వాగేశ్వరి ఫార్మసీ కళాశాలలో శుక్రవారం టీం అప్ సంస్థల ఆధ్వర్యంలో ఆరోగ్య సమస్యల ఏ ఐ పై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు విద్యా సంస్థల ప్రధాన కార్యదర్శి గంద్ర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా టీం అప్ సంస్థకృష్ణ చైతన్య మాట్లాడుతూ ఆరోగ్య పరిరక్షణలో ఏఐ యొక్క పాత్రను వివరించారు. ప్రస్తుతం ఎంతగానో అభివృద్ధి చెందుతున్న ఏఐ వాడకం ద్వారా త్వరగా ముందస్తు రోగ నిర్ధారణ చేసుకోవచ్చని తద్వారా నిర్మూలన చేయవచ్చని తెలిపారు.విద్యార్థులకు ముఖాముఖి చర్చ నిర్వహించారు. అనంతరం టీం అప్ రూపొందించిన హెల్త్ డైరీ వి 2 అప్ ద్వారా కొన్ని చర్మ సమస్య లకు సంబంధించిన ఉచిత సలహాలు సూచనలు తెలుసుకోవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు వినోద్,సిహెచ్ ప్రకాష్ రెడ్డి, ప్రిన్సిపాల్ ఏ శ్రీనివాస్ రెడ్డి, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ శ్రవణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రేఖా ఠాగూర్ తదితరులు పాల్గొన్నారు.


## దేవదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్‌కు వినతి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

కోదండ రామాలయ జూనియర్ అసిస్టెంట్, కార్యనిర్వాహణ అధికారిపై చర్యలు తీసుకోవాలని దేవాదాయ ధర్మాదాయ శాఖ కమిషనర్‌కు గోదావరిఖని ఎల్‌బినగర్‌కు చెందిన మామిడి కుమారస్వామి వినతి ద్వారా విజ్ఞప్తి చేశారు.జూనియర్ అసిస్టెంట్, కార్యనిర్వాహణ అధికారి వారి విధులను సక్రమంగా నిర్వహించకుండా వారిద్దరూ ఒక్కటై దేవాలయానికి రావాల్సిన ఆదాయంను అక్రమంగావారి బ్యాంక్ ఖాతాలలో బదిలీ చేసుకుంటున్నారని తెలిపారు. భక్తుల పట్ల కూడా దురుసుగా వ్యవహరిస్తున్నారని పేర్కొన్నారు. విచారణ చేపట్టి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

# ఉచిత నేత్ర వైద్య శిబిరం

భీమారం, ప్రభాతవార్త :



భీమారం మండల కేంద్రంలో మాజీ జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ వోధీనేని హరిచరణ్ రావు తండ్రి గారైన వొద్దినేని సురేందర్రావు ఇటీవల మృతి చెందారు. ఆయన తండ్రి యొక్క జ్ఞాపకార్థం వోద్దినేని సురేందర్రావు చారిటబుల్ ట్రస్ట్ ప్రారంభించి ట్రస్ట్ ఆధ్వర్యంలో మొదటిసారి భీమారం మండల కేంద్రంలో (లయన్స్ క్లబ్) రేకుర్తి కంటి హాస్పిటల్ వారి సహకారంతో సోమవారం ఉదయం 9 గంటలకు ఉచిత వైద్య శిబిరం ప్రారంభిస్తున్నామని శుక్రవారం రోజున పోస్టర్ ఆవిష్కరించారు. కంటి సమస్యలు వున్నా మేడిపల్లి, భీమారం మండలాల ప్రాంత ప్రజలందరూ వినియోగించగలరని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు చెక్కపెల్లి రఘు, బక్కురి నరేష్, మాజీ ఉప సర్పంచ్ బసువరాజుల రాజు, స్వామి రెడ్డి, జోగినిపెల్లి వేణుగోపాలరావు, పరమేశ్, ధ్యావనపెల్లి రాకేశ్, దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలకు నేల కూలిన ఇల్లు

వీణవంక, ప్రభాత వార్త:



భారీ వర్షాలకు ఇల్లు నేలకూలగా ప్రాణాపాయం నుండి వృద్ధ దంపతులు సురక్షితంగా బయటపడిన సంఘటన గురువారం రాత్రి మండలంలోని రెడ్డిపల్లి గ్రామంలో జరిగింది. వీణవంక మండలం రెడ్డిపల్లి గ్రామానికి చెందిన చింతల శంకరయ్య దంపతులు పాత పెంకుటి ఇంట్లో నివసిస్తున్నారు. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు గోడలు పూర్తిగా నాని పోయాయి. గురువారం రాత్రి కురిసిన భారీ వర్షానికి ఇంటి పైకప్పు కూలుతున్న శబ్దాన్ని గమనించిన వృద్ధ దంపతులు బయటికి పరుగులు తీసి, కొంచెమైతే ప్రాణాలు పోయేవని ఆవేదనను దంపతులు తెలిపారు. ఇళ్ళు కట్టుకొనే స్థోమత లేకనే పాత ఇంట్లోనే ఉంటున్నామని, సుమారు 50 వేల రూపాయలు వరకు నష్టం జరిగింది. ప్రభుత్వం, అధికారులు స్పందించి న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు.

# ఆర్ధిక సహాయం అందజేత

వీణవంక, ప్రభాత వార్త:



వీణవంక మండలం వల్బాపూర్ గ్రామానికి చెందిన చేనేత కార్మికుడైన బూర శ్రీనివాస్ అనారోగ్యంతో బాధ పడుతూ ఇటీవల మృతి చెందగా, ఈ విషయాన్ని ఆలయ ఫౌండేషన్ కో ఆర్డినేటర్ గాదె గుణసాగర్ ఆలయ ఫౌండేషన్ నిర్వాహకులు ఐఏఎస్ పరికిపండ్ల నరహరి దృష్టికి తీసుకెళ్లాగా ఆయన స్పందించి పది వేల రూపాయలు పంపించగా గుణసాగర్ బాధిత కుటుంబానికి శుక్రవారం అందజేశారు. ఆయన వెంట బూర పోశెట్టి, బూర శ్రీనివాస్, నామిని రాజేందర్ లు ఉన్నారు.

# సేవా పక్ష మండల కార్యశాల సమావేశం

వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలో శుక్రవారం బిజెపి మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ ఆధ్వర్యంలో సేవా పక్ష మండల కార్యశాల సమావేశం జరిగింది. దీనికి ముఖ్య అతిథిగా హాజరైన ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ సెప్టెంబర్ 17న జాతీయ విమోచన దినోత్సవం జాతీయ జెండా ఆవిష్కరించి, అదే రోజు ప్రధాని మోదీ జన్మదినమున్నందున, జన్మదినాన్ని పురస్కరించుకొని వీణవంక మండల కేంద్రంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించడం జరుగుతుందని, శిబిరంలో అన్ని రకాల వైద్య సేవలు కొనసాగుతాయని, దీనిని మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఇదిలా ఉండగా ఈనెల 25 న దీన్ దయాళ్ జయంతి సందర్భంగా ప్రతి బూత్ లో అమ్మ పేరు మీద మొక్క నాటడం, స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థులను గెలిపించడం కోసం, ప్రజలకు సేవా పక్షాన కార్యక్రమాలు చేస్తున్నందున, స్థానిక నాయకులను గుర్తించి రాబోయే



స్థానిక సంస్థలలో వారికి పట్టాభిషేకం కట్టాలని, సేవా పక్షం జిల్లా కన్వీనర్ ఇనుగొండ నాగేశ్వర్ రెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నర్సింహ రాజు, జిల్లా ప్రతినిధి పుప్పాల రఘు, నాయకులు మారముల్ల కొమురయ్య, ఉడుత కుమార్, ముత్యాల రవీందర్, లింగా రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజేందర్ రెడ్డి, నాగరాజు, అమృత ప్రభాకర్, అప్పని కొమురయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు.

# వినియోగదారులకు నిరంతర విద్యుత్ అందించడమే అంతిమ లక్ష్యం

### మెట్ పల్లి డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్



**కోరుట్ల, ప్రభాతవార్త :** వినియోగదారులకు నిరంతర విద్యుత్ అందించడమే అంతిమ లక్ష యంగా పెట్టుకొని అంకితభావంతో పని చేస్తున్నామని విద్యుత్ శాఖ మెట్ పల్లి డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్ అన్నారు. కథలాపూర్ సెక్షన్‌లో జరుగుతున్న అభివృద్ధి పనులను శుక్రవారం విద్యుత్ మెట్ పల్లి డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్ పరిశీలించారు. ఇందులో భాగంగా కథలాపూర్ మండలం భూషణరావుపేట, బొమ్మెన సబ్‌స్టేషన్లలో నూతన వీసీబీ బ్రేకర్‌ల పనులు, సబ్‌స్టేషన్‌లో వల్నరబుల్ లొకేషన్లలో జరుగుతున్న రెక్టిఫికేషన్ పనులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మెట్ పల్లి డివిజనల్ ఇంజనీర్ మధుసూదన్ మాట్లాడుతూ బ్రేకర్ పనులను వారంలోగా పూర్తి చేసి, వినియోగదారులకు నిరంతర విద్యుత్ సరఫరాను అందుబాటు లోకి తీసుకు వచ్చేలా చూడాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమం లో విద్యుత్ శాఖ కోరుట్ల రూరల్ ఏడీఇ రఘుపతి, కథలాపూర్ ఏఇ దివాకర్, కథలాపూర్ సబ్ఇంజనీర్ నవీన్, కోరుట్ల రూరల్ సబ్ ఇంజనీర్ దామోదర్, సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి అవార్డు గ్రహీతకు అభినందయం

భీమారం, ప్రభాతవార్త :

మండలంలోని రాగోజీపేట గ్రామంలో ప్రైమరీ స్కూల్లో విద్యను అందిస్తున్న పుప్పాల ఈశ్వరయ్య జిల్లా స్థాయి అవార్డు వచ్చిన సందర్భంగా వారికి భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు, గల్ఫ్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నరేష్ రెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయుల సేవలను ప్రశంసిస్తూ, విద్యార్థుల భవిష్యత్తు నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర అమూల్యమని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు కేవలం పాఠాలు చెప్పడమే కాకుండా సమాజానికి మార్గదర్శకులుగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బందెల గంగాధర్, మాజీ సర్పంచ్ బలసాని లహరిక, జాల మనోజ్, అల్లూరి సుమలత, మండల యూత్ కాంగ్రెస్



అద్యక్షుడు ఉమ్మడి రవి, మండల మైనారిటీ సెల్ అద్యక్షుడు ఎండి సయ్యద్, మండల అధికార ప్రతినిధి ఏనుగంటి హరీష్, మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ భూరం అరుణ్, కొత్తపెల్లి అజేయ్, అడ్లగట్ట ప్రేమ్, అనిల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటా సాయి ప్రతి ఇంట సాయి

### శ్రీ సత్య సాయిబాబా చిత్రపటాన్ని జువ్వాడి కృష్ణారావు అందజేసిన



### సత్య సాయి బాబా సేవ ట్రస్టీ సభ్యులు

**కోరుట్ల, ప్రభాతవార్త :** శ్రీ సత్య సాయి బాబా శత జయంతి వేడుకల సందర్భంగా ఇంటింటా సాయి ప్రతి ఇంటా సాయి అనే కార్యక్రమంలో భాగంగ శుక్రవారం కాంగ్రెస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణా రావు కు శ్రీ సత్యసాయిబాబా చిత్రపటాన్ని శ్రీ సత్య సాయి సేవా ట్రస్ట్ సభ్యులు అందజేశారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణా రావు శ్రీ సత్య సాయి బోధనలు ప్రజలకు చాలా చేరువయ్యాయని మత సామర స్యానికి సేవా కార్యక్రమాలు చేయటానికి ప్రోత్సాహించ బడుచున్నాయని కొనియాడారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల మేనేజింగ్ ట్రస్టీ చింత అశోక్, కోశాధికారి గుండేటి ఆనంద్,ప్రచార కార్యదర్శి చింత రూపలత జీవిత ట్రస్టీస్ దర్శనాల ఆనంద్ భీమనాతి వంశీధర్, మచ్చ మధు సాయి భక్తులు గుండేటి ప్రమీల శారద లు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయానికి కృషి చేయాలి

### టిపిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్

**నార్కెట్పల్లి ప్రభాతవార్త సెప్టెంబర్ 12** రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకు నాయకులు కార్యకర్తలు పూర్తి కృషి చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరిన్ని అభివృద్ధి పథకాలను అమలు చేయడానికి స్థానిక సంస్థల గెలుపు ఎంతో అవసరమని దీనికి ప్రజలు కూడా సహకరించాలని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ గాని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. శుక్రవారం శాలిగౌరారం మండలం వల్లాల గ్రామంలో నైజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాడిన అమరవీరుల స్మారక స్తూపం ఆవిష్కరణ కార్యక్రమానికి వెళుతున్న తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు బొమ్మగాని మహేష్ కుమార్ గౌడ్ కు నార్కెట్పల్లిలోని స్థానిక వివేరా హోటల్ వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రతి గడపకు చేరేలా నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని ప్రతి గ్రామ పంచాయతీలు కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరాల ఎగిరేల చూడాలని ఆయన సూచించారు. మండల పార్టీ అధ్యక్షుడు బత్తుల ఉషయ్య, తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి దైద రవీందర్, మాజీ జడ్పిటిసి దూదిమెట్ల సత్తయ్య, జిల్లా పార్టీ నాయకులు వడ్డే భూపాల్ రెడ్డి, సట్టు సత్తయ్య, పట్టణ పార్టీ అధ్యక్షుడు జరిపోతుల భరత్ తదితర స్థానిక నాయకులు, కార్యకర్తలు,ఆయనకు శాలువాలతో ఘనంగా స్వాగతం పలికి అభినందించారు.

